ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
ఆదివారం 20 ఆగస్టు 2017 | 16





ప్రేమను నిరాకరించిందని యువతికి నిప్పు అంటించిన యువకుడు

రక్షించేందుకు యత్నించిన ఆమె సోదరుడు కూడా మృతి

రూప (ఫైల్)

రూప సోదరుడు ఉపేంద్ర (ఫైల్)

ప్రేమోన్మాది కలకలం

రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఉన్మాది

- నగరంలో తీవ్ర కలకలం
- మానసిక అపరిపక్వతే కారణం అంటున్న మానసిక వైద్యనిపుణులు



రూప ఇంట్లో దగ్ధమైన సామగ్రి

ప్రేమను తిరస్కరించిందనే అక్కసుతో ఒక యువతిపై కిరోసిన్ పోసి సజీవదహనం చేసిన ప్రేమోన్మాది ఉదంతం నగరంలో తీవ్ర కలకలం రేపింది. అక్కను రక్షించే క్రమంలో ఆమె సోదరుడు కూడా మంటల్లో చిక్కుకున్నాడు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. తాను సరిదిద్దుకోలేని తప్పుచేశానని పశ్చాత్తాపం చెందాడో లేక సమాజం, కోర్టు వేసే శిక్షలను ఊహించుకుని భయపడ్డాడో గానీ ఉన్మాది కూడా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని తగరపువలస టి.నగరపాలెంలో శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.



హరిసంతోష్ మృతదేహం

(ఆంధ్రజ్యోతి/తగరపువలస, విశాఖపట్నం)

తగరపువలస సమీపంలోని టి.నగరపాలేనికి చెందిన పొట్నూరు రుక్మిణి అలియాస్ రూప (19) బాసర కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు చిన్నప్పుడే వదిలివెళ్లిపోవడంతో తమ్ముడు ఉపేంద్రతో కలిసి నగరపాలెంలోని చిన్నాన్న రవి ఇంట్లో వుంటోంది. రవి డాబాగార్డెన్స్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. రూపను ప్రేమిస్తున్నానంటూ తగరపువలసకు చెందిన పతివాడ హరిసంతోష్ (24) వెంటపడేవాడు. దీనిపై ఆమెతోపాటు ఆమె కుటుంబసభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ... మిగతా 10వ పేజీలో

విహారంలో విషాదం



రాజశేఖర్‌రెడ్డి (ఫైల్ ఫొటో)



శౌర్య (ఫైల్ ఫొటో)

యారాడ బీచ్‌లో ప్రమాదం

- తండ్రీ, కొడుకును కబలించిన కెరటం
- సముద్రంలో కొడుకు గల్లంతు
- అతడ్ని రక్షించేందుకు వెళ్లి తండ్రి...

విహారంలో విషాదం చోటుచేసుకుంది. సరదాగా గడిపేందుకు శనివారం యారాడ సముద్ర తీరానికి వెళ్లిన ఒక కుటుంబంలో తండ్రి, కొడుకు మృతిచెందారు. ... మెయిన్ 14, టాబ్లాయిడ్ 10లో

సెల్‌ఫోన్‌తో... హెల్ వైపు

- బానిసలుగా మారుతున్న కొంతమంది యువతీయువకులు
- అభివృద్ధి పథమా...అధోగతి మార్గమా
- సోషల్ నెట్‌వర్క్‌లకు ఎడిక్ట్ అవుతున్న ఈ-తరం
- వీడియో గేమ్స్ ప్రభావంతో చితికిపోతున్న బాల్యం
- దారితప్పుతున్న జీవితాలు
- ఇలాగే కొనసాగితే పెనుముప్పే అంటున్న నిపుణులు

... సెంటర్‌స్ప్రెడ్‌లో



ఆదివారం ప్రత్యేకం

ఆరిలోవలో రౌడీషీటర్ హత్య



హత్యకు గురైన వినయ్

- వీధుల్లో వెంటాడి చంపిన ప్రత్యర్థులు
- పాతకక్షలే కారణం
- పోలీసులకు నిందితుల లొంగుబాటు?

... మెయిన్ 5లో

రష్యన్ శర్మ

జర్నీ JOURNEY



అచ్చమైన భారతీయునికి అచ్చెరువొందించే పేరు

- ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఓలేటి బంగారేశ్వర శర్మ ఘనత 2

ఖాకీ నీచం

- వావివరుసలు మరిచి చెల్లెలితో పోలీస్ కానిస్టేబుల్ సంబంధం
- నిలదీసిన భర్తకు బెదిరింపులు
- ఆధారాలతో సహా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదుచేసిన బాధితుడు



శంకర్

... మెయిన్ 2లో

రష్యన్ శర్మ

అచ్చమైన భారతీయునికి అచ్చెరువొందించే పేరు

- ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భాషా కోర్సు కారణం
- రష్యన్ ట్యూటర్లకు అన్నీ తానై వ్యవహరించిన గుర్తింపు
- సివిల్ ఇంజనీర్‌గా పలు ఉత్తమ డిజైన్లు
- సాగర్ కుడి కాలువ పనుల్లో భాగస్వామ్యం
- బీచ్ రోడ్డు డిజైన్ రూపొందించింది ఆయనే
- బీచ్ రోడ్డు కోసం సర్వే ఓ తీపిగురుతు
- కలెక్టర్‌తో కాలినడకన భీమిలి వరకు
- ఈ రోజు ఆ రోడ్డు చూస్తే గర్వంగా అనిపిస్తుంది
- సివిల్ ఇంజనీరింగ్‌పై తెలుగులో పుస్తకం



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఓలేటి బంగారేశ్వర శర్మ ఘనత ఇది


వ్యక్తిలోని ప్రతిభాపాటవాలే గుర్తింపు తెస్తాయి. వృత్తి రీత్యా ఆయన సివిల్ ఇంజనీర్. అచ్చమైన భారతీయుడు. ఆరణాల తెలుగు బిడ్డ. కానీ అంతా రష్యన్ శర్మ అని పిలుస్తారు. వర్సిటీ టెలిఫోన్ డైరెక్టరీలో కూడా ఇదే పేరు ముద్రితమై ఉంది. చారిత్రక ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా వర్సిటీలో రష్యన్ కోర్సు కొనసాగుతున్న రోజుల్లో ఆ దేశ ట్యూటర్లకు అన్నీ తానై వ్యవహరించడం వల్లే దక్కిన గుర్తింపు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఓలేటి బంగారేశ్వర శర్మ ఘనత ఇది. 'పరిశోధనల కోసం రష్యా వెళ్లాను. ఆరు నెలలు రష్యన్ భాషలోనే శిక్షణ ఇచ్చారు. ఆ భాషలో పట్టు సాధించి ఏయూకు వచ్చాక ఇక్కడి కోర్సుకు కేరాఫ్ అడ్రస్‌గా మారడంతో రష్యన్ శర్మగా పేరు స్థిరపడిపోయింది' అంటున్న బంగారేశ్వర శర్మ జీవితంలోని కొన్ని సంఘటనల సమాహారమే ఈ వారం 'జర్నీ'.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖ నగరానికి అలంకార తోరణం బీచ్ రోడ్డు. నగర అందాలను రెట్టింపు చేస్తుంది ఈ రోడ్డు. స్మార్ట్ సిటీలోని పలు హోటళ్లు, ఐటీ కంపెనీలు, రిసార్ట్స్‌లు ఉన్నది బీచ్ రోడ్డులోనే. అంతటి ప్రాధాన్యం ఉన్న బీచ్ రోడ్డు డిజైన్ ఖరారు చేసిన వ్యక్తి మన ఏయూ ప్రొఫెసర్ అంటే నమ్మగలరా. కానీ ఇది నిజం. ప్రపంచంలోని అందమైన బీచ్ వ్యూ ఉన్న రహదారుల్లో ఒకటైన విశాఖ-భీమిలి బీచ్ రోడ్డు సర్వే, డిజైన్ రూపొందించిన వ్యక్తి ఓలేటి బంగారేశ్వర శర్మ. ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యునిగా ఉన్న సమయంలో ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో పూర్తిచేసిన ఆయన ఇప్పుడా రోడ్డును చూసి ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. పరిశోధనల కోసం ఇంజనీర్ ఉద్యోగం వదిలి ఏయూలో చేరినందుకు మంచి గుర్తింపే లభించిందని ఆనందం వ్యక్తం చేసిన శర్మ తనను పలకరించిన 'ఆంధ్రజ్యోతి' వద్ద అంతరంగాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరా

కుడికాల్వ రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి మూడు ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అప్పగించిన తర్వాత 1958లో ఉద్యోగానికి రాజీనామా చేశాను. అప్పటికి మూడేళ్ల ముందే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమైంది. కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేసే మా గురువు కృష్ణమాచార్యులిని తీసుకువచ్చారు. ఆయనకు లేఖ రాస్తే రమ్మని జవాబిచ్చారు. వెంటనే వచ్చి ఏయూలో చేరాను. అప్పటికి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. 120 మంది విద్యార్థులకు క్లాస్ చెప్పేవాడిని. విచిత్రం ఏమిటంటే అప్పట్లో నేను బోధించిన విద్యార్థుల్లో కొద్దిమందివి తప్ప అందరి పేర్లు ఇప్పటికీ గుర్తే. స్టాఫ్ తక్కువగా ఉండడంతో రోజుకు 20 గంటల వరకు పనిచేసే వాడిని. ఏడాది తరువాత లెక్చరర్‌గా పదోన్నతి కల్పించారు.



గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు ప్రతిపాదించా

ఇంజనీరింగ్ పట్టభద్రుడిగా సర్టిఫికెట్ చేతికి రాక ముందే నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో జూనియర్ ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరాను. ఫలితాలు రాకపోయినా ఉద్యోగం ఇచ్చారు. అప్పట్లో ఇంజనీరింగ్ పాసైతే రూ.150 లేదంటే రూ.125 వేతనం. 1956లో తొలుత నర్సారావుపేటలో విధుల్లో చేరాను. అనంతరం వినుకొండకు బదిలీ చేశారు. సాగర్ కుడికాలువను తొలుత ప్రకాశం జిల్లా వరకు నిర్మించారు. అనంతరం నెల్లూరు వరకు పొడిగించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రారంభ దశలో కాల్వను ఎలా తీసుకువెళ్లాలి అనే దానిపై ఎలైన్‌మెంట్ సర్వేచేసే బాధ్యత అప్పగించారు. నకిరేకల్ గోర్జి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ప్రతిపాదించాను. గుండ్లకమ్మ నదిపై జలాశయ నిర్మాణం డిజైన్ చేశారు. అదే సమయంలో ఇంజనీరింగ్ నిపుణుడు కె.ఎల్.రావు కాల్వడిజైన్ పనులు చూసేందుకు వచ్చారు. కాంక్రీట్, మట్టి ఇంజనీరింగ్‌లో ఆయన నిపుణుడు. క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఆయన ముందు నేను రూపొందించిన ప్రతిపాదనలు ఇంజనీర్లు ఉంచారు. అప్పుడనిపించింది రావుగారిలా నేనెందుకు రీసెర్చ్ చేయకూడదని.

పిఠాపురం దరి గొరస మా సొంతూరు

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం సమీపంలోని గొరస మా స్వగ్రామం. నాన్న ఓలేటి సుబ్బరాయశాస్త్రి కాకినాడలో టీచర్. అమ్మ వెంకటరమణమ్మ. ఏడుగురి సంతానంలో నేనే పెద్దవాడిని. నాకు పాఠశాల వయసు వచ్చేసరికి రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. తీరప్రాంతం కావడంతో కాకినాడపై బాంబులు పడేవి. దీంతో ఐదో తరగతి వరకు అమ్మ వద్దే సాగింది. ప్రవేశపరీక్ష రాసి ఆరో తరగతికి కాకినాడ మెక్లరిన్ హైస్కూల్లో చేర్పించారు. ఎస్ఎస్ఎల్‌సీలో 192 మంది విద్యార్థుల్లో ప్రథముడిగా నిలిచా. ఇంటర్ పీఆర్ కళాశాలలోను, కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ డిగ్రీ చేశాను.

పరిశోధనల కోసం రష్యా వెళ్లా

ఇండో సోవియట్ టెక్నికల్ కో ఆపరేషన్ పథకంలో భాగంగా 1963లో పరిశోధనలకు రష్యా వెళ్లాను. సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి దేశం నుంచి ఇద్దరు ఎంపికైతే అందులో నేనొకడిని. మరో వ్యక్తి ఖరగ్‌పూర్ యూనివర్సిటీ నుంచి ఎంపికయ్యారు. తొలుత ఆరు నెలలు రష్యాభాష నేర్చుకోమన్నారు. నాలుగేళ్లు అక్కడే ఉంటూ నికోలిన్ అలెగ్జాండ్రియా అనే ఆచార్యుని వద్ద పరిశోధనలు చేసి డాక్టరేట్ తీసుకున్నా.




రష్యన్ శర్మగా పేరు

అప్పట్లో భారత్-రష్యా సంబంధాలు పటిష్టంగా ఉండేవి. డెబ్బయి దశకంలో ఏయూలో రష్యన్ కోర్సు ప్రారంభించారు. రష్యన్ భాష బోధనకు సోవియట్ యూనియన్ నుంచి అధ్యాపకులు వచ్చేవారు. ఆ సందర్భంలో ఇక్కడి వారితో మాట్లాడడం నుంచి ప్రతీదీ నాకే అప్పగించే వారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు సందర్భంగా రష్యన్ నిపుణులు వచ్చినప్పుడు వారికి ఆప్తుడిని నేనే. ఇండో-సోవియట్ కల్చరల్ సొసైటీ విశాఖ కార్యదర్శిగా పనిచేశా. దీంతో వర్సిటీలో రష్యన్ శర్మగా పేరు సార్థకమైంది. చివరకు వర్సిటీ టెలిఫోన్ డైరెక్టరీలో కూడా రష్యన్ శర్మగానే ముద్రించారు. ఒకసారి విమానాశ్రయంలో విమానం హైజాక్ మాక్ డ్రిల్ జరిగింది. ఆ డ్రిల్ సందర్భంగా రష్యన్ భాషలో మాట్లాడే బాధ్యతలు కూడా నాకే అప్పగించారు. 1995లో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేసినా 2006 వరకు రష్యన్ భాష బోధించాను. ఆ తరువాత కోర్సు మూత పడింది.

బీచ్ రోడ్డుకు డిజైన్

సాగర తీరాన వన్‌టౌన్ ప్రాంతం నుంచి వుడా పార్క్ వరకు కచ్చా రోడ్డు ఉండేది. బీచ్ రోడ్డును విస్తరించాలని అప్పటి కలెక్టర్ అబిద్‌హుస్సేన్ నిర్ణయించారు. ఇందుకోసం అప్పటి ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కృష్ణమాచార్యులిని సంప్రదించారు. ఆయన ఎలైన్‌మెంట్ బాధ్యత నాకు అప్పగించారు. దీంతో రోజూ ఉదయాన్నే 45 మంది విద్యార్థులతో వెళ్లి సర్వే చేసేవాడిని. ఇలా ఒక వారం రోజులపాటు సర్వే చేశాక డిజైన్ ఖరారు చేసి ఇచ్చాం. రామకృష్ణ బీచ్‌ని ఆనుకుని స్కాండిల్ పాయింట్ వద్ద పెద్ద గెడ్డ పారుతుండేది. దానిపై వంతెన నిర్మించాలని ప్రతిపాదించాం. అలా తొలి దశ రోడ్డు పూర్తయింది.



పదేళ్ల తరువాత రెండో దశ

కరువు నిధులతో కూలీలకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ఆదేశించడంతో 1968లో కలెక్టర్ పి.ఎల్.శివరావ్‌కు బీచ్ రోడ్డును పొడిగించాలన్న ఆలోచన వచ్చింది. వెంటనే సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిని ఆహ్వానించగా ఆయనతో నేను కూడా వెళ్లాను. ఒకరోజు తెల్లవారు జామున కలెక్టర్ బంగ్లా నుంచి శాంతి ఆశ్రమం వరకు వెళ్లి అక్కడ నుంచి రోడ్డు ఏర్పాటు పరిశీలనకు బయలుదేరాం. కలెక్టర్, నేను, మరికొందరు సిబ్బంది తీరం వెంబడి నడుచుకుంటూ భీమిలి చేరుకునే సరికి మధ్యాహ్నం రెండు గంటలైంది. మధ్యలో అనేక గ్రామాల ప్రజలు వచ్చి తమ గ్రామాల మధ్య నుంచి రోడ్డు వేయాలని కోరడం నాకు ఇప్పటికీ గుర్తుంది. అయితే బీచ్ రోడ్డు అని భావించడంతో వీలైనంత వరకు తీరం వెంబడే ఉండేలా డిజైన్ చేశాం. దీనికోసం కూడా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను రెండు వారాలపాటు క్షేత్రస్థాయి సర్వేకు తీసుకువెళ్లి అనంతరం డిజైన్ ఖరారు చేశాం. కైలాసగిరి, సీతకొండ వద్ద రోడ్డు ఎలైన్‌మెంట్ విషయంలో చాలా శ్రమపడ్డాం. మధ్యలో అనేక గెడ్డలు ప్రవహించడంతో వంతెనల నిర్మాణంపై ప్రతిపాదించాం. కైలాసగిరి వద్ద రోడ్డు నిర్మాణ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వచ్చి పరిశీలించారు. శాంతి ఆశ్రమం నుంచి భీమిలి వరకు సర్వేకు రూ.1400 తీసుకున్నాం. ఈ డబ్బులన్నీ విద్యార్థుల టిఫిన్లకే సరిపోయాయి. బీచ్ రోడ్డు సర్వే సమయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఊర్లో పూర్ణామార్కెట్‌కు రోడ్డు లేదుగాని బీచ్ రోడ్డు కావాలా? అంటూ పలువురు ఎగతాళి చేసేవారు. అన్ని విమర్శలు పక్కనపెట్టి ప్రభుత్వం రోడ్డు నిర్మాణం పూర్తిచేసింది. నిర్మాణ సమయంలో అధికారులకు సూచనలు చేసేవాడిని. ఈ రోజు బీచ్ రోడ్డుకు ఇంత పేరు వచ్చిందంటే ఆ ఘనత ఖచ్చితంగా ఏయూ విద్యార్థులదే.

సివిల్ ఇంజనీరింగ్‌పై తెలుగులో పుస్తకం

రష్యాలో ఉన్నప్పుడు ఒక ఆలోచన వచ్చింది. సైన్స్, ఇంజనీరింగ్ మెడిసిన్...ఇలా ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన పుస్తకం చైనా, రష్యన్ తదితర భాషల్లో లభ్యమయ్యేవి. మనం మాత్రం ఆంగ్లంలో పుస్తకాలు చదవాలి. అటువంటప్పుడు తెలుగులో ఎందుకు పుస్తకాలు రాయకూడదని భావించి ప్రయత్నం చేశా. సొంతంగా నిఘంటువు రూపొందించి సాయిల్ మెకానికల్ ఇంజనీరింగ్ సైన్స్‌ను తెలుగులో 'మృతిక యాంత్రిక శాస్త్రం' పేరుతో పుస్తకం రాశా. చాలా పోరాటం తర్వాత తెలుగు అకాడమీ దీన్ని ముద్రించింది. తరువాత మరికొన్ని సబ్జెక్టులను తెలుగులో రాసినా ప్రోత్సాహం లేక నావద్దే ఉండిపోయాయి. రష్యన్ భాషలో ఉన్న చైనా సూక్తులను తెలుగులోకి అనువదించాను. 'బంగారు సీత చరితం'తోపాటు పలు ఖండ కావ్యాలు రాశాను.

కుటుంబం

భార్య భారతీదేవి. ఏయూలో ఎకనామిక్స్‌లో పీజీ చేశారు. బాబు వి.ఎన్.సుబ్రహ్మణ్యం కర్ణాటక రాష్ట్రం మణిపాల్‌లోని ఫార్మసీ కళాశాలలో ఆచార్యుడు. పాప మహాలక్ష్మి ఢిల్లీలో ఉంటున్నారు.

పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదనలు

ఎం.ఆర్.అప్పారావు ఉపకులపతిగా పనిచేసినప్పుడు పోలవరం ప్రాజెక్టుపై సవివరంగా ప్రతిపాదనలు రూపొందించి అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు అందజేశాం. దీనిపై అనేక మంది నిపుణులతో కలిసి చర్చలు జరిపాం. తూర్పు గోదావరి జిల్లా పాశర్లపూడి బ్లో అవుట్, దాని పర్యవసానాలపై అధ్యయనం చేసి పలు సిఫారసులు చేశాం. దీని ఫలితంగానే ఏయూకు డెల్టా స్టడీస్ సెంటర్ వచ్చింది. ప్రస్తుతం జర్మన్, ఫ్రెంచి భాషల్లో అధ్యయనం చేయాలని నాకున్న పరిజ్ఞానంతో ప్రయత్నిస్తున్నాను. వర్సిటీలో పనిచేసినప్పుడు సంస్కృతంలో డిప్లొమా చేశాను.

సింహగిరిపై పాకశాల రెండో భవనం ప్రారంభం

సింహాచలం : అప్పన్న ఆలయ ప్రాంగణంలో రూ.3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన పాకశాల రెండో భవనాన్ని దేవస్థానం అనువంశిక ధర్మకర్త, కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింహగిరిపై 300 గదులు ఉండే కాటేజీ నిర్మాణం, మెట్లమార్గ విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించామని, దీనికి దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. సింహగిరిపై పరిశుభ్రతపై మరింత దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. ఘాట్ రోడ్డులో పరిశుభ్రత బాగుందని, మెట్ల మార్గంలో పరిశుభ్రత పెంపునకు కృషిచేయాలని ఆయన ఆలయ అధికారు లను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వంద కల్యాణ మండపాలను దాతల సహకా రంతో నిర్మించాలన్న ఆలోచన ఉందన్నారు. అన్నితరగతుల వారికి అందుబాటులో ఉండే విధంగా కల్యాణ మండపాలు నిర్మించాలని, వాటికి అద్దె ఉండకుండా కనీస నిర్వాహణ ఖర్చులు మాత్రమే వసూలు చేసే విధంగా కృషిచేస్తామన్నారు. ఆయన రెండో కుమార్తె అధితి గజపతిరాజుతో కలిసి ఆలయానికి విచ్చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఈ కోటేశ్వరరావు, డీఈ మల్లేశ్వరరావు, సీహెచ్ రమణ, స్థపతులు డీవీవీ స్ఎస్ రాజు (శిల్పి), అమ్మన్‌రాజా, ఏఈ బి. రాంబాబు, అప్పారావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



పాకశాలను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు

అప్పన్న సేవలో ప్రముఖులు



సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు, కేంద్ర వాటర్ సోర్సెస్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు ఎంపీలు రాపోలు ఆనంద భాస్కర్, వి.సత్యభామ,(తమిళనాడు) ఎనర్జీ విభాగం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.రంగనాథం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ, ఆంధ్రా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌కే కల్రా తదితరులు ఉన్నారు. అంతరా లయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారులు వారికి స్వామివారి ప్రసాదం అందించారు.

సీతమ్మధారలో సెల్‌పాయింట్ షోరూమ్

సీతమ్మధార: స్థానిక కూడలిలోని సెల్‌పాయింట్ షోరూమ్‌ను సినీ హీరోయిన్ సురభి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైజాక్ అంటే తనకు ఎంతో ఇష్టమని, ఇక్కడ సెల్‌పాయింట్ దుకాణం ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. సెల్‌పాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండ్యే మాట్లాడుతూ విశాఖ ప్రజలందరికీ ముందుగా వినాయకచవితి శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. 2001లో వైజాగ్ లో మొదటి షోరూమ్‌ను ప్రారంభించామని, సీతమ్మధారలో 69వ బ్రాంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచి ధరలతో మంచి కంపెనీల సెల్‌ఫోన్లు మా షోరూమ్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామ న్నారు. ప్రతి మోడల్‌పై కచ్చితమైన బహుమతిని అందచేస్తున్నామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 100 స్టోర్లు పెట్టాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటి వరకు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటురు జిల్లాల్లో మా సెల్‌పాయింట్ షోరూమ్‌లు అందుబాటులో ఉంచామన్నారు. రాయలసీమలో సెల్‌పాయింట్ షోరూమ్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా విస్తరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సెల్‌పాయింట్ షోరూమ్ డైరెక్టర్ బాలాజీ ప్రసాద్ పాండ్యే, ఏఎస్‌ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



షోరూమ్ ప్రారంభోత్సవంలో హీరోయిన్ సురభి

సిట్ విచారణలో సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు

విశాఖపట్నం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖ భూ కుంభకోణంలో ప్రధాన నిందితుల్లో ఒకరైన సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేశ్వరరావును సిట్ అధికారులు శనివారం ఏలేరు అతిథిగృహంలో విచారించారు. రెవెన్యూ రికార్డుల తారుమారు, నకిలీ రికార్డులను సృష్టించిన ఆరోపణలై ఇటీవల అరెస్టు అయి జుడీషియల్ కస్టడీలో వున్న గణేశ్‌ను పోలీసు కస్టడీకి ఇవ్వాలని సిట్ కోరడంతో న్యాయస్థానం నుంచి అనుమతి లభించింది. దీంతో శనివారం నుంచి విచారణ జరుపుతున్నారు. మరో ఐదు రోజులపాటు కొనసాగే విచారణలో పూర్తి వివరాలు రాబట్టేందుకు లైవ్‌డిక్టర్, పాలిగ్రఫీ పరీక్షలు నిర్వహణకు సిట్ అనుమతి కోరింది. మరో ఐదురోజుల పాటు గణేష్‌ను ఏలేరు అతిథిగృహంలోనే విచారించనున్నారు. భూ రికార్డుల తారుమారు, ప్రభుత్వ భూముల పక్కదారిపట్టించిన మరికొందరి వివరాలు గణేష్ నుంచి రాబట్టేందుకు అంశాలవారీగా ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. శనివారం సుమారు నాలుగు గంటలపాటు సాగిన విచారణలో గణేష్‌కు రెవెన్యూ, సర్వే, భూరికార్డులశాఖల్లో సహకరించిన ఉద్యోగుల గురించి పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. సుమారు 296 ఎకరాల భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు గణేష్ ఇంటిలో లభించడంపై సిట్ ప్రధానంగా ఆయన నుంచి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తోంది.

కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు, కారు డ్రైవర్ ప్రమేయంపై ప్రశ్నించనున్నారు. ఇప్పటివరకు ఎంతమందికి నకిలీ రికార్డులు జారీచేశారు. సర్వే, భూరికార్డుల శాఖలో ఇంకెవరైనా ఆయనకు సహకరించారా అనే విషయాలను సిట్ తొలిరోజు ప్రశ్నించినట్లు సమాచారం. గణేశ్వరరావుతో రెవెన్యూ శాఖలో పెద్దలపాత్ర, రాజకీయ నాయకులతో సత్సంబంధాలపై సిట్ వద్ద సమాచారం ఉంది. ఈమేరకు మరికొన్ని వివరాలు ఆయన ద్వారా రాబట్టాలని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది.

గీతంలో కళాకృతి సాంస్కృతిక సంబరం







కళాకృతి వార్షికోత్సవంలో విద్యార్థుల నృత్య, సంగీత కార్యాక్రమాలను తిలకిస్తున్న గీతం అధ్యాపకులు, విద్యార్థులు

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులు సభ్యులుగా గల కళాకృతి వార్షికోత్సవాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. సంప్రదాయ, పాశ్చాత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో దాదాపు మూడు గంటల పాటు హోరెత్తించారు. విశ్వవిద్యాలయంలోని బాలయోగి కళా ప్రాంగణంలో జరిగిన ఈ సాంస్కృతిక సంబరం విద్యార్థుల సృజనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. సుమారు 50 మందికి పైగా విద్యార్థులు, సంగీతం, నృత్యాభినయంతోఉత్సాహాన్ని ఉరకలెత్తించారు. కార్యక్రమంలో ప్రొవైస్-చాన్సలర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఎం.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రసాద్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ కె.వీరభద్రం, సహాయ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా రూ.9.63 లక్షలు

ఎన్ఏడీ జంక్షన్: రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్ల వేలంలో ఏపీ 31 డీఎఫ్ 9999కు రూ.3.54 లక్షలు, 3456 నంబర్‌కు రూ 3.35 లక్షలు వచ్చాయి. డీటీసీ కార్యాలయంలో శనివారం 18 నంబర్లను వేలంలో ఉంచగా, వాటిలో ఏడింటిని దక్కించుకునేందుకు పలువురు పోటీపడ్డారు. వేలంలో 8888 నంబర్‌కు రూ.75,999, 7777కు రూ.75వేలు, 4455కు రూ.50,900, 5678కు రూ.42వేలు, 8118కు రూ.30,600 ఆదాయం వచ్చింది. నంబర్ల వేలం ద్వారా శనివారం రవాణా శాఖకు రూ.9,63,499 ఆదాయం సమకూరింది.

బస్ స్టేషన్లలో మినీ థియేటర్ల ఏర్పాటుకు నిర్ణయం

విశాఖపట్నం: ఆర్టీసీ విశాఖ రీజియన్ పరిధిలోని చింతపల్లి, వి.మాడుగుల, యలమంచిలి బస్ స్టేషన్లలో మినీ థియేటర్ల ఏర్పాటుకు ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మూడు బస్ స్టేషన్ల ఖాళీ స్థలాల్లో మినీ థియేటర్లు ఏర్పాటు చేయడం ద్వారా అదనపు ఆదాయం రాబట్టుకోవాలన్న ఉద్దేశంతో ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. వీటి కోసం టెండర్లను కూడా ఆహ్వానించింది. ఈ టెండర్‌ను డౌన్‌లోడ్ చేసేందుకు ఈనెల 21 తుది గడువుగా ప్రకటించింది. మరుసటి రోజు మధ్యాహ్నం రెండు గంటల లోగా టెండర్ దాఖలు చేయాల్సి ఉంటుందని రీజనల్ మేనేజర్ జి.సుధేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

రొమ్ము కేన్సర్‌పై గీతంలో భారీ పరిశోధన ప్రాజెక్టు

సాగర్‌నగర్: భారతీయ మహిళలలో అత్యంత వేగంగా వ్యాపిస్తున్న రొమ్ము కేన్సర్‌ను ముందుగానే గుర్తించే దిశగా పరిశోధనలు చేపట్టడానికి భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం గీతం విశ్వవిద్యాలయానికి భారీ పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసిందని యూజీసీ వ్యవహారాల డైరెక్టర్ సీహెచ్ రామకృష్ణ శనివారం జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు. గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ మళ్లా రామారావు నేతృత్వంలో ఈ పరిశోధనలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. దేశంలోని మహిళలో అధికంగా గుర్తించిన ట్రిపుల్ నెగటివ్ బ్రెస్ట్ కేన్సర్ (టీఎన్‌బీసీ) కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించే ఎక్సోసోమల్ సీడీ 151 వెబ్‌ప్రోటీన్స్‌పై తమ అధ్యయనాలు జరపనున్నట్లు ఆయన వెల్లడించారు.

గీతం నర్సింగ్ దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 2017-18 సంవత్సరానికి ప్రవేశాలకు గాను దరఖాస్తు చేసుకునే గడువును ఆగస్టు 27వ తేదీ వరకు పొడిగించినట్లు అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలలో సైన్స్ సబ్జెక్టులతో 45 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

ఆంధ్రజ్యోతి 4

భీమునిపట్నం

విశాఖ సిటీ। ఆదివారం 20 ఆగస్టు 2017

భీమునిపట్నం। ఆనందపురం। మధురవాడ। పద్మనాభం। తగరపువలస సాగర్‌నగర్। సింహాచలం। పీఎం పాలెం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

వీధి దీపాలు వెలగడంలేదు

భీమిలి మునిసిపాలిటీ 9వ వార్డు పరిధి లోకల్ ఏరియా ఆఫీస్ లైన్‌లో రెండు విద్యుత్తు స్తంభాలకు ఉన్న దీపాలు నెలరోజులుగా వెలగడం లేదు. ఒకే వీధిలో రెండు దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో అంధకారం అలుముకుంటోంది. పాదచారులు, వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-కె.అప్పారావు, భీమిలి

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డుకు చెందిన ఎం.భాస్కరరావు ఇటీవల మారికివలస వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబానికి టీడీపీ నేతలు తక్షణ సహాయం కింద రూ.5వేల విలువ గల చంద్రన్న బీమా పరిహారం చెక్కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగోతి సూర్యప్రకాశరావు, నమ్మిశ్రీను, కానూరి అచ్యుతరావు, డబ్బీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలకు పందిరి రాట



పందిరి రాటకు పూజలు చేస్తున్న దృశ్యం

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని గల గొల్లల ఎండాడలో గోపాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక మహోత్సవాల్లో భాగంగా శనివారం పందిరి రాట వేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాంబాబు, అప్పలరాజు, బొబ్బిలి చిన్నా, మహిళలు పాల్గొన్నారు.

ఎండాడ పాఠశాలకు వితరణ

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్థానిక యువసేన ఆధ్వర్యంలో కార్పెట్స్, వాటర్ క్యాన్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమేష్, తిరుమలరావు, వీవీ దేముడు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో విష్ణుసహస్రనామ పారాయణ

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం స్టీల్‌ప్లాంట్ ప్రాంతానికి చెందిన హరినామ సంకీర్తనా భక్తి బృందం భక్తితో విష్ణుసహస్రనామ పారాయణ చేశారు. కార్యక్రమంలో సుమారు 40 మంది భక్తులు పాల్గొన్నారు.



అస్తవ్యస్తంగా వాహనాల పార్కింగ్



రైతుబజార్‌లో వినియోగదారుల రద్దీ

రైతుబజార్‌లో సమస్యల కొలువు

మౌలిక వసతుల కల్పనకు విజ్ఞప్తి

మధురవాడ : శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మధురవాడ పరిసరాల్లో ప్రజలకు తాజా కూరగాయలను సరసమైన ధరలకు అందించాలన్న లక్ష్యంతో పదేళ్ల కిందట ఏర్పాటుచేసిన రైతుబజార్‌లో సమస్యలు నెలకొన్నాయి. మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో వినియోగదారులతో పాటు రైతులూ ఇబ్బందులు పడుతున్నారు. మధురవాడ రైతుబజార్‌కు ఆనందపురం, వెల్లంకి, బంటువారి కల్లాలు తదితర ప్రాంతాలతో పాటు అరకు, డుబ్రిగుడ గిరిజన ప్రాంతాల నుంచి రైతులు వస్తుంటారు. వీరందరికీ సరిపడా స్టాళ్లు లేకపోవడంతో కొందరు రైతులు ఆరుబయట కూరగాయలు విక్రయిస్తున్నారు. వినియోగదారులు తమ వాహనాలను పార్కింగ్ చేయడానికి ప్రత్యేక స్థలం లేకపోవడంతో స్టాళ్ల ఎదుట అస్తవ్యస్తంగా వాహనాలను నిలుపుతున్నారు. రైతుబజార్‌కు ఉన్న స్థలం చదును చేయించి సమస్యను పరిష్కరించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.అలాగే ఇక్కడ రైతులు తెచ్చిన కూరగాయలు విక్రయించగా, మిగిలిన వాటిని నిలువ చేసుకోవడానికి ప్రత్యేక గదులు లేవు.వాటిని మరునటి రోజు వరకు అలాగే ఉంచాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుబజార్‌లో దక్షిణం వైపు ఎలాంటి అడ్డు లేకపోవడంతో పందులు సంచారంతో ఇక్కట్లు ఎదురవుతున్నాయి.

సమస్యలు పరిష్కరించాలి

రైతుబజార్‌లో సమస్యలు పరిష్కరించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.ప్రస్తుతం ఉదయం పూట మాత్రమే రైతుబజార్ తెరుస్తున్నారు.మధురవాడలో జనావాసాలు శరవేగంతో పెరగడంతో ఇక్కడ సాయంత్రం కూడా రైతుబజార్ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

ఫొటోగ్రాఫర్లకు ఘన సన్మానం

భీమునిపట్నం: ఏన్నో మాటల్లో చెప్పే ఒక సంఘటనను ఒక్కఫొటోలో చూపించవచ్చునని భీమిలి మునిసిపల్ మాజీ చైర్మన్ డి.ఎస్.డి.శైలేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలో వున్న ఫొటోగ్రాఫర్లను ఆయన ఘనంగా సన్మానించారు. భీమిలి జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫొటో ఒక తియ్యటిజ్ఞాపకాన్ని కళ్లముందుంచుతుందని, మదిలో మాటలు పలికిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి షైలపల్లి షణ్ముఖరావు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గొలగాని నరేంద్రకుమార్, జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు, భీమిలి ఎంపీడీవో కె.హరిప్రసాదరావు ఫొటోగ్రఫీ గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా, పట్టణంలోని సీనియర్ ఫొటోగ్రాఫర్ కామాన సింహాద్రిరావు(కళా ఫొటో స్టూడియో), కె.రఘు(కిట్టు)శివ ఫొటో స్టూడియో, ఇ.నారాయణరావు(రూప ఫొటో స్టూడియో), కె.కళ్యాణ్ చక్రవర్తి (న్యూ కళా ఫొటో స్టూడియో), మట్టా సత్యం(సత్యం డిజిటల్ ఫొటో స్టూడియో)లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జోనల్ పట్టణ ప్రణాళికా విభాగం ఏసీపీ ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవికుమార్ పాల్గొన్నారు.



ఫొటో గ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

'గీత కార్మికులను ఆదుకోవాలి'

ఆనందపురం: అన్ని రంగాల్లో వెనకబడిన గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కల్లుగీత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగటి రాము కోరారు. మండలంలోని ఆనందపురంలో శనివారం నిర్వహించిన భీమిలి నియోజకవర్గంలోని 24 కల్లుగీత సొసైటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు వ్యక్తిగత రుణాలు అందిస్తామని టీడీపీ ప్రకటించి మోసం చేసిందన్నారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత రుణాలు అందించాలని కోరారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, ప్రభుత్వ భూమిలో వున్న తాటి, ఈత చెట్లను సర్వే జరిపి సొసైటీలకు అప్పగించాలని, జీవో నంబరు 560 ప్రకారం ప్రతి కల్లు సొసైటీకి ఐదెకరాల భూమిని చెట్ల పెంపకానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షుడు ఒసుం శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 ఏళ్ల దాటిన గీత కార్మికులకు రూ.2 వేల పింఛన్ అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాములప్పడు, వివిధ సొసైటీల అధ్యక్షులు రమణ, కుప్ప పరసయ్య, గండి బోయిన రమణ, ఎర్రినాయుడు, చుక్క రాంబాబు, గురుమూర్తి, బి.నర్సింగరావు, బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర దీపాలంకరణ సేవ

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామికి శనివారం సాయంత్రం ఘనంగా సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. దీనిలో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ఆలయ ఆస్థానమండపంలో రజిత సింహాసనంపై ఉంచారు. ఆలయ అర్చకులు విష్వక్సేనారాధనతో ప్రారంభించి షోడశోపచారాలు సమర్పించారు. నృసింహ అష్టోత్తర శతనామావళితో అర్చనలు చేశారు. శనివారం జరిగిన సహస్ర దీపాలంకరణ సేవలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవానీ పాల్గొన్నారు.



బోటుషికార్ ధరల పెంపు

సాగర్‌నగర్: రుషికొండ బీచ్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న బోటుషికార్ ధరలు పెరిగాయి.గతంలో స్పీడ్ బోటుపై ముగ్గురు విహారానికి రూ.300 ఉండగా, అది ఇప్పుడు రూ.350 చేశారు. స్కూటర్ బోటుపై విహారానికి రూ.200 ఉండగా, రూ.250 చేశారు. జీఎస్టీ కారణంగా ధరలు పెంచాల్సి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

ఆంజనేయస్వామి విగ్రహావిష్కరణ

తగరపువలస: చిట్టివలస జూట్‌మిల్లు రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని భక్తుల సమక్షంలో శనివారం ఆవిష్కరించారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు.

నవోదయకు జ్ఞానజ్యోతి విద్యార్థుల ఎంపిక

పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి జ్ఞానజ్యోతి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నవోదయ విద్యాలయం ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

ఈపాఠశాలకు చెందిన ఎల్.భాస్కరరావు,కె.ఆదినారాయణలు కొమ్మాదిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతిలో చేరనున్నారు. వీరితో పాటు ఇదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని వి.అంజనీదేవి నూజివీడులోని ట్రిపుల్ ఐటీలో సీటు పొందింది. వారు ఆయా విద్యాసంస్థల్లో సీట్లు పొందడం పట్ల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

చికిత్సపొందుతూ మహిళ మృతి

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. పద్మనాభం పోలీసులు అందించిన వివరాలిలా వున్నాయి. ఈగ్రామానికి చెందిన కనకల సిమ్మప్ప శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో తమ వ్యవ సాయల కల్లం నుంచి ఇంటికి వెళ్లోంది. అదే సమయంలో పద్మనాభం నుంచి బోనికి మోటారు సైకిల్‌పై వెళ్తున్న వై.నారాయణరావు ఆమెను ఢీకొట్టాడు.

దీంతో ఆమెకు తీవ్ర గాయాల య్యాయి. ఆమెను విజయనగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందు తూ మృతి చెందింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస

తాతా: మాయా మహల్

చిట్టివలస

సప్తగిరి: ఫిదా

గణేష్: గౌతమ్ నంద

మధురవాడ

దుర్గ: నక్షత్రం

శిల్పారామంలో జ్ఞాపిక పునఃప్రారంభమెన్నడో?

రెండేళ్ల కిందట మూతపడిన వస్తు విక్రయ కేంద్రం

వస్తు విక్రయాలు ప్రారంభానికి పర్యాటకుల విజ్ఞప్తి

మధురవాడ : పట్నంలో పల్లె సంస్కృతి ఉట్టిపడే పర్యాటక కేంద్రం మధురవాడ శిల్పారామంలో జ్ఞాపిక విక్రయ కేంద్రం మూతపడి ఏళ్లు గడుస్తున్నా, పునఃప్రారంభానికి నోచుకోవడం లేదు. శిల్పారామం సందర్శనకు వచ్చే పర్యాటకులు ఇక్కడ నుంచి గుర్తుగా కొనుగోలు చేయడానికి శిల్పారామంలో 2013 ఆగస్టు 15న జ్ఞాపిక కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ కొండపల్లి బొమ్మలు, చేనేత చీరలు, లెదర్ బ్యాగులు, కర్ర, దంతంతో చేసిన ఏనుగులు, మహిళల అలంకరణ సామగ్రి, చేతితో తయారు చేసిన కీచైన్లు, హైదరాబాద్ ముత్యాల దండలు, చార్మినార్ గాజులు తదితర వాటిని విక్రయించే వారు.హైదరాబాద్ శిల్పారామం అధికారులు అక్కడ నుంచే సరకును అరువు పద్ధతిపై పంపించేవారు.

పర్యాటకులతో కళకళలాడేది...

జ్ఞాపిక కేంద్రం నిత్యం పర్యాటకులతో కళకళ లాడేది.



జ్ఞాపిక విక్రయ కేంద్రం

ఇక్కడ రూ.20నుంచి రూ.2,000 వరకు వివిధ వస్తువులు విక్రయించేవారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు శిల్పారామం గుర్తుగా ఏదోకటి కొనుగోలు చేసుకుని వెళ్లే వారు. ఈ కేంద్రం మూతపడడంతో పర్యాటకులు అసంతృప్తి చెందుతున్నారు. మళ్లీ వస్తు విక్రయాలు ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

హుద్‌హుద్‌తో మూతపడింది...

2015లో వచ్చిన హుద్‌హుద్ తుపాను జ్ఞాపిక కేంద్రాన్ని తీవ్రంగా నష్టపరిచింది. తుపాన్ ధాటికి జ్ఞాపిక కేంద్రం పైకప్పు ఎగిరిపోయింది. వరదనీటికి అందులో ఉన్న సరకంతా తడిసి పాడైపోయింది. తరువాత కొన్నాళ్లకు ఈ కేంద్రం పునఃప్రారంభించినప్పటికీ అందులో ఉన్న వస్తువులు పాడైపోవడంతో కొనుగోలుదారులు వాటిని తీసుకెళ్లడానికి ఇష్టపడలేదు. దీంతో ఈ కేంద్రాన్ని మూసివేశారు.

మళ్లీ తెరుస్తాం..

-శివప్రసాదరెడ్డి, పరిపాలనాధికారి, శిల్పారామం



శిల్పారామంలో ప్రజాదరణ పొందిన జ్ఞాపిక విక్రయ కేంద్రాన్ని త్వరలో మళ్లీ తెరుస్తాం.ఈ నెలలో అమరావతిలో జరగనున్న ఉన్నతాధికారుల సమావేశంలో ఈ విషయం ప్రస్తావించి పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాం.ఈ కేంద్రానికి పూర్వవైభవం తీసుకురావడానికి కొత్త ఉత్పత్తులతో మళ్లీ పర్యాటకులను ఆకట్టుకుంటాం.

గెడ్డల ఆధునికీకరణకు ప్రణాళికలు

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని ఎండాడ బీసీ కాలనీ నుంచి సాగర్‌నగర్ మీదగా ప్రవహించే మురుగు నీరు పోయే గెడ్డలను ఆధునికీకరించడానికి జీవీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది ప్రస్తుతం ఉన్న గెడ్డలు చాలా వరకు ఎక్కడికక్కడ కుంచించిపోవడంతో వర్షం పడినప్పుడు పైనుంచి వచ్చే నీరు ప్రవాహం పెరిగి రోడ్డుపైకి మురుగునీరు వచ్చేస్తోంది. దీంతో మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండి పోయి ప్రజలు నానావస్థలు పడుతున్నారు. దీనిని పరిగణనలోకి తీసుకుని టీడీపీ ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ ఐటీవల భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి జీవీఎంసీ అధికారులను గెడ్డలను ఆధునీకరించాలని అందుకు తగ్గ ఎస్టిమేషన్ రూపొందించాలని ఆదేశించారు. ప్రణాళిక పనులను అధికారులు ప్రారంభించారు.

ఆక్సిజన్ థియేటర్ నుంచి పొగలు

- **ఈఎన్‌టీ ఆసుపత్రిలో కలకలం**
- **భయంతో పరుగులు తీసిన రోగులు**
- **సకాలంలో కనెక్షన్లు తీయడంతో తప్పిన ప్రమాదం**



థియేటర్‌లోని ఆక్సిజన్ సిలెండర్లు

పెదవాల్తేరు: పెదవాల్తేరులోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆసుపత్రిలో శనివారం ఆక్సిజన్ రూం నుంచి పొగలు రావడం తీవ్ర కలకలానికి కారణమైంది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ప్రమాదం ఊహించిన రోగులు, ఓపీకి వచ్చిన వారు పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి శివరామకృష్ణ ఆక్సిజన్ ఓపెన్ చేశారు. వెంటనే సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ నుంచి భారీగా పొగలు వచ్చాయి. వెంటనే ఆయన థియేటర్ ఇన్‌చార్జి వి.వి.రమేష్‌కు చెప్పడంతో హుటాహుటిన వచ్చి ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. థియేటర్‌లో ఉన్న ఎనిమిది ఫుల్ సిలెండర్లతో అనుసంధానమై ఉన్న కనెక్షన్లు తీసివేయడంతో పొగలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.రఘునాథ్‌బాబు మాట్లాడుతూ ఆక్సిజన్ థియేటర్‌లోకి ఎక్కువగా ఉడుతలు వస్తాయని, సిస్టమ్‌లోకి వెళ్లి ఆకులు, కాటన్ పెట్టేస్తుంటాయని చెప్పారు. ఇలా జరిగినప్పుడు ఆక్సిజన్ విడుదల చేస్తే ఎక్కువ ఒత్తిడితో వచ్చిన ఆక్సిజన్‌కు ఆకులు, కాటన్ మాడిపోయి పొగలు రావడం సహజమన్నారు. డాక్టర్ వి.వి.రమేష్, శివరామకృష్ణలు సకాలంలో కనెక్షన్ తీసివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. డాక్టర్ రమేష్, శివరామకృష్ణలు మాట్లాడుతూ సిలెండర్లకు ఉన్న కనెక్షన్లు సకాలంలో తీయగలగడంతో ప్రమాదం తప్పిందన్నారు.

విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలి

మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ పద్మ

పద్మనాభం: ప్రస్తుత ఖరీఫ్ కాలంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించాలని ఎంపీపీ కె.పద్మ వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశమందిరంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న కారణంగా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా పలు ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించారు. భూ యజమానుల అనుమతితోనే కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని పాండ్రంగి సర్పంచ్ ఆర్.ఎస్.వజ్రకుమార్ రాజు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఎన్టీఆర్ జలసిరిలో 81 బోర్లు వేశామని, ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని ఏపీవో వరలక్ష్మి అన్నారు. దీనిపై ట్రాన్స్‌కో ఏఈ డి.నరేష్ మాట్లాడుతూ తమ ఉన్నతాధికారుల సూచనల మేరకు 200 అడుగుల లోపు బోర్లకు సోలార్ మోటార్లను, 200అడుగులు దాటితే విద్యుత్ మోటార్లను వేస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదర రావు ఈఅంశంపై స్పందిస్తూ ఈపథకం అమలులో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈపథకం గురించి తమకే పూర్తి స్థాయిలో వివరాలు తెలియడంలేదన్నారు. సమావేశంలో ఎంపీడీవో సీహెచ్. నిర్మలాదేవి, వైద్యాధికారి సమత, ఏఈ కాంతమ్మ, పశువైద్యాధికారి దినేష్ కుమార్, ఈఈ(పీఆర్‌అండ్‌ఆర్‌డీ), ఏఈలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానంతో బాలల విద్యాహక్కుకు విఘాతం



విద్యాహక్కు చట్టంపై రూపొందించిన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రకాశరావు తదితరులు

సీతంపేట : బాలల హక్కులను భంగం కలిగించే విధంగా ప్రభుత్వ డిటెన్షన్ విధానం ఉందని, దీనివల్ల డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ద్వారకానగర్‌లోని బా-బాపుభవన్‌లో విశాఖ బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి అధ్యక్షతన 'డిటెన్షన్ విధానం వలన కలిగే నష్టాలు' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వక్త, విద్యా హక్కు చట్టం రాష్ట్ర కన్వీనర్ నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ప్రభుత్వంవిద్యాహక్కు చట్టం (2009)లో పలు సవరణలు చేస్తూ డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెడుతూ పలు సంస్కరణలు చేపడుతున్న నేపథ్యంలో డిటెన్షన్ విధానం అమలు చేయడం వల్ల ముఖ్యంగా పేద, బడుగు వర్గాల బాలబాలికలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 3, 4 ప్రకారం ఉచిత విద్య అందించాల్సి బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నందున డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ఆలోచన తగదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా పలు తీర్మానాలను రూపొందించారు. డిటెన్షన్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేసి విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకమైన ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం విద్యా హక్కు చట్టంపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

నవరాత్రి ఉత్సవాలకు గణేష్ ప్రతిమలు సిద్ధం



రూపుదిద్దుకున్న అయ్యప్ప, నాట్య, శేషపాన్పు గణపతి ప్రతిమలు

మధురవాడ : మండల పరిధి గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పందిళ్ళ తయారవుతున్నాయి. 25వ తేదీన వినాయ చవితి పండగను పురస్కరించుకుని పందిళ్ల నిర్వాహకులు ప్రతిమల నుఆర్డర్ ఇవ్వడంతో ఒడిశా నుంచి వచ్చిన కళాకారులు వాటిని సిద్ధం చేశారు. నిర్వాహకులు ఆర్డర్ మేరకు విభిన్న ఆకారాల్లో, వివిధ సైజుల్లో ప్రతిమలు సిద్ధమయ్యాయి. పదేళ్లుగా ఒడిశా నుంచి మధురవాడకు వస్తున్న కళాకారులు మట్టితోనే ప్రతిమలు తయారు చేస్తున్నారు. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా మెత్తని మట్టి, వరిగడ్డి, ఊక తదితర మిశ్రమాలతో 5-20 అడుగుల పొడవుతో వివిధ నమూనాల్లో గణేష్ ప్రతిమలు తయారు చేస్తున్నారు.సుమారు రెండు నెలల ముందునుంచి కళాకారులు ఈ పనులు చేస్తున్నారు. ఉత్సవ నిర్వాహకులు తమకు కావలసిన ఆకారంలో ప్రతిమల తయారీకి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.గణేష్ ప్రతిమలకు కూడా సహజ సిద్ధమైన నీటి రంగులనే ఉపయోగిస్తున్నట్లు కళాకారులు తెలిపారు.

27న పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశం

కంచరపాలెం : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశాన్ని ఈ నెల 27న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో గల ఆడిటోరియంలో ప్రారంభమవుతుందన్నారు. కళాశాలలో చేపట్టనున్న స్వర్ణోత్సవాలు, కళాశాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. పూర్వ విద్యార్థులంతా సలహాలు, సహకారం అందించాలని ఫణీంద్రప్రసాద్ కోరారు.





AGRI BUSINESS

NURSERY

★ **ఇకోఫ్రెండ్స్ నర్సరీ :** మలబారు, వేప, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, కొబ్బరి అన్నిరకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్. సంప్రః 9848311236, 9246651236

AJV_394605



AUTOMOTIVE

VEHICLE FOR SALE

★ **AP31 TH 0874,** AP31 TH 0739, AP31 TG 5560, AP31 TE 8357, AP31 TH 1865, AP31 TE 6858. Cont.: 9985556644

AJV_394620



BOREWELLS

★ **SREE RAM** బోర్‌వెల్స్, 4 1/2 మరియు 6 1/2 బోర్లు అనుభవజ్ఞులైన డ్రిల్లర్లతో హైప్రజర్ ప్స్కూ, కంప్రెసరులతో వేయుట మా ప్రత్యేకత. ఫోన్ : 8106655999, 7287876666

AJV_394553



BUSINESS OFFER

LOANS

★ **అతితక్కువ సమయంలో** అన్ని రకముల హౌసింగ్, మార్టిగేజ్, కనస్ట్రక్షన్ అన్ని బ్యాంకు లోన్సు ఇప్పించబడును. సంప్రః 9581503068, 9494131255

AJV_394577

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.

AJC_397076

INSURANCE

★ **LIC పాలసీలు** నేషనల్ & జనరల్ ఇన్సూరెన్స్, బైక్, కారు, బస్ etc., మరియు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు, డోర్‌స్టెప్ సర్వీస్ కలదు. సంప్రః 8977651622, 7989359332

AJV_394575



MARRIAGE SERVICES

SWEET HOME

★ **మీ అమ్మాయికి / అబ్బాయికి** సంబంధం కావాలా? హిందు, క్రిస్టియన్, ముస్లిం సంబంధాలు చాలా కలవు. Engineers, Doctors, Govt., Pvt., 2nd Marriage. 0891-2739003, 9849072372., www.sweethomemarrage.com.

AJV_383135



CATERING

★ **శ్రీ భారత్ కేటరింగ్,** 60 ft. Road, Near జయభేరి మారుతి, నక్కవానిపాలెం, విశాఖ-13. వెజ్ & నాన్‌వెజ్ కేటరింగ్ తక్కువ ధరకు రుచిగా చేయబడును. సంప్రః 9246613452, 8885513452.

AJV_394560

MANNAA CATERING & COOKING



Our Speciality : Krishna District Indupalli Foods

Our Speciality : Veg & Non Veg is Cook & Catering As Your Like - with Star Hotel Experts

వంట మాస్టర్ : P. బాపనయ్య, కృష్ణా జిల్లా, ఇందుపల్లి



D.No.6-132, సెక్టార్9, MVP కాలనీ, వైజాగ్.
సెల్ : 9948903055, 9866404734, 8466044488



EDUCATION

Get Ready for GST
with Latest Version in
Tally ERP-9's Release - 6.0.3
New Batches Start
VINAYAKA CHATURTHI OFFER
(100% Job Oriented Course)
New Medical Representive Course Just Start
Authorised
Tally Academy
(TALLY INDIA PVT. LTD.)
Gurudwara Jn., NH-5 Road, VSP.
8688454546
0891-2528119

COACHING CENTRE

★ **Ganesh Institute,** MVP. Inter - State, CBSE, ICSE, MPC, IIT-JEE, EAMCET, Engg. Maths, VI to X - State, CBSE, ICSE with IIT ✆ 9866100246

AJV_394554

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, B.Com, MBA, AMIE)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459



ELECTRONICS

TV REPAIRS

★ **ఒక్క ఫోన్ కాల్‌తో** మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్స్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856

AJV_394573



SECOND SALE

OLD AC BUYING

★ More Value any old A/C 4000/- to 5000/- below 5yrs A/C 6000/- to 12000/- any uncondition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C buying only. Cont. 9550953369

AJV_ 403103



HEALTH CARE

AIDS/HIV

HIV పేషెంట్లకు శుభవార్త!

హోమియో వైద్యంలో HIV పేషెంట్ల కొరకు కొత్త మందు వచ్చింది. ఈ మందు వలన ఇమ్యూనిటీ పవర్ పెరిగి CD4 కౌంట్ బాగా పెరిగి, వైరల్‌లోడ్ బాగా తగ్గి వ్యాధి నివారణ జరుగుతుంది.

పూర్తి వివరాలకు :
డా॥ చీగటి చంద్రశేఖరరావు, BHMS
ప్రముఖ హోమియో వైద్యులు
సెల్: 98480 25564

AYURVEDIC

● డా॥ పద్మజరాణి (Ex. పతంజలి డా॥) డయాబెటిస్, థైరాయిడ్, SEX సమస్యలు మరియు అన్ని రకముల వ్యాధులకు ఖచ్చితమైన ఆయుర్వేదిక్ చికిత్స చేయబడును. House Visiting available. అక్కయ్యపాలెం. ఫోన్ : 9505617699.

AJV_394603

అనుసాగర్ వెయిట్‌లాస్ ఫిట్‌నెస్ డ్యాన్స్ స్టూడియో
Aerobics, Body Workouts, Zumba Fitness Program, Bollywood, Tollywood Dance మొదలగు ఆధునిక పద్ధతుల ద్వారా upto 20 KGs వరకు బరువు తగ్గించబడును. తగ్గిన బరువు పెరగడం 100% జరగదు.
Cont.: 70367 58645 (Anu)
95505 38617 (Sagar)

FOR SALE

★ **2 Doctor Chambers** with Good Running Medical Store for Sale at Kancharapalem. Cont.: 7794999789

AJV_383987



PEST CONTROL

★ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి, సర్వీసు ఇవ్వబడును. ✆ 9000253382, 9010001239

AJV_394566



SEPTIC TANK

★ **పూజిత సెప్టిక్ క్లీన్** హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో (ఒక్క లోడు 2000 రూ॥) ఇరుగు పొరుగు వారికి ఎటువంటి అసౌకర్యము లేకుండా క్లీన్ చేయబడును. ✆ 8978328679

AJV_394668



OLDAGE HOME

★ **వృద్ధులకు మంచాన** ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. 9640428395.

AJV_394604

★ **మదర్** గోల్డెన్ ఓల్డేజ్ హోమ్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలంగా మంచాన ఉన్నవారికి మా ఆశ్రమంలో భోజన, వసతి, డాక్టరు, నర్సు, ఆయా 24 గ॥లు మీ ఇంటి వద్దకే మా ఆశ్రమ సేవలు లభించును. ✆ 9247245777, 9550831319

AJV_394574



REAL ESTATE

➾ **విజయవాడ :** అమరావతి AP CRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల మెగా వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎ॥ల లే అవుట్ మధ్యగా Kaza toll గేట్ నుండి సెక్రటేరియెట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్ కలదు). 183&1000 చ॥గ॥లలో ప్లాట్స్ & విల్లాస్ 50% LIC Loan సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 8309532223

AJG_400720

FLATS FOR SALE

★ **2 B/R 900 sft.** 1st Floor E/F, వుడ్ వర్క్, మార్బుల్ ఫ్లోరింగ్, కార్‌పార్కింగ్ @ 26 లక్షలు at డెయిరి హాస్పిటల్, షీలానగర్. సంప్రః 9160339808, 8332813056

AJV_403101

★ **2 & 3 BHK** All facings, under construction, Ready to Occupy flats available. Madhurawada, Kommadi, PM Palem, Sagarnagar. 80% Loan available. Cont: 9849741114, 9966584353.

AJV_394737

★ **1 BHK** MIG Flat at APHB Colony, Pedagantyada First Floor Flat for Sale and Ready for occupation. Cont.: 81437 62449

AJV_394670

★ **Hyd - Banjara Hills** (R.No.10) 3 BHK 2000 sft. N/F, G/F with cupboards. 29 yrs. Old @ Naveen Nagar, Taj Krishna Hotel Beside Rs. 75 Lakhs. Ph: 9885180930

AJV_394617

★ **Jaggaraju Peta** (Adj. Sheela Nagar) Vizag Open Plot Two sides Road, 500 Sq.yds., Survey No.93, Cont.: 9885266107

AJV_394583

PLOT FOR SALE

★ **534 Sq Y. Vuda Plot,** 80/60, W/F 40 ft. Road, 50 Metres from 300 ft. Road, 10 km from Kothavalasa, Towards Vizianagaram, for Sale @ 30 Lakhs. Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.

AJV_394973

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. 4,900/-, 8,200/- మీ సొంతం సంప్ర. **సెల్ : 99486 43388**

AJB_361

PLOTS IN EMI SCHEME
MONTHLY INSTALMENTS available for Plots in well developed Gated Community Layout attached to Petro, IMU, MIT and other upcoming Universities at Educational Hub, Sabbavaram
73311 67847

★ సబ్బవరం, కొత్తవలసకు దగ్గరలో కేవలం రూ.2.99/- లక్షలకే అన్ని సదుపాయాలతో గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద వుడా అనుమతులతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను. సంప్రః 7780217788

AJV_403152

PLOT FOR SALE
విశాఖ జిల్లా, అనకాపల్లి దాటాక తాళ్ళపాలెం హైవే నుండి 13 కి.మీ. లోపల 1000 చ॥గ॥ రూ.3 లక్షలకే డిస్కౌంట్ ఆఫర్ కలవు.
స్పాట్ రిజిస్ట్రేషన్ వాయిదా పద్ధతి కలదు.
రాజమండ్రి దివాన్‌చెరువు హైవే నుండి ఎయిర్‌పోర్టుకి వెళ్లే రోడ్డులో పాలచర్ల వద్ద 75 గజాలు రూ.2.50 లక్షలకే (75, 100, 200 గజాలు కలవు)
శ్రీధరణి రియల్ ఎస్టేట్
ఆంధ్రాశబరిమలై ఛైర్మన్, డాక్టరేట్ కుసుమంచి శ్రీనివాసరావు, రాజమండ్రి
Contact: **9397925007**

పొలం అమ్మకం

➾ **అమరావతికి 2 కి.మీ.ల** దగ్గరలో అమరావతి-గుంటూరు రోడ్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ 12 ఎకరముల పొలం అమ్మకానికి కలదు. సంప్రః 9390097114

AJG_400673

HOUSE FOR SALE

★ **Individual House** LIG, PM Palem, N/F, Newly Construction with Pillars, Ground & First Floor, 2 B/R with Borewell (No Mediators). Cont.: 9703668200

AJV_394582

★ **New Individual** 2000 sft. Duplex House in 150 sq.yds. 3 BHK Deluxe Features Nr. IT Sez, Madhurawada. Cont.: 9505926246

AJV_383920

★ **4 BHK** Independent Villa in Sheelanagar 2930 sft. in 339 sq.yds. with Furniture and 3 Car Parking. Cont.: 9505926246

AJV_383920

★ **వేపగుంటకు** 5 కి.మీ. దూరంలో పినగాడిలో 100 అడుగుల రోడ్డు ప్రక్కన 60 గజాల్లో ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. 9951357805, 7036174435

AJV_383920

★ **Gajuwaka,** Timpany School backside Group House for Sale, 1142 Sqyds E/F, 1st Floor, 55 Lakhs only. (No Brokers). Cont : 94912 91783

AJV_394678

★ అనకాపల్లి ఆనందిని హోమ్స్ వుడా అప్రూవ్డ్ లే అవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్ 26 లక్షలు నుండి. సంప్ర: 9502839924, 9848039898.

AJV_394676

★ **260 sq.yds.** Two side Road facing, Rajahmundry Silk Mandir Backside, Dondaparthy Corner House for Sale. Cont.: 9885266107

AJV_394584

LEASE / RENT

★ **షీలానగర్,** వేంకటేశ్వర కాలనీలో 10,000Sft., E/F స్కూల్స్, కాలేజి, హాస్టల్స్, హాస్పటల్స్, బ్యాంక్స్ & ఏదైనా కమర్షియల్ కొరకు ఇవ్వబడును. ✆ 9000329777

AJV_394671

HOUSE & PLOT FOR SALE

★ **Kurmannapalem, Duvvada Stations** హాఫ్ Km. దూరంలో 800, 300 గజాల స్థలం అమ్మకమునకు కలదు. గజం 10,000/-. Ready Registration. Cont: 94912 91783.

AJV_394678

★ **Individual House, Sramiknagar,** 160 Sq.yds. 2 Floors, Rents only Rs.22,000/-. Ready Registration, Loan, Rs.1,20,000/- Lakhs only. Cont: 94912 91783 (Direct parties only).

AJV_394678

★ కొత్తవలస రైల్వేస్టేషన్ కి 3 కి.మీ. దూరంలో VUDA Plots గజం రూ.4,500/- అమ్మకమునకు కలదు. Ready Registration, Loan సౌకర్యం కలదు. Cont: 94912 91783.

AJV_394678

TO-LET

★ **3BHK Flat with car parking,** for Rent at Muralinagar @ 10,000/. Contact : 9604295346. Visakhapatnam.

AJV_394614

COMMERCIAL

★ **Anakapalle** New Building available Rent for Shops, Showrooms, Offices, Banks with Lift & Parking each floor 2800 sft. Total 4 Floors. Near Main Road Jn., Anakapalle. Cont.: 09884671909

AJV_394675



SITUATION VACANT

WANTED

★ **Wanted Receptionist** Good Looking & Computer Knowledge. Qlf: Any Degree, Kanithi Road. Cont.: 77300 44861

AJV_394674

★ **హార్డ్‌కోర్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** కనీసం 1 సం. అనుభవం మరియు లైట్ వెహికల్, హెవీ వెహికల్ డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర : 9849215462.

AJV_ 394572

★ **సహాయకురాలు కావలెను.** సుజాతనగర్ దరి, పాపయ్యరాజు పాలెంలో మోకాళ్ళ నొప్పులు గల 67 సం॥ వృద్ధునికి సపర్యాలు చేయుటకు, వంట చేయుటకు 40 సం॥ లోపు స్త్రీ కావలెను. ఇంగ్లీషు చదువుట రావలెను. 8096726758, 9100756934

AJV_ 394613

కావలెను
వైజాగ్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో పనిచేయుటకు స్త్రీ / పు గార్డ్స్ కావలెను. 12 గంటల డ్యూటీ.
7396143333
8639764854

ONLINE BAZAR REQUIREMENT
Exp. Tele Callers (F) & Marketing Executives (M/F) to work Full Time.
We provide Good Salary and Timing.
Walk-in Interview on 20-08-2017
9700815186

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

For Classifieds Contact :
9985406698


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

రోడ్డు ప్రమాద మరణాలు లేని జిల్లాను ఆవిష్కరిద్దాం

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదం కారణంగా ఒక్క మరణం కూడా జరగని జిల్లాను ఆవిష్కరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ అధ్యక్షతన నగర ట్రాఫిక్ సలహా సంఘం సమావేశం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వాహనాల సంఖ్య రోజురోజుకి పెరుగుతుండడం, వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి కారణాల వల్ల రోజూ ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం జరగడం, మరణాలు సంభవించడం సాధారణంగా మారిపోయిందన్నారు. వీటికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అన్ని శాఖల అధికారులు, స్టేక్‌హోల్డర్లతో ప్రతి నెలా సలహా సంఘం సమావేశం నిర్వహిస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జూలైనాటికి నగరంలో రోడ్డుప్రమాదాల సంఖ్య 17 శాతం తగ్గిందన్నారు. ఈ ఏడాది చివరినాటికి దీనిని 27 శాతానికి తగ్గించాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులందరి నుంచి 40 వరకూ సలహాలు, సూచనలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ వచ్చే సమావేశం నాటికి పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలా చేస్తే ఆయా శాఖల పట్ల ప్రజల్లో కూడా నమ్మకం పెరుగుతుందన్నారు. నగరంలో బస్సుల సంఖ్యను పెంచినట్లయితే ఆటోల సమస్య పరిష్కారం కావడంతోపాటు ప్రజారవాణావ్యవస్థ కూడా మెరుగుపడుతుందన్నారు. దీని వల్ల అనేక ప్రయోజనాలు కలిపిస్తాయి కాబట్టి ఆర్టీసీ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డుప్రమాదాల నియంత్రణ కోసం అనేక చర్యలు తీసుకున్నామని, మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. 20 లక్షల జనాభా వున్న ఏ నగరంలో కూడా లేనివిధంగా నగరంలో 40 కిలోమీటర్ల పొడుగున జాతీయరహదారిపై అత్యాధునిక లైటింగ్‌ను ఏర్పాటుచేశామన్నారు. ప్రమాదాల నియంత్రణకు కేసులు రాయడమే కాకుండా ముందుగా మౌలిక సదుపాయాలు కల్పించడం, నిబంధనలు, ప్రమాదాల పట్ల ప్రజలు, విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడం ముఖ్యమన్నారు. ఎన్ఏడీ, సత్యంకూడలి, మద్దిలపాలెం, హనుమంతవాక కూడళ్లలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలుచేయబోతున్నట్టు తెలిపారు. సీపీ యోగానంద్ మాట్లాడుతూ నగరంలో సంవత్సరానికి 90 వేల కొత్త వాహనాలు వస్తున్నాయని, దీనికి తోడు సెల్లార్లు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణ, కూడళ్లను మూసేయడం ప్రమాదాలకు కారణంగా మారుతుందన్నారు. వుడా వీసీ బసంత్‌కుమార్ మాట్లాడుతూ నిబంధనల పేరుతో కేసులు నమోదు చేయడం కంటే వాహనచోదకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సదుపాయాలు ఉంటే అందరూ వాటిని వినియోగిస్తారని, లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తే మార్పు కనిపిస్తుందన్నారు. ఎన్ఏడీ, హనుమంతవాక కూడళ్ల వద్ద ఫ్లైఓవర్ నిర్మాణాలను వీలైనంత త్వరగా చేస్తామన్నారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ జీవీఎంసీ పరంగా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిగ్నల్స్‌ను ఆధునికీకరించడంతోపాటు రోడ్ల విస్తరణ చేస్తున్నామన్నారు. డీటీసీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిబంధనలు పాటించని డ్రైవర్లతోపాటు వాహనాల యజమానులపై కూడా కేసులు నమోదుచేస్తున్నామన్నారు. ఫైనర్ డ్రైవింగ్, ఫిట్‌నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పినా డ్రైవర్లతోపాటు యజమానులను కోర్టులో హాజరుపరుస్తున్నామని చెప్పారు.


మాట్లాడుతున్న సీపీ యోగానంద్

పూర్తిగా కన్సల్టెన్సీలకు ఇవ్వొద్దు



ప్రధాన జంక్షన్లలో నిర్మించే ఫ్లైఓవర్లను పూర్తిగా ప్రైవేటు కన్సల్టెన్సీలకు అప్పగించడం సరికాదు. వారికి అనుకూలంగా పనులు చేస్తారే తప్ప స్థానిక అవసరాలకు అనుగుణంగా నిర్మించరు. జీవీఎంసీ, వుడా ఇంజనీరింగ్, ట్రాఫిక్ అధికారులతో సర్వే చేయించి వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా కన్సల్టెన్సీలకు నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు. **- పీఎస్ రావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్**

ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలి



వాహనచోదకులకు ట్రాఫిక్ క్రమశిక్షణ అలవరిచే విధంగా అవగాహన కల్పించాలి. ప్రధాన రహదారుల్లో సగం వాహనాల పార్కింగ్‌కు ఆక్రమిస్తున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద వాహనాల పార్కింగ్‌కు అనుమతించకూడదు. **- సులేమాన్ బేగ్, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్**

ఆటోలకు పార్కింగ్ స్థలం ఇవ్వాలి



ఆటోలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలి. ఫ్రీ లెఫ్ట్‌లను అనుమతించాలి. రోడ్లు సరిగ్గా లేవు. వాటిపై దృష్టి సారించాలి. 22 వేలకు పైగా ఆటోలకు మీటర్లు ఉన్నాయి. కానీ మీటర్లను వినియోగదారులు ఉపయోగించుకోవడం లేదు. **- వామనమూర్తి, ఆటో యూనియన్ నాయకుడు**

ఫుట్‌పాత్ వ్యాపారాలు తొలగించాలి



ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలను తొలగించాలి. వాటిని సరైన విధంగా వినియోగించాలి. నగరంలోని ఆటోలను నియంత్రించాలి. ఫ్రీ లెఫ్ట్‌లను రవాణాకు అనుమతించాలి. **- డాక్టర్ పి.రామారావు**

ఆటోలు, బస్సులతో ఇబ్బందులు



రైల్వే స్టేషన్ గేట్ల ఎదుట ఆటోలు, బస్సులు నిలుపుతుండడంతో పలువురు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై దృష్టి సారించి ఇబ్బందులను తొలగించాలి. బస్ బేలను సరిగ్గా వినియోగించాలి. **- ఇబ్రహీం, సీఐఎస్ఎఫ్ అధికారి**

మినీ బస్సులను ప్రవేశపెట్టాలి



పిల్లలకు పాఠశాలలో ప్రాథమిక విద్య నుంచే ట్రాఫిక్ వ్యవస్థపై అవగాహన కలిగే విధంగా సబ్జెక్టును ప్రవేశపెట్టాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును పెంచాలి. మినీ బస్సులను ప్రవేశపెట్టాలి. జంక్షన్లలో ఐలాండ్‌లను తగ్గించాలి. **- ఎస్‌వీ చౌదరి, వ్యాపారి**

బెంగళూరు, హౌరా, తిరువనంతపురానికి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ మీదుగా బెంగళూరు, హౌరా, తిరువనంతపురానికి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

హౌరా- బెంగళూరు : 02510 నంబర్ గల రైలు ఈ నెల 22 తెల్లవారుజాము 1.05 గంటలకు హౌరాలో బయలుదేరి అదేరోజు (22న) మధ్యాహ్నం 3.05 గంటలకు విశాఖ చేరి తిరిగి 3.50 గంటలకు బయలుదేరి మర్నాడు (23న) ఉదయం 11.40 గంటలకు బెంగళూరు క్యాంట్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 02509 నంబర్ గల రైలు ఈ నెల 24 రాత్రి 11.40 గంటలకు బెంగళూరులో బయలుదేరి మర్నాడు (25న) రాత్రి 7.15 గంటలకు విశాఖ చేరి తిరిగి 7.35 గంటలకు బయలుదేరి మర్నాడు (26న) ఉదయం 10.55 గంటలకు హౌరా చేరుతుంది.

తిరువనంతపురం- హౌరా : 06515 నంబర్ గల రైలు ఈ నెల 20న మధ్యాహ్నం 12.40 గంటలకు తిరువనంతపురంలో బయలుదేరి మర్నాడు (21న) రాత్రి 7.15 గంటలకు విశాఖ చేరి తిరిగి 7.35 గంటలకు బయలుదేరి మర్నాడు (22న) 10.55 గంటలకు హౌరా చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06516 నంబర్ గల రైలు ఈనెల 24 తెల్లవారుజాము 1.05 గంటలకు హౌరాలో బయలుదేరి అదేరోజు (24న) మధ్యాహ్నం 3.05 గంటలకు విశాఖ చేరి తిరిగి 3.50 గంటలకు బయలుదేరి మర్నాడు (25న) రాత్రి 10.35 గంటలకు తిరువనంతపురం చేరుతుంది.

మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్


మట్టి వినాయక ప్రతిమలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

అక్కయ్యపాలెం, ఆగస్టు 19: మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని ప్రజలకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టర్ బంగ్లా, జిల్లా పరిషత్ కార్యాలయంలో వేర్వేరుగా శనివారం ఆయన దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలపై అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి ఏడాది ఇరవై వేల మట్టి వినాయక ప్రతిమలను నగరంలోని ముఖ్య కూడళ్లు, రైతు బజార్లలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ టి.యోగానంద్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఆర్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో గురుకుల ప్రిన్సిపాల్

- గెస్ట్ టీచర్ నుంచి లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన ఉపాధ్యాయురాలు
- రూ.8 వేలు తీసుకుంటుండగా పట్టుబడిన ప్రిన్సిపాల్


ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు

అచ్యుతాపురం రూరల్, ఆగస్టు 19: విశాఖ జిల్లా అచ్యుతాపురంలో గల ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ డి.సాల్మన్‌రాజు శనివారం గెస్ట్ టీచర్ వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే..అచ్యుతాపురం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సాల్మన్‌రాజు ఈ ఏడాది జనవరి నెలలో పదోన్నతి పొందారు. ఆయనకు గురుకుల పాఠశాలలో ఖాళీలు భర్తీ చేసే అవకాశం లభించింది. మార్చి నెలలో గురుకుల పాఠశాలలో ఐదు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఆ పోస్టులను సాల్మన్‌రాజు భర్తీ చేశారు. ఆ పోస్టుల్లో చేరిన గెస్ట్ టీచర్‌కు రూ.14,500 వేతనం ఇస్తారు. ఈ విధంగా మార్చి నెలలో గెస్ట్ టీచరుగా చేరిన నాగసత్యనారాయణను ప్రతి నెలా రూ.ఐదు వేలు లంచంగా ఇవ్వాలని ప్రిన్సిపాల్ డిమాండ్ చేసేవారు. ఆ బాధ భరించలేక ఆయన ఉద్యోగం మానేశారు. అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న అరుణ అనే గెస్ట్ టీచర్‌ను కూడా ప్రతి నెలా రూ.ఐదు వేలు ఇవ్వాలని ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు డిమాండ్ చేశారు. ఈ నెలలో జూన్, జూలై నెలకు సంబంధించి రూ.29 వేల జీతం అరుణ అందుకున్నారు. అందులో నుంచి రూ.పది వేలు ఇవ్వాలని సాల్మన్‌రాజు కోరారు. నెలకు రూ.ఐదు వేల వంతున ఇస్తేనే ఉద్యోగంలో కొనసాగిస్తానని, లేకుంటే తొలగిస్తానని స్పష్టం చేశారు. దీంతో అరుణ తీవ్ర విసుగు చెంది ప్రిన్సిపాల్‌తో రూ.ఎనిమిది వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఈనెల 16వ తేదీన ఏసీబీ అధికారులను సంప్రతించింది. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం ఉదయం పదిన్నర గంటల సమయంలో పాఠశాల వద్ద మాటువేశారు. టీచర్ అరుణ ముందుగా అనుకున్న ప్రకారం ఎనిమిది వేల రూపాయలు (మూడు రెండు వేల రూపాయలు, నాలుగు ఐదు వందల రూపాయల నోట్లు) ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజుకు ఇచ్చింది. అక్కడే పొంచి వున్న ఏసీబీ డీఎస్పీ రామకృష్ణ, ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజును అదుపులోకి తీసుకున్నారు.

ఆదివారం ప్రత్యేకం

సెల్‌ఫోన్‌తో... హాలీ వైపు





అభివృద్ధి పథమా... అధోగతి మార్గమా

యువతను బానిసలు చేస్తున్న ఫోన్ మేనియా

- సోషల్ నెట్‌వర్క్‌లకు ఎడిక్ట్ అవుతున్న ఈ-తరం
- వీడియో గేమ్స్ ప్రభావంతో చితికిపోతున్న బాల్యం
- అరగంట చేతిలో ఫోన్ లేకుంటే పిచ్చెక్కుతున్న వైనం
- అతి వినియోగంతో దారితప్పుతున్న జీవితాలు
- ప్రయోజనం మాటెరుగు... దుష్పరిణామాలే అధికం
- పక్కనే ఉన్నా మనసు విప్పి మాట్లాడుకోలేని వారెందరో
- పిల్లల తీరుపై తల్లిదండ్రుల ప్రభావం కూడా

- సాంకేతిక పరిజ్ఞానం దుర్వినియోగంతో కోరి కష్టాలు
- మారాం చేస్తున్నారని...స్టేటస్ సింబల్‌గా పిల్లలకీ ఫోన్లు
- నష్టాన్ని మాత్రం గుర్తించని వారే అందరూ
- ఇలాగే కొనసాగితే పెనుముప్పే అంటున్న నిపుణులు

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

బస్సులో వెళ్తున్నంత సేపు సెల్ ఫోన్ చాటింగ్... రోడ్డుపై నడుస్తున్నా ఫోన్‌తోనే వ్యాపకం...చివరికి తరగతి గదిలోనూ ఇదే పని...వీడియోస్, మేసేజెస్ చూడడం. అవకాశం దొరికితే ఫోన్‌లోని కెమెరాకు పని చెప్పడం...కొందరు ఆకతాయిలు అశ్లీల దృశ్యాల చిత్రీకరణకు తెగబడడం...పోర్న్ సైట్లు వీక్షిస్తున్న ప్రబుద్ధులూ కొందరు...వీడియో గేమ్స్‌తోనే జీవితం అనుకునేది మరికొందరు...ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తెచ్చిపెట్టుకున్న 'సమస్యల కుంపటి' ఇది. నాలుగేళ్ల పసిపిల్లల నుంచి పాతికేళ్ల యువతరాన్ని బానిసలను చేస్తున్న సెల్ ఫోన్ ప్రభావం ఇది. సమాచార సాంకేతిక విప్లవంతో మనిషిని ఉన్నత పథంవైపు వేగంగా అడుగులు వేయించాల్సిన సాంకేతిక పరిజ్ఞానం జీవితాలను దారితప్పిస్తున్న సాధనంగా మారిపోవడం విషాదం. అరచేతిలో ప్రపంచం ఇమిడిపోయే సౌలభ్యం వల్ల ప్రపంచాన్ని చదివి ప్రగతి బాట పట్టాల్సిన యువతరం పెడదోవ పట్టి బంగారు భవిష్యత్తును తమకు తానుగానే నాశనం చేసుకుంటున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ మాయాజాలం, దాని ప్రభావం, పరిణామాలపై నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

ఇవీ లెక్కలు

- దేశంలో ఫేస్‌బుక్ ఉపయోగిస్తున్న వారి సంఖ్య 24 కోట్లు దాటింది. ఈ విషయంలో అమెరికాను అధిగమించేశాం. వీరిలో ఏడు కోట్ల మంది భారతీయులు నిత్యం ఫేస్ బుక్ చూస్తున్నారు. ఎక్కువ మంది రోజుకు కనీసం మూడుసార్లు ఈ సైట్‌ను వీక్షిస్తున్నట్టు సర్వేల్లో తేలింది.
- ట్విట్టర్‌ను 2.3 కోట్ల మంది, యూట్యూబ్‌ను ఆరు కోట్ల మంది వీక్షిస్తున్నారు.
- కళాశాలకు వెళ్లే యువతే కాదు. పదేళ్ల పిల్లల నుంచి 90 ఏళ్ల వృద్ధుల వరకు అంతా సోషల్ మీడియా మేనియాలో చిక్కుకుంటున్నారు.
- సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం గడపడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం వుందని యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది.
- తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్ వినియోగించే సమయంలో పిల్లలు దగ్గర వుంచుకోవడం వల్ల స్మార్ట్ ఫోన్ ఆపరేట్ చేసే విధానం, ఫోన్‌లోని విషయాలను, సమాచారాన్ని ఏకాగ్రతతో చూడడం, దానిని గుర్తు పెట్టుకోవడం, ఎక్కువగా ఆకర్షితులు కావడం జరుగుతుంది.
- జర్నల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధ్యయనంలో దాదాపు 170 మంది తల్లి దండ్రులను విడివిడిగా కూర్చోబెట్టి పరిశోధన చేయగా, 48 శాతం మంది మూడు అంతకంటే ఎక్కువ సార్లు సెల్ వల్ల డిస్టర్బ్ అవుతున్నట్టు, 17 శాతం మంది ఎటువంటి ఇబ్బంది లేదని వెల్లడించారు.

ఇలా చేస్తే మేలు

- పరిమితంగా వాడితే సెల్‌ఫోన్ వినియోగం ఎంతో ఉపయుక్తం
- పిల్లలతో వీడియో గేమ్స్ ఆడించాల్సి వస్తే నిర్థిష్ట సమయం పెట్టాలి
- ఉద్రేకం, కక్షపూరిత, క్రూరత్వాన్ని ప్రేరేపించే ఆటల జోలికి వెళ్లకుండా కట్టడి చేయాలి
- రాత్రి సమయాల్లో ఆటలు ఆడకుండా నిరోధించాలి
- యువత చేసే చాటింగ్‌లపై ఓ కన్నేసి ఉంచడం అవసరం
- ఎప్పటికప్పుడు వారి మిత్రులతో మాట్లాడి పిల్లల ప్రవర్తన గురించి తెలుసుకోవాలి.
- అప్పడప్పుడు పిల్లల సెల్ ఫోన్‌లను పరిశీలిస్తుండాలి
- వారి ప్రవర్తనలో మార్పు కనిపిస్తే స్నేహితుడిలా అడిగి తెలుసుకోవడం
- ప్రత్యేకంగా ఆడపిల్లల విషయంలో మరిన్ని జాగ్రత్తలు తప్పనిసరి
- ఒంటరిగా సెల్ ఫోన్‌తో ఎక్కువ సమయం గడుపుతుంటే ఆరాతీయాలి.

దారితప్పిన లక్ష్యం



'సాంకేతిక విప్లవం మంచి, చెడు రెండింటికీ దోహదపడుతుంది. దాని ఫలితం వినియోగించే వారిపైనే ఆధారపడి ఉంటుంది'...రెండో ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా జపాన్‌పై అణుబాంబు దాడి అనంతరం ఆ బాంబుల రూపశిల్పి అయిన శాస్త్రవేత్త ఇలా ఆవేదన వ్యక్తం చేశారట. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించే తత్వాన్నిబట్టి దాని ప్రభావం సమాజంపై కనిపిస్తుంది. మంచి, చెడు అన్నవి వినియోగించే వ్యక్తిపైనే ఆధారపడి ఉంటాయి. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, స్నాప్‌చాట్, టెలీగ్రామ్... ఇలా మాధ్యమం ఏదైనా వాటి అంతిమ లక్ష్యం అత్యంత వేగంగా సమాచార మార్పిడి మాత్రమే. దూరంగా ఉన్న వారిని చేరువ చేయాలి. దూరమైపోతున్న వారికి దగ్గరకావాలి. కానీ ఇవే మాధ్యమాలు రాత్రిపూట దగ్గరగా ఉండాల్సిన దంపతుల్ని దూరం చేస్తున్నాయి. ఎవరి ప్రపంచంలో వారు బతికేలా చేస్తున్నాయి. పుస్తకాలతో కుస్తీపట్టాల్సిన విద్యార్థులను పట్టాపగ్గాలేని వారిగా తయారు చేస్తున్నాయి. ముచ్చటించుకునే సమయం హరించుకుపోతోంది. ఒత్తిడి పెంచి అనారోగ్యాన్ని తెచ్చి పెడుతోంది.

ఎందుకు బానిసలవుతున్నారు..



సామాజిక మాధ్యమం ఏదైనా యువత బానిసలవడానికి ప్రధాన కారణం లైక్‌లు, కామెంట్లని వేరుగా చెప్పక్కర్లేదు. మనం చేసే ప్రతిపనిని, ఉండే ప్రతి చోటుని పక్కవారితో క్షణాల్లో షేర్ చేసుకోవడం, వాటికి వచ్చే లైకులు, కామెంట్లు చూసి మురిసిపోవడం ఒక వ్యసనంగా మారింది. విద్యార్థుల్లో ఈ ధోరణి మరీ శృతిమించిపోయింది. చివరకు పడక గదిలో భార్యతో గడిపే శృంగార సన్నివేశాలను సహితం గ్రూపులో పెట్టి ఆనందించే ప్రబుద్ధులు తయారయ్యారు. కొన్ని విషయాల్లో వాదనలకు దిగుతూ వైషమ్యాలు పెంచుకుంటున్నారు. లైక్‌లు వస్తాయని పెట్టిన ఫొటోకు ఆశించిన మేరకు కామెంట్లు రాకపోవడం వల్ల ఆందోళనకు, ఒత్తిడికి, నిరాశకు గురవుతున్న వారి సంఖ్య లక్షల్లో ఉంటుండడం గమనార్హం. సున్నిత మనస్కులైన యువత మరింత కుంగిపోతున్నది. తెలియకుండానే ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. ఈ లక్షణాలన్నీ పూర్తి స్థాయిలో అనుభవిస్తున్న విద్యార్థిని ఇంటర్‌నెట్‌కు దూరంగా కొన్ని గంటలు, రోజులు, నెలలు వుంచాల్సి వస్తే పిచ్చోలుగా మారిపోతున్నారు. ఈ శతాబ్దపు అద్భుతమైన ఆవిష్కరణల్లో ఒకటైన సోషల్ మీడియా కోట్లాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా నాలుగేళ్ల చిన్నారుల నుంచి పాతికేళ్ల యువకుడి వరకు శ్వాస...ధ్యాసగా మారిపోయిందంటే అతిశయోక్తి కాదు.

విలువలు కరిగిపోతున్నాయి

కొత్త టెక్నాలజీ, ఫీచర్ల వల్ల తల్లిదండ్రులు వారి పిల్లలతో గడిపే సమయం తగ్గుతోందని పలు సర్వేల్లో తేలింది. మనుషుల్లో విలువలు కరిగిపోవడానికి సెల్ ఫోన్ కారణమని చెబుతున్నారు. రోడ్డుపై ప్రమాదం జరిగితే బాధితులకు సాయం అందించి వారిని కాపాడే ప్రయత్నం కంటే ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించేందుకే ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారని పలు సందర్భాల్లో వెల్లడైంది. విలువలు కరిగిపోతున్నాయనేందుకు ఇంతకంటే ఉదాహరణ ఏముంది. స్కూల్ నుంచి వచ్చిన పిల్లాడి హోమ్ వర్క్ కంటే, వాడి ఇబ్బందుల కంటే తమ సెల్‌లోవచ్చే మెసేజ్‌లపైనే ఎక్కువ మంది తల్లిదండ్రులు దృష్టి పెడుతున్నారు. గంటకోసారైనా సెల్ లాక్ ఓపెన్ చేసి ఏం మెసేజ్‌లు వచ్చాయో చూడందే రోజు గడవని విద్యార్థులున్నారు. వైఫైతో జీవితాన్ని అనుసంధానించుకున్న వారికీ లోటులేదు. దంపతులు మాట్లాడుకోవాలంటే చాటింగ్ పూర్తవ్వాలి. గతంలో క్షణం తీరిక లేని భర్త ఇప్పుడు అర్ధరాత్రి వరకు సోషల్ మీడియాతోనే కాలక్షేపం చేస్తాడు. అదే సమయంలో భార్యతో మనసువిప్పి మాట్లాడే తీరుబాటు మాత్రం ఉండదు.





చేతిలో సెల్ ఫోన్... చెవిలో ఇయర్ ఫోన్స్... మాట్లాడుతూ ప్రయాణం... వీక్షిస్తూ విహారం...ఇంటా, బయటా ఎప్పుడూ చూసినా ఇదే వ్యాపకం. అధునాతక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక సెల్ ఫోన్ ఇప్పుడు సామాన్యుని సాధనమైంది. సమాచార మాధ్యమంగా ఉపయోగపడాల్సిన ఫోన్ నాలుగు అడుగులు ముందుకు వెళ్లి మరెన్నో కొత్తపుంతలు సొంతం చేసుకుంది. స్మార్ట్‌ఫోన్‌లు వచ్చాక అరచేతిలోకి ప్రపంచం వచ్చి చేరింది. అంతాబాగున్నా ఎదురవుతున్న దుష్పరిణామాలపైనే నిపుణుల ఆందోళన. ఛాటింగ్...షూటింగ్...లిజనింగ్...వ్యూయింగ్... ఎప్పుడు చూసినా ఇదే వ్యాపకం...మంచి కోసం కంటే చెడువైపు యువత అడుగులు వేస్తుండడమే భయపెడుతోంది. సాంకేతిక అద్భుతం సాధించామని సంతోషించాలా...జీవితాలు దారి తప్పుతున్నాయనని భయపడాలా అన్న డైలమా ఇప్పుడు అన్నివర్గాలను వెంటాడుతోంది. ఈ ప్రయాణం 'ఎటు వైపు సాగుతుంది' అన్నదే అందరినీ భయపెడుతున్న అంశం.

అనర్థాలకు లెక్కే లేదు

సెల్‌ఫోన్‌లో గంటల కొద్దీ మాట్లాడే వారిని అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మొబైల్ పదేళ్లు వాడితే యుక్తవయస్కుల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని స్వీడన్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రేడియేషన్ వల్ల మెదడులో కణాలపై తీవ్ర ప్రభావం పడి కణితులు ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఫోన్‌కు కవర్ లేకుండా జేబులో పెట్టుకోవడం వల్ల రేడియేషన్ వల్ల గుండెపై ప్రభావం పడుతుందంటున్నారు. పునరుత్పత్తి సమస్యలు, స్పెర్మ్ కౌంట్ తగ్గిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్న ప్రచారం ఉంది. కానీ ఇవన్నీ ఇంకా పరిశోధన దశలోనే వున్నాయని, శాస్త్రీయంగా పూర్తి స్థాయిలో నిరూపితం కాలేదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మణికట్టు నుంచి మెదడుకు వెళ్లే నాళం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఫోన్‌ను మితిమీరి వాడితే రక్తపోటు పెరుగుతుందని, నిద్రలేమి సమస్య వస్తుందని, చెవి పోటు పెరుగుతుందని నిపుణులంటున్నారు. తలనొప్పి, కళ్లు తిరగడం, అసౌకర్యం వంటి ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతారు. కంటి వైద్య నిపుణులు అపోహని కొట్టిపారేస్తున్నా ఎక్కువ సేపు సెల్ చూడడం వల్ల కంటి చూపు మందగిస్తుందన్న ప్రచారం కూడా ఉంది. సెల్‌ఫోన్ రేడియేషన్ నాన్ అనైజింగ్ (అనైజింగ్, నాన్ అనైజింగ్ రెండు రకాలు) కావున రేడియేషన్ ప్రభావం ఉండదని సెల్ కంపెనీలు చెబుతున్నా దీర్ఘకాలం ఎక్కువ సమయం వాడితే ప్రభావం కచ్చితంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.




బ్రెయిన్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు



ఎక్సరే, స్కానర్ వంటి వాటివల్ల అనైజింగ్ రేడియేషన్ ప్రభావం మనపై పడుతుంది. అది కొంత హానికరం. కానీ సెల్‌ఫోన్ ద్వారా వచ్చే రేడియేషన్ నాన్ అనైజింగ్ కనుక అంత ప్రభావం వుండదు. కానీ చిన్నపిల్లలు ఎక్కువ సెల్‌ఫోన్‌తో ఆడడం వల్ల దీర్ఘకాలికంగా సమస్యలు ఉత్పన్నమవుతాయి. అనేక రకాల దుష్పరిణామాలు వున్నట్టు ప్రచారంలో వున్నా శాస్త్రీయంగా నిరూపితం కాలేదు. చాలా అంశాలు పరిశోధనల దశలోనే వున్నాయి. ఆస్ట్రేలియాలో పరిశోధనలు జరుగుతున్నాయి. సెల్ వినియోగం తీవ్రతరమైతే బ్రెయిన్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుందని పరిశోధకులు చెబుతున్నారు. **- బుచ్చిబాబు,** హెచ్‌ఓడీ, కేజీహెచ్ రేడియోలజీ విభాగం

కొత్త పరిచయాలతో ఇబ్బందులు



ఫేస్ బుక్... ముఖపరిచయం లేని వారిని కలిపే సాధనం. కానీ కాంప్లిమెంట్‌లు... కృతజ్ఞతలు... ఆహ్వానాలు...ఇంకా ఎన్నో. ఒకరంటే ఒకరికి తెలియక పోయినా కొన్నాళ్ల చాటింగ్ తర్వాత మూడో కంటికి తెలియకుండా కలుసుకోవడం, మాయమాటలు నమ్మి సర్వం సమర్పించుకోవడం, ఆ తర్వాత మోసపోయామని తెలిసి లబోదిబో మనడం... ఆ తర్వాత ఫిర్యాదులు, కేసులు షరామామూలే. ఎక్కడ మొదలై ఎక్కడ అంతమవుతుందో తెలియని ఈ పరిచయాల వల్ల విద్యార్థులు చాలా విలువైన కెరీర్‌ను నష్టపోతున్నారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ ఏక్టివిటీలపై దృష్టి పెడుతుంటే మరికొందరు కనీసం పట్టించుకోవడం లేదు. మరికొందరికి అంత పరిజ్ఞానం ఉండడం లేదు. తల్లిదండ్రులు కనిపెడుతున్నారని పిల్లలు పసిగడితే వివరాలు తెలియకుండా వారు ఇంకా జాగ్రత్తపడుతున్నారు. చాటింగ్‌లు, హిస్టరీలు ఎప్పటికప్పుడు డిలీట్ చేస్తూ అప్రమత్తంగా వుంటున్నారు. ఆన్‌లైన్ పరిచయాల వల్ల మోసపోతున్న వారిలో ఆడపిల్లలే అధికంగా వుంటున్నారు.

దూరం తరిగింది...పెరిగింది



సెల్‌ఫోన్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక అరచేతిలోకి ప్రపంచం వచ్చి దూరం తగ్గింది. కానీ మనుషుల బాంధవ్యాల మధ్య దూరం మాత్రం పెరిగింది. వీడియో కాలింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చాక అమెరికాలో ఉన్న కొడుకుతో మాట్లాడి దగ్గరనే ఉన్న అనుభూతి పొందుతున్నారు తల్లిదండ్రులు. అత్యవసర పత్రాలు, ఇతర ఫైళ్లు ఒక చోటు నుంచి మరో చోటుకు పంపేందుకు గతంలో నెట్ సెంటర్లకు వెళ్లాల్సి వచ్చేది. అత్యవసరమైతే కొన్ని సందర్భాల్లో దాదాపుగా అసాధ్యమయ్యేది. కానీ ఇప్పుడు ఇంట్లో వున్న సెల్ ఫోన్‌లో ఫొటో తీసి అవసరమైన పత్రాలు క్షణాల్లో కావలసిన చోటుకు పంపుకునే వీలు కలిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి. ఒక మంచి ప్రయోజనం కోసం రూపొందిన సెల్ ఫోన్ అంతే చేటును చేస్తోంది. ముఖ్యంగా విద్యార్థి దశపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. సెల్ మేనియాలో పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏకాగ్రతను కోల్పోతున్నారు. తమ విలువైన కాలాన్ని వృథా చేసుకుంటున్నారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం



ఎందులోనైనా ఆనందం ఉంటే దాన్ని వెతుక్కోవడం సహజం. యువత సెల్‌కు ఎడిక్ట్ అవడానికి ఇదే కారణం. వారికి కావలసిన ప్రపంచం అందులో దొరుకుతోంది. సెల్ ఫోన్ వాడకం పెరిగితే ఏకాగ్రత లోపిస్తుంది. బాధ్యతలు మర్చిపోతాం. వాయిదా వేసే ధోరణి పెరుగుతుంది. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. చేసే వృత్తిలో, చదివే చదువులో నైపుణ్యం కొరవడుతుంది. నెట్ వినియోగానికి నిర్దిష్ట సమయం పెట్టుకుని, పరిమితులకు లోబడి వినియోగిస్తే ప్రయోజనాలే ఎక్కువ. పిల్లల విషయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా అవసరం. సెల్‌కు బానిసైన వారికి దానిని దూరం చేసినా, ఆంక్షలు విధించినా చిరాకు, కోపం, అసహనం పెరిగిపోతాయి. స్థిరత్వం కొరవడుతుంది. అందుకే ఆ స్థితి రాకమునుపే అప్రమత్తం కావాలి. **- డాక్టర్ ఎన్.ఎన్.రాజు,** సైకాలజిస్ట్

కళ్లు ఒత్తిడికి గురవుతాయి




ఎక్కువ సమయం సెల్ ఫోన్ వినియోగించడం వల్ల కళ్లు అలసటకు గురవుతాయి. కానీ కంటి చూపుపై ప్రభావం పడుతుందన్నది అపోహ మాత్రమే. రాత్రి సమయాల్లో లైట్లు ఆపేసి సెల్ ఎక్కువ సేపు చూడడం వల్ల కళ్లు తీవ్ర ఒత్తిడికి గురవుతాయి. దాని ప్రభావం నిద్రపై పడుతుంది. ఈ కారణంగా అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. మైదానంలో ఆడుకోవాల్సిన సమయాన్ని సెల్ కోసం వృథా చేయడం సరికాదు. నిద్రపోయే గంట ముందు సెల్ ఫోన్ వాడక పోవడం మేలు. **- డాక్టర్ రవీంద్ర,** శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల

స్వీయ నియంత్రణ ఉండాలి



కావాల్సిన స్టడీ మెటీరియల్ క్షణాల్లో డౌన్‌లోడ్ చేసుకుంటూ విద్యార్థులు సెల్‌ఫోన్ ద్వారా ఎంతో ప్రయోజనం పొందుతున్నారు. గ్రంథాలయాలు, బుక్‌స్టాల్స్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అంతా అందుబాటులోకి రావడంతో సెల్ వినియోగం పెరిగింది. అదేవిధంగా సోషల్ మీడియా కారణంగా సమయం వృథా చేస్తున్నవారూ ఉన్నారు. సద్వినియోగం, దుర్వినియోగం చేసే రెండు వర్గాలున్నాయి. విద్యార్థులకు స్వీయ నియంత్రణ ఉండాలి. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి. **- వెంకటరావు,** డైరెక్టర్, ఏయూ కంప్యూటర్ సెంటర్

సినిమా గైడ్




- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడి, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	48	గోరుచిక్కుడు	24
ఆగాకర	90	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	20
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	28
బరబాటి	32	ఉల్లిపాయలు (దేశీవాళి)	26
బీన్స్	42		
బీన్స్ పిక్కలు	52	టమాటా	50
బీట్‌రూట్	24	టమాటా(హైబ్రీడ్)	50
వంకాయలు (తెలుపు)	26	మునగకాయలు (కిలో)	34
వంకాయలు (నలుపు)	26	క్రపెండలం	20
		పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
		దేవుడు చిక్కుడు	66
క్యారట్	26	పచ్చబఠాని	64
క్యాబేజీ	18	వెల్లుల్లి	55
క్యాబేజీ (అరకు)	19	కాలీఫ్లవర్	32
కాప్సికమ్	40	మిర్చి (నలుపు)	34
దొండకాయలు	26	మిర్చి (తెలుపు)	28
దోసకాయలు	18	మిర్చి (బజ్జీ)	38
కీరదోస	18	ముల్లంగి	18

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

రాకాసి అలలకు నిండు ప్రాణాలు బలి

● కానరాని లైఫ్‌గార్డ్సు

యారాడ/ కూర్మన్నపాలెం : యారాడ సముద్ర రక్కసి అలలు ఎన్నో నిండుప్రాణాలను బలిగొంటున్నాయి... సముద్రంలోకి దిగిన వారినే కాకుండా రాళ్లపై కూర్చునే వారిని సైతం ఈ అలలు మింగేస్తున్నాయి...శనివారం తల్లి, తండ్రి, కొడుకు (3) యారాడలో రాళ్లమీద కూర్చొని మాట్లాడుతుండగా పెద్ద అల ఒక్కసారిగా వచ్చి మూడేళ్ల బిడ్డను కబళించింది. ఆ బిడ్డను రక్షించేందుకు తండ్రి సముద్రంలోకి దూకి...ఆయన కూడా అలలకు బలిపోయాడు.. దీంతో ఆ తల్లి ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో ఒంటరిగా రోధించింది.

ఇలాంటి ఘటనలు యారాడ బీచ్‌లో తరచూ జరుగుతున్నాయి. గతంలో ఇవే రాళ్లపై కూర్చొన్న ఇద్దరు ముగ్గురు వ్యక్తులను కూడా అలలు ఇదే విధంగా మింగేశాయి.

కొన్నేళ్ల క్రితం దుర్గా బీచ్ వద్ద రాళ్లపై నిలబడి సినిమా షూటింగ్ లో ఉండగా.. ప్రముఖ రచయిత, సినీనటుడు గొల్లపూడి మారుతీరావు కుమారుడు శ్రీనివాస్‌ను కూడా ఈ అలలు ఇలాగే మింగేశాయి. ఈ రాళ్లను బ్రేకింగ్ వాటర్‌కోసం వేశారు. కానీ ఇప్పుడు అవే ప్రమాదకరంగా మారాయి. ఇక్కడ గోతులు ఎక్కువగా ఉండడంతో విషయం తెలియని పలువురు బలయ్యారు.



ఇదే ఆ ప్రమాదకరం ప్రదేశం..

కానరానీ లైఫ్‌గార్డ్సు..

నగరంలో రుషికొండ ప్రాంతంలో ముగ్గురు విద్యార్థులు సముద్రంలో గల్లంతై మృతి చెందినపుడు అప్పటి నగర పోలీసు కమిషనర్ 18 మంది లైఫ్‌గార్డ్సును నియమించారు. రామకృష్ణ బీచ్, రుషికొండ యారాడ బీచ్ వద్ద ఆరుగురేసి చొప్పున ఉండాలని ఆదేశించారు. యారాడలో మాత్రం లైఫ్‌గార్డ్సు ప్రతి రోజు ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఉండాలి. అందుకుని ఒక్కో లైఫ్‌గార్డ్‌కు నెలకు తొమ్మిది వేల రూపాయల వేతనాన్ని జీవీఎంసీ అందజేసేది.

అయితే, కొంతకాలంగా యారాడలో లైఫ్‌గార్డ్సు కనబడడం లేదు. ఒక్క ఆదివారం మాత్రమే ఈ లైఫ్‌గార్డ్సు వస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. నిరంతరం సముద్రం ఒడ్డున ఉండడంతో పాటు ప్రమాదకర రాళ్ల వద్ద ఎవరు ఉన్నా, వాటిపై కూర్చున్నా లైఫ్‌గార్డ్స్ వారించడం చేసేశారు. దీంతో వారున్న సమయంలో ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావు. ఇప్పపడు లైఫ్‌గార్డ్స్ జాడ లేకపోవడంతో తరచూ సముద్రంలో గల్లంతవుతున్న ఉదంతాలు తరచూగా వింటున్నామని పలువురు అంటున్నారు. న్యూపోర్టు పోలీసులు కూడా ఈ లైఫ్‌గార్డ్సు కోసం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లైఫ్‌గార్డ్సును ఏర్పాటు చేసే విధంగా చూడాలని పలువురు సందర్శకులు కోరుతున్నారు.

మతిస్థిమితం లేని యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య

ఆనందపురం : స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెల్లంకి గ్రామ శివారులో మతిస్థిమితం లేని యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి సీఐ గోవిందరావు శనివారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

త్రిపురలోని అగర్తల ప్రాంతం సమీపంలోని వసిని మార్కెట్‌కు చెందిన సుజిత్‌పాల్(25) ఉపాధి నిమిత్తం మూడేళ్ల కిందట వెల్లంకి వచ్చి సీఫుడ్స్ కంపెనీలో పనికి చేరాడు. సంవత్సరం క్రితం అక్కడ పని మానేసి బెంగళూరు వెళ్లిపోయాడు. అక్కడ ఏం జరిగిందో తెలియదు గాని మతి స్థిమితం కోల్పోయి తిరిగి వెల్లంకి చేరాడు. అప్పటి నుంచి ఎక్కడకెక్కడికో వెళ్లిపోవడం, అతడిని స్నేహితులు తేవడం జరిగేది.

ఈ క్రమంలో గత శనివారం ఇంటి నుంచి వెళ్లిన సుజిత్ పాల్ తిరిగి రాకపోయేసరికి ఎక్కడో ఉండి ఉంటాడని స్నేహితులు భావించారు. అయితే రోజులు గడుస్తున్నా తిరిగి రాకపోవడంతో పాల్ ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి వెల్లంకి సమీపంలోని వాసవీ లే అవుట్‌లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో సీఐ గోవిందరావు, ఎస్ఐ గణేష్ ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. బాగా కుళ్లిపోయిన మృతదేహం కింద పడి ఉంది. అతడు ఉరి వేసుకున్న ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.

కుమారుడి అదృశ్యం సమాచారంతో మూడు రోజుల కిందట ఇక్కడకు వచ్చిన మృతుడి తండ్రి ప్రదీప్‌పాల్ మృతదేహం తమ కుమారుడిదిగా గుర్తించారు. కొంత కాలంగా మతిస్థిమితం లేక తిరుగుతున్నట్టు పోలీసులకు వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

రైలు పట్టాలపై పసికందు మృతదేహం



విశాఖపట్నం : విశాఖ రైల్వేస్టేషన్ లోని పట్టాలపై శనివారం నెలలు నిండని పసికందు మృతదేహం కనిపించింది. అంతలోనే ఆ మృతదేహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరికీ తెలియకుండా తరలించడం చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్లాట్‌ఫాం మీదకు వచ్చిన గుర్తు తెలియని రైలు తిరిగి వెళ్లిపోయిన తర్వాత పట్టాలపై పసికందు మృతదేహం కనిపించింది. ఎవరో గర్భిణి మూత్ర లేదా మల విసర్జన చేస్తున్న సమయంలో ఊహించని రీతిలో పసికందు బయటకు జారి పట్టాలపై పడి వుంటుందని భావిస్తున్నారు. పూర్తిగా నెలలు కూడా నిండని ఆ పసికందు తల్లి ప్రేగుతో సహా ట్రాక్‌పై పడిన నేపథ్యంలో ఉద్దేశ పూర్వకంగా వదిలి వెళ్లిపోయి వుంటారని అభిప్రాయపడుతున్నారు. ఈ సమాచారం రైల్వే పోలీసులకు అందే సమయానికే ట్రాక్‌పై పసికందు మృతదేహం కనిపించలేదు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

చిన్నాన్న అంత్యక్రియలు నిర్వహించి.. శ్మశానంలోనే ప్రాణాలు విడిచి..

● మల్కాపురంలో విషాద ఘటన

మల్కాపురం : చిన్నాన్న అంత్యక్రియలు నిర్వహించిన వ్యక్తి శ్మశానంలోనే మృతి చెందిన విషాదం సంఘటన శనివారం మల్కాపురం శ్మశాన వాటికలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

స్థానిక ఏకేసీ కాలనీకి చెందిన పైలా సూర్యనారాయణ (68) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. దహన సంస్కారాలు నిర్వహించేందుకు శనివారం ఉదయం మృతదేహాన్ని స్థానిక శ్మశాన వాటికకు తీసుకొచ్చారు. మృతుడి అన్న కుమారుడు పైలా రమణ (48) అంత్యక్రియలను పూర్తి చేశారు. అనంతరం శ్మశానంలోనే ఉన్న బోరు వద్ద కాళ్లు, చేతులు



రమణ మృతదేహం

కడుగుతుండగా, రమణ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే అతడిని సమీపంలో ఉన్న జీవీఎంసీ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. దీంతో బంధువులు, ఏకేసీ కాలనీ వాసులు విషాదంలో మునిగిపోయారు.

ఆస్పత్రి నుంచి రమణ మృతదేహాన్ని ఆటోలో ఏకేసీ కాలనీకి తరలించారు. అక్కడ సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు చేపట్టి తిరిగి దహన సంస్కారాల నిమిత్తం శ్మశానానికి తీసుకెళ్లారు. వివిధ ప్రాంతాల నుంచి సూర్యనారాయణను కడసారి చూసేందుకు వచ్చిన వారంతా శ్మశానంలో రమణ మృతి చెందాడని తెలుసుకుని విలపించారు.

ప్రేమోన్మాది కలకలం

(మొదటి పేజీ తరువాయి)

హరిసంతోష్ తట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నగరపాలెంలో రూప ఇంటికి వెళ్లాడు. ఆమె ఆ సమయంలో టీవీ చూస్తోంది. ఇంట్లో రూపతో పాటు పదో తరగతి చదువుతున్న ఆమె తమ్ముడు ఉపేంద్ర వున్నాడు. ఇంట్లో ప్రవేశించిన హరిసంతోష్ రెండు నిమిషాలపాటు రూపతో మాట్లాడాడు.

ఆ తరువాత ఒక్కసారిగా తన వెంట తీసుకువెళ్లిన బ్యాగ్‌లో నుంచి ఒక డబ్బాను తీసి కిరోసిన్‌ను ఆమెపై పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యాడు. అక్క మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా అవాక్కయిన ఉపేంద్ర ఆమెను రక్షించేందుకు యత్నించాడు. మంటల తీవ్రతకు ఇంట్లోని టీవీ ఒక్కసారిగా పేలడంతో పెద్దశబ్దం వచ్చింది. దీంతో సమీపంలోని వారంతా రూప వుంటున్న ఇంటికి వచ్చి చూసేసరికి మంటల్లో ఆమె కాలిపోతూ కనిపించింది. నీళ్లతో మంటలను ఆర్పి ఆస్పత్రికి తరలించే యత్నం చేస్తుండగానే రూప మృతిచెందింది. ఉపేంద్రను కేజీహెచ్‌కు తరలించారు. ఉపేంద్ర చికిత్సపొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. రూపకు నిప్పంటించి పరారైపోయిన హరిసంతోష్ తన ద్విచక్ర వాహనంతో విజయనగరం వెళ్లి అక్కడ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నగరవాసుల్లో తీవ్రకలకలం రేపింది.

మానసిక అపరిపక్వత వల్లే..

- డాక్టర్ ఎన్ఎన్ రాజు, మానసిక వైద్య నిపుణులు

ఏదైనా పనిచేస్తే దానివల్ల ఎదురయ్యే పరిణామాలు, దుష్పరిణామాల గురించి ఆలోచించే విచక్షణ, మానసిక పరిపక్వత లేనివాళ్లు ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడుతుంటారు. దీనిని వైద్యపరిభాషలో 'ఇంపల్స్ కంట్రోల్ డిజార్డర్'గా పిలుస్తారు. జన్యుపరమైన కారణాలు, పెరిగిన వాతావరణం వంటివి వారి ప్రవర్తనకు దోహదం చేస్తాయి. ఏదైనా ఒక ఆలోచన మెదడులో కలిగితే వెనకాముందు ఆలోచించకుండా క్షణాల్లో దానిని అమలు చేసేస్తుంటారు.

వేరొకరితో చర్చించే ఆలోచన కూడా చేయరు. సాధారణంగా 18 నుంచి 25 ఏళ్ల వయస్సు వారిలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

● చిరుజల్లు



నగరంలో శనివారం సాయంత్రం కురిసిన చిరుజల్లుతో వాతావరణం చల్లబడింది. దీంతో కార్యాలయాల నుంచి ఇంటికి బయలుదేరిన ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు కాస్త ఇబ్బందికి గురయ్యారు. ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం,

వైభవవేంకటేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు

మురళీనగర్ : నగర పరిధి 38వ వార్డు కప్పరాడలోని వైభవవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఆర్జిత సుప్రభాతసేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషస్వామి వారికి సుప్రభాతవేళలో తిరుపతిలో చేపట్టే విధంగా పూజలు నిర్వహించారు

అప్రమత్తత లేకుంటే ప్రాణాపాయం

'దండయాత్ర' చేస్తున్నా ఆగని దోమల వ్యాప్తి

పరిసరాల పరిశుభ్రతే కీలకం

అవగాహనతో జ్వరాలు దూరం

నేడు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం



దోమతో జరభద్రం

(కూర్మన్నపాలెం,)

చిన్న దోమే కదా..ఏముందిలే అని అశ్రద్ధ చేస్తే ప్రాణాలు హరించుకుపోతాయి. ఊరూ.. వాడా ఎక్కడికక్కడే జనావాల మధ్యలోనే ఉంటూ పెద్ద సమస్యను తెచ్చిపెడుతున్నాయి. వర్షాలు మొదలవడంతోపాటు దోమలు ముసురుకుంటాయి. ఇంటా బయటా అనే తేడా లేకుండా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్న దోమలు పెద్ద గుంపులుగా జనంపై దండ యాత్ర చేస్తూ ప్రాణాంతక మలేరియా, డెంగీ, చికున్‌గన్యా వంటి జ్వరాల వ్యాప్తికి కారణ భూతమవుతున్నాయి. పెద్ద వర్షాలు కురవకుండా చిన్నపాటి చినుకులు కురిస్తే పరిసరాల్లో నీటికుంటలు, మరుగు కాలువల్లో దోమలు పుట్టుకొచ్చి జనాన్ని పీల్చిపిప్పి చేస్తాయి. జిల్లాలో ప్రస్తుతం అడపాదడపా కురుస్తుండడం, దీనికితోడు దోమల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అంతంత మాత్రంగా ఉండడం వంటి అనేక కారణాలతో చిన్న దోమతో మానవాళికి పెద్ద సమస్యలు తప్పడంలేదు. నేడు 'ప్రపంచ దోమల నివారణ దినోత్సవం' సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం





మలేరియా

జూన్ ప్రారంభం నుంచి అక్టోబర్ వరకు మలేరియా వ్యాప్తి అధికంగా ఉంటుంది. ఆడ ఎనాఫిలస్ దోమ కుట్టడం వల్ల ఈ వ్యాధి ప్రబలుతుంది. 10 నుంచి 14 రోజుల వ్యవధిలో మలేరియా లక్షణాలు కన్పిస్తాయి.

లక్షణాలు

చలితో కూడిన జ్వరం తరచూ రావడం, తల తిరగడం, ఒళ్లు నొప్పులు అధికంగా ఉంటాయి. విపరీతంగా చెమట పడుతుంది. చాలా నీరసంగా ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రాలలో వైద్యుడిని సంప్రతించాలి.

జాగ్రత్తలు

నీటి తొట్టెలు, కుండీలు, ట్యాంకులను మూడు రోజులకు ఒకసారి శుభ్రం చేయాలి.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ సీసాలు, ఖాళీ టైర్లు, పాలిథిన్ కవర్లు, ఇంటి ఆవరణల్లో లేకుండా చేయాలి.

ఏటికేడు పెరుగుతున్న మలేరియా

జిల్లాలో ఏటా మలేరియా జ్వరాల వ్యాప్తి పెరుగుతూనే ఉన్నా ప్రభుత్వ లెక్కల్లో మాత్రం మలేరియా మరణాలు కానరావు. జిల్లాలో 44.3 లక్షల జనాభా ఉండగా 86 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 36 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్న ఏజెన్సీ 11 మండలాల్లో సుమారు 6.8 లక్షల గిరిజన ప్రాంతాలను దోమలతో సంక్రమించే వ్యాధులు ఎక్కువగా ఉండే ప్రాంతాలుగా గుర్తించారు. జీవీఎంసీ పరిధిలోని 14.34 లక్షల జనాభా నివాసముంటున్న ప్రాంతాలను దోమలు వ్యాప్తిచెందే ప్రాంతాలుగా గుర్తించి దోమలపై దండయాత్ర పేరుతో ప్రభత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నా దోమల నివారణ సాధ్యం కావడం లేదనే చెప్పాలి.



చికిన్ గున్యా

ఆల్ఫా వైరస్ ద్వారా చికిన్ గున్యా వ్యాపిస్తుంది. తీవ్రమైన జ్వరం, విపరీతమైన కీళ్ల నొప్పులు, రోగిని బాధిస్తాయి. ఈ నొప్పులు నెల నుంచి ఏడాది వరకు ఉంటాయి.

జాగ్రత్తలు

ఇంటి పరిసరాలలో, మురుగు కాలువల్లో గంబూషియా చేపలను వదలడం, కిరోసిన్ చల్లడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా చేయవచ్చు. నీరు, ఆహారం కలుషితమవకుండా చూసుకోవాలి.

ఈ ఏడాది జులై నెలాఖరు వరకు జిల్లా అధికారులు మొత్తం 3,63,826 మందికి మలేరియా పరీక్షలు నిర్వహించగా మొత్తం 3,255 మందికి వ్యాధి నిర్ధారణ జరిగింది. దీన్నిబట్టి.. జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో దోమల కారణంగా వ్యాప్తిచెందే మలేరియా ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

సంవత్సరం	సేకరించిన రక్తపూతలు	మలేరియా కేసులు
2016	4,05,968	3971
2017	3,63,826	3,255

డెంగీ..

దోమల వల్ల ప్రబలే ప్రమాదకర జ్వరాల్లో డెంగీ ఒకటి. ఏడిస్ దోమ (ఏడిస్ ఈజిప్టు లేదా ఏడిస్ ఆల్ బాపిక్టస్) ద్వారా డెంగీ వ్యాపిస్తుంది. డెంగీ మూడు రకాలు.. సాధారణ జ్వరం, హెమరేజిక్ జ్వరం, షాక్ సిండ్రోమ్.ఒకే రకమైన డెంగీ వైరస్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు జ్వరం వస్తే ఐదు నుంచి ఏడు రోజుల్లోగా నయమవుతుంది. ఒకటి కంటే ఎక్కువ రకాల డెంగీ వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తే డెంగీ హెమరేజిక్ జ్వరం వస్తుంది. దాని తీవ్రమైన స్థాయిని షాక్ సిండ్రోమ్ అంటారు. బ్రేక్ జోన్ ఫీవర్‌గా పేర్కొంటారు.

లక్షణాలు..

అధిక జ్వరం, ఆకలి లేకపోవటం, వాంతులు, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు. 3 రోజుల కంటే ఎక్కువగా జ్వరం వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

ఈ దోమ వృద్ధి చెందే ప్రాంతాలు

నీరు నిల్వ ఉండే ఇంటి పైకప్పు, ఇంటి పరిసరాల్లో మురికినీటి గుంటలు, ఇంట్లో ఉండే పూల కుండీలు, ఏసీ ట్రేలో ఉండే నీరు, బావుల్లోంచి నీరు తోడే బకెట్లు, నీరు వెళ్లే వాల్వులు, చెట్టు తొర్రలు, నీటిగొట్టాలు, రాలిన ఆకులు, మొక్కల మొదళ్ల,

చికిత్స ఇలా..

వ్యాధి లక్షణాలకు అనుగుణంగా వైద్యుడిని సంప్రతించి చికిత్స తీసుకోవాలి. దోమల నివారణకు నిటి నిల్వ ప్రాంతంలో గంబూషియా వంటి చిన్న చేపలను,పెంచాలి. ఫిస్టియా వంటి మొక్కలు ఈ దోమ పెరగడానికి దోహదపడతాయి. అందుకే ఆ మొక్కలను ఇంట్లో ఉంటే తీసివేయాలి.



అవగాహన కల్పిస్తున్నాం

పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలి. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాపించకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. గ్రామాల్లో, కాలనీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విద్యార్థులతో ర్యాలీలు, నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

ఆర్.జగదీశ్, కణితి పీహెచ్‌సీ వైద్యుడు



రెవెన్యూ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు వద్దు

ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): విశాఖ భూకుంభకోణం ఆరోపణలపై సిట్ చేపడుతున్న విచారణలో రెవెన్యూ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు పెట్టవద్దని, శాఖాపరమైన చర్యలు మాత్రమే తీసుకోవాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షులు, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. నివారం విశాఖ వచ్చిన ఆయన జిల్లా జేఏసీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సంఘ ప్రతినిధులతో కలిసి కలెక్టర్, జేసీ సృజనను వేర్వేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు జారీచేసిన పట్టాదారు పాసుపుస్తకాలు, సెటిల్‌మెంట్ ఆర్డర్స్, ఇనామ్ ఆర్డర్స్ వంటి వాటిలో ఏమైనా పొరపాట్లుంటే ఆయా రెవెన్యూ చట్టాల ప్రకారం అపీల్ చేసుకొనే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు పెట్టవద్దని, శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరామన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్, జేసీలకు వివరించగా సానుకూలంగా స్పందించారని వెంకటేశ్వర్లు తెలిపారు.

వెదురువానిపాలెంలో అర్హులకే పట్టాలు: ఆర్డీవో

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): వెదురువానిపాలెంలో అర్హులకే ఇళ్లపట్టాలు ఇచ్చామని, అందులో ఎటువంటి లోపాలు లేవని ఆర్డీవో వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. 'అనర్హులకు పట్టాభిషేకం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' శనివారం ప్రచురించిన కథనంపై ఆయన స్పందించారు. వెదురువానిపాలెం సర్వే నంబర్ 17/1, 17/3లలో ఎదురు అప్పలనరసమ్మ, ఎదురు సూర్యకాంతం, ఎదురు లక్ష్మిలకు 95.68 గజాల చొప్పున ప్రభుత్వ భూమికి పట్టాలు ఇచ్చామని పేర్కొన్నారు. వారు ముగ్గురికి తెలుపు రేషన్‌కార్డులు వున్నాయని, వారి ఆదాయం ఏడాదికి లక్ష రూపాయల లోపు వున్నందున పేదలుగా పరిగణించి అర్బన్ తహసీల్దార్ సిఫారసు మేరకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. అప్పలనరసమ్మ భర్త మాజీ సైనికుడు అయినందున, ఆయనకు గతంలో 0.05 సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించారన్నారు. పట్టాలు ఇవ్వక ముందు ఆ ముగ్గురు తాటాకుల ఇళ్లల్లో వుండేవారని, పట్టాలు పొందిన తరువాత ఇళ్లు నిర్మించుకుంటున్నారని వివరించారు. సమీపంలో మాజీ కార్పొరేటర్ వున్నారని, వారికి వీరికి మధ్య స్థలం వివాదాలు వున్నాయన్నారు. 12/7బిలో జిరాయితీ భూమి వుందని, దానిపై వారి మధ్య వివాదాలు నడుస్తున్నాయన్నారు. అన్ని వివరాలు పరిశీలించి పట్టాలు మంజూరు చేశామని, ఇలా మొత్తం 169 మంది దరఖాస్తు దారులను పట్టాలకు అప్రూవ్ చేశామన్నారు.

మొరాయించిన జీఎస్టీ పోర్టల్

ఆందోళన చెందుతున్న వ్యాపారులు

అప్రమత్తమైన కేంద్రం

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): జీఎస్టీపై తలలు పట్టుకుంటున్న వ్యాపారులకు కొత్త సమస్య ఎదురైంది. వ్యాపార లావాదేవీల వివరాలు అప్‌లోడ్ చేసే జీఎస్టీ పోర్టల్ శనివారం మొరాయించింది. ఉదయం నుంచి లక్షలాది మంది వ్యాపారులు రిటర్న్స్ దాఖలు చేయడానికి ప్రయత్నించడంతో పోర్టల్ జామ్ అయింది. జూలై నెల రిటర్న్స్‌ను ఈనెల 20లోగా దాఖలు చేయాల్సి వుంది. రిటర్న్స్ కోసం ఈనెల 14 నుంచి జీఎస్టీ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. వ్యాపారులు ఎక్కువ మంది చివరి రెండురోజుల్లోనే రిటర్న్స్ దాఖలు చేయడం అలవాటుగా వస్తోంది. వ్యాట్ అమలులో వున్నప్పుడు ప్రతి రాష్ట్రానికి ఒక వెబ్‌సైట్ వుండేది. దీంతో వ్యాపారులు ఇబ్బంది లేకుండా రిటర్న్స్ దాఖలు చేసేవారు. అయితే జూలై ఒకటి నుంచి జీఎస్టీ అమలులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఒకటే వెబ్‌సైట్ అందుబాటులోకి తెచ్చారు. జూలై నెల వ్యాపార లావాదేవీలపై మొత్తం వివరాలు, చెల్లించాల్సిన పన్ను వివరాలతో కూడిన రిటర్న్స్‌ను 20లోగా అప్‌లోడ్ చేయాలి. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది వ్యాపారులు పోర్టల్‌లో లాగిన్ కావడానికి ప్రయత్నించడంతో మొరాయించింది. రిటర్న్స్ దాఖలకు ఆదివారం రాత్రితో గడువు ముగియనున్న నేపథ్యంలో లక్షలాది మంది వ్యాపారులలో టెన్షన్ ఎక్కువైంది. పోర్టల్ జామ్ అయిన విషయాన్ని పన్నుల విభాగం అధికారులకు వ్యాపారులు నివేదించారు. వెంటనే జీఎస్టీ ప్రధాన కార్యాలయం ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దీనిపై ఇంకా సమాచారం రావాల్సి వుందని పన్నుల విభాగం విశాఖ జాయింట్ కమిషనర్ కె.నాగేంద్ర పేర్కొన్నారు.

25 వరకు గడువు..

జీఎస్టీ పోర్టల్ మొరాయించిన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. వ్యాపారుల ఆందోళనలను పరిగణనలో తీసుకున్న కేంద్రం, పన్ను చెల్లింపులు, రిటర్న్స్ దాఖలకు ఈనెల 25 వరకు గడువిచ్చింది. ఈ మేరకు శనివారం రాత్రి జీఎస్టీ ఉన్నతాధికారుల నుంచి రాష్ట్ర పన్నుల విభాగానికి సమాచారం అందింది.

మహిళలు ఉద్యోగ, ఉపాధిలో ముందంజ వేయాలి

కేంద్ర మంత్రి సుజనాచౌదరి



జగదాంబ సెంటర్: మహిళలు ఉద్యోగ ఉపాధి రంగాల్లో ముందంజ వేయాలని కేంద్ర మంత్రి సుజనాచౌదరి అన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సుజనా మాట్లాడుతూ చదువుకున్న యువతులు ఇంటికే పరిమితమవుతున్నారని అన్నారు. యువతులు ఉద్యోగాలు చేయాలని, పది మందికీ ఉపాధి ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. అలాగే విలేకరుల అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ నంద్యాల ఎన్నికల్లో డబ్బులు వెదజల్లుతున్నామనేది ప్రతిపక్షాల దుష్ప్రచారం అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ప్రచారాలు పట్టించు కోకూడదని అన్నారు. నిజాయితీగా గెలవడమే తమ లక్ష్యమన్నారు. మూడేళ్లలో పదమూడు జిల్లాలను ఎంతో అభివృద్ధి చేశామనారు.

భవనం సందర్శన

తెలుగుదేశం కార్యాలయం నూతన భవనాన్ని మంత్రి సుజనా శనివారం తొలిసారిగా సందర్శించారు. సీఎం చాంబర్, కాన్ఫెరెన్స్ హాల్, మంత్రుల కార్యాలయాలు, ఇతర గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఖాతాదారుల ఆదరణతోనే బ్యాంకు అభివృద్ధి

ది కనకమహాలక్ష్మిబ్యాంకు లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘునాథరావు



మాట్లాడుతున్న రఘునాథరావు

అక్కయ్యపాలెం, జగదాంబ సెంటర్: ఖాతాదారుల ఆదరణతోనే బ్యాంకు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరుచూరు రఘునాథరావు అన్నారు. నగరంలోని దసపల్లా హోటల్‌లో శనివారం జరిగిన బ్యాంకు మహాజన సభలో ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంకు అందిస్తున్న సేవలు, బ్యాంకుకు ఖాతాదారులు చేస్తున్న సహకారం కారణంగా అభివృద్ధి దిశలో బ్యాంకు ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. 2016-17 ఆడిట్ రిపోర్టు ప్రకారం ఎ గ్రేడ్ సాధించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు వ్యాపార విస్తరణ పరిధి పెంచేందుకు సభ్యుల నుంచి బైలా నంబర్-3 సవరణకు ఆమోదం పొందారు. సభ్యుల షేర్ల ధనానికి పద్నాలుగు శాతం డివిడెండ్‌ను సభ్యుల ఆమోదంతో చైర్మన్ ప్రకటించారు. బ్యాంకు స్థాపించిన 18 సంవత్సరాల్లో రూ.459 కోట్ల డిపాజిట్లు, రూ.315 కోట్ల రుణాల మంజూరు కలిగి సుమారు రూ.774 కోట్ల వ్యాపారంతో బ్యాంకు రూ.5 కోట్ల 35 లక్షల లాభాన్ని అర్జించిందని పేర్కొన్నారు. అనంతరం పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన సభ్యుల పిల్లలకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్‌చైర్మన్ కె.రాంబాబు, సీఈవో కె.శ్యామ్‌కిశోర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీల విజేత విశాఖ



విశాఖ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు

ఉక్కుటౌన్‌షిప్: నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ ట్రోఫీని విశాఖ జట్టు కైవసం చేసుకుంది. రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీల్లో శనివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. విశాఖపట్నం జట్టు తూర్పుగోదావరి జట్టుపై నిర్ణీత 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 184 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పు గోదావరి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసి ఓటమి పాలైంది. ముగింపు కార్యక్రమానికి సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేత జట్టుకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎం.ఎస్.కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాటం ఎస్ చంద్రరావు, దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మధుసూధన్ నాయక్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేష్, దువ్వాడ, గాజువాక క్రైం సీఐలు ఎన్.సాయి. పైడపునాయుడు, ఉక్కు క్రీడా విభాగం అధికారులు క్రాంతికుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times 207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
$\Rightarrow 1457.58-?=1294.25$
$\Rightarrow ?=1457.58-1294.25$
$=163.33$

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
$=105+60+28+29+57+109$
$=388$

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
$=29$

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
$=40.90\%\approx41\%$

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
$=(26+114)-(28+72)$
$=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
$=84+48+24+23+53+105$
$=337$
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
$=50.29\%$
$\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
$3\times2+5=11$
$11\times3-6=$ **27**
$27\times4+7=115$
$115\times5-8=567$
$567\times6+9=3411$

12. (4) The number series is as follows:
$326.34375\div1.5+1.5=219.0625$
$219.0625\div2.5+2.5=90.125$
$90.125\div3.5+3.5=29.25$
$29.25\div4.5+4.5=11$
$11\div5.5+5.5=$ **7.5**

13. (4) The number series is as follows:
$5\times4+3=23$
$7\times3+3=24$
$9\times2+3=$ **21**
$11\times1+3=14$


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఎ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఎ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 36
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఎ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఎ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

పార్కింగ్‌కు వుడా కసరత్తు

3 నెలల్లో కొరియన్ మోడల్ పార్కింగ్

మల్టీ లెవెల్ పార్కింగ్‌కు భారీ ప్రణాళికలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) వాహనాల పార్కింగ్ సదుపాయంపై దృష్టి సారించింది. విశాఖపట్నంలో పార్కింగ్ పెద్ద సమస్యగా పరిణమించిన నేపథ్యంలో వుడా దానిని ఓ బాధ్యతగా స్వీకరించింది. గతంలోను పార్కింగ్ కోసం ప్రత్యేకంగా భవనాలు నిర్మించాలని ప్రణాళికలు రూపొందించినా అవి పట్టాలు ఎక్కలేదు. కోన శశిధర్ వీసీగా వున్నపుడు రామ్‌నగర్‌లో ప్యాలెట్ పార్కింగ్‌కు డిజైన్లు రూపొందించారు. ఆయన బదిలీ తరువాత ఆ ప్రతిపాదన మూలకు చేరింది. సిరిపురం కూడలిలో చిల్డ్రన్ ఎరీనాను వుడా పునర్నిర్మాణం చేసింది. రెండు కార్యక్రమాలు ఒకేసారి నిర్వహించుకునే సౌకర్యం కల్పించినా, వాటిని చూడటానికి వచ్చేవారి వాహనాలకు పార్కింగ్‌కు అవసరమైనంత స్థలం కేటాయించలేదు. పక్కనే గురజాడ కళాక్షేత్రాన్ని ఆధునీకరిస్తున్నారు. సుమారుగా రెండు వేల మంది కూర్చొనేలా తీర్చిదిద్దుతున్నారు. అయితే ఇక్కడికి వచ్చేవారికి పార్కింగ్ సదుపాయం లేదు. అంటే అంతా రోడ్డుపైనే వాహనాలు పెట్టుకోవలసి వుంటుంది. అదే కూడలిలో వున్న హెచ్‌ఎస్‌బీసీ యాజమాన్యం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వుడా దగ్గర ఖాళీగా వున్న బోస్ కాంప్లెక్స్ స్థలాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న వుడా వీసీ బసంత్‌కుమార్, పక్కన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, కమిషనర్ హరినారాయణన్



కొరియన్ మోడల్ పార్కింగ్

నెలకు రూ.2.5 లక్షలకు అద్దెకు తీసుకుంది. ఒక్క సిరిపురం కూడలిలోనే వేలాది వాహనాలకు పార్కింగ్ సదుపాయం లేనందున వుడాకు కొత్తగా వచ్చిన వీసీ బసంత్ కుమార్ పరిష్కారం కోసం మార్గాలు అన్వేషించారు. వుడా ఎదురుగా ఖాళీగా వున్న స్థలం(వైభవ్‌కు ఇచ్చిం ది)లో మల్టీ లెవెల్ పార్కింగ్‌కు కేటాయిస్తే బాగుంటుందనే ఆలోచనతో బిడ్డర్లను ఆహ్వానిం చారు. ఆ స్థలంలో మల్టీ లెవెల్ పార్కింగ్‌తో పాటు కమర్షియల్ కాంప్లెక్స్ కూడా వుండేలా డిజైన్లు కావాలని కోరారు. కనీసం వేయి కార్లకు అందులో పార్కింగ్ సదుపాయం అవసరమని సూచించారు.

నాలుగు కంపెనీల ఆసక్తి

ఈ ఆహ్వానాన్ని అందిపుచ్చుకొని నాలుగు కంపెనీలు ముందుకు వచ్చాయి. వారంతా ఆ స్థలంలో పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్ డిజైన్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో శనివారం వుడా కార్యాలయానికి వచ్చారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్‌లతో కలిసి వీసీ బసంత్‌కుమార్ వాటిని పరిశీలించారు. అందులో ఒక్కరు కూడా వేయి కార్లకు సరిపడా డిజైన్ రూపొందించలేదు. కేవలం 200 నుంచి 300 కార్లకు సరిపడా డిజైన్లు తయారు చేశారు. పైగా హైడ్రాలిక్, మెకానికల్ విధానాలతో నడిచే డిజైన్లు ఇచ్చారు. ఒకసారి పెట్టుబడి పెడితే పదేళ్ల వరకు వెనక్కి చూడని విధంగా డిజైన్లు వుండాలని, తప్పనిసరిగా వేయి కార్లకు ప్రావిజన్ వుండాలని వీసీ బసంత్‌కుమార్ స్పష్టంచేశారు. వుడా ఉద్యోగ భవన్‌లో కూడా పార్కింగ్ సరిపోవడం లేదని, వైభవ్ స్థలంలో వాణిజ్య సముదాయం కడితే వారికి కూడా పార్కింగ్ ఇవ్వాల్సి వున్నందున తప్పనిసరిగా వేయి కార్లకు డిజైన్ కావాలని సూచించారు.

కొరియన్ మోడల్‌తో ప్రయోగం

తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు కొరియాలో హ్యాండ్ హుక్ విధానం అమల్లో వుందని ఓ సంస్థ వివరించడంతో ఆ ప్రయోగం ఇక్కడ చేయాలని ఐఏఎస్ అధికారుల బృందం వారికి సూచించింది. వుడా చిల్డ్రన్ ఎరీనాలో 80 కార్లకు ప్రస్తుతం పార్కింగ్ వున్నందున ఆ స్థలంలోను, గురజాడలో పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలో కొరియన్ మోడల్ పార్కింగ్ 3 నెలల్లో అందుబాటులోకి తేవాలని ఆ సంస్థకు ఆదేశించారు. ఒక్కోదాంట్లో కనీసం 150 నుంచి 200 కార్లు పట్టేలా చూడాలని సూచించారు. ఆ పార్కింగ్‌కు వుండే డిమాండ్‌ను బట్టి మల్టీ లెవెల్ పార్కింగ్‌పై ఓ అంచనాకు రావచ్చునని అభిప్రాయపడ్డారు. వెంటనే ఈ పనులు చేపట్టాలని ఆ సంస్థకు ఆదేశించారు.

24న మంత్రి లోకేశ్ రాక



■ 8 కొత్త ఐటీ కంపెనీల ప్రారంభం ■ 450 మందికి ఉపాధి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ నెల 24న విశాఖపట్నం వస్తున్నారు. సత్యం జంక్షన్‌లోని టెక్ మహీంద్రాలో కొత్తగా 8 ఐటీ కంపెనీలను ప్రారంభిస్తారు. వాటి ద్వారా 450మందికి ఉపాధి లభించనుంది. ఇవన్నీ సాఫ్ట్‌వేర్ కంపెనీలే కావడం విశేషం. టెక్ మహీంద్రా నుంచి రాష్ట్ర ఐటీ శాఖ కొంత స్థలాన్ని లీజుకు తీసుకుంది. అందులో ఎనిమిది సంస్థలకు రాయితీపై ప్లగ్ అండ్ ప్లే సౌకర్యంతో కార్యాలయాలను కేటాయించింది.. గతంలో సీతమ్మధారలోని వుడా షాపింగ్ కాంప్లెక్స్‌లోను ఇలాగే 8 ఐటీ కార్యాలయాలను ప్రారంభించారు. అదే విధంగా ఇక్కడ కొత్త కంపెనీలకు అవకాశం కల్పించారు. ఫిన్‌టెక్ వ్యాలీలో ఒక కంపెనీ కొత్తగా మార్కెట్‌లోకి తీసుకొచ్చే సాఫ్ట్‌వేర్ ప్రాడెక్ట్‌ను కూడా మంత్రి లోకేశ్ ఆ రోజు విడుదల చేస్తారు.

హెచ్‌ఎస్‌బీసీ ఎదురుగా మరో 3 కంపెనీలు

సిరిపురం జంక్షన్‌లో హెచ్‌ఎస్‌బీసీ ఎదురుగా వున్న సందులోని ఓ భవనాన్ని కూడా ఐటీ శాఖ అద్దెకు తీసుకుంది. అందులో మూడు కంపెనీలకు స్పేస్ కేటాయించారు. వాటిలో 125 మందికి ఉపాధి కల్పిస్తారు. అక్కడ ప్రస్తుతం ప్లగ్ అండ్ ప్లే పనులు జరుగుతున్నాయి. నెలాఖరుకు అవి కూడా ప్రారంభించే అవకాశం వుందని ఐటీ వర్గాల సమాచారం.

మంచి గాయని కావాలన్నదే లక్ష్యం

పాయకరావుపేట : జీవితంలో మంచి గాయనిగా పేరు సాధించాలన్నది తన ఆకాం క్షగా ప్రముఖ నేపథ్య గాయని గోపిక పూర్ణిమ తెలిపారు. పాయకరావుపేటలో శనివారం జరిగిన శ్రీప్రకాష్ విద్యా సంస్థల 41వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విలేకరులతో మాట్లాడారు. చిన్నప్పటి నుంచి పాటలంటే ఇష్టమన్నారు. ఇంట్లో అందరూ పాటలు పాడేవారు ఉండడం వలన తనకు అలవాటుగా మారిందన్నారు. ఇందుకు తన తండ్రి ప్రోత్సాహం ఎంతగానో ఉందని, తనకు సంగీతం నేర్పడం కోసమే హైదరాబాద్‌లో చదువు కుంటున్న తనను చెన్నైకి తీసు కువచ్చారని వివరించారు. 20 ఏళ్లుగా పాటలు పాడుతున్నానని, 'పాడుతా తీయగా' వేదికలో పాల్గొన్న తరువాత మంచి అవకాశాలు లభించాయని చెప్పారు.



ప్రముఖ గాయని గోపిక పూర్ణిమ

సిటీ డైరీ

- ఉదయం 8:30 గంటలకు జగదాంబ దరి సీఐటీయూ కార్యాలయంలో ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం
- ఉదయం తొమ్మిది గంటలకు సీతమ్మదారలో కృష్ణమందిరంలో జిల్లా స్థాయి యోగా పోటీలు
- ఉదయం పది గంటలకు వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో వ్యవసాయం, గ్రామీణ భారతంపై సదస్సు
- ఉదయం 11:30 గంటలకు హోటల్ దసపల్లాలో నాడీ వ్యవస్థపై వైద్యుల సదస్సు
- మధ్యాహ్నం మూడు గంటలకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో శ్రీరామ్ ప్రాపర్టీ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన
- మధ్యాహ్నం మూడు గంటలకు ఎంవీపీకాలనీ టీటీడీ కల్యాణమండపంలో ఉచిత వినికిడి లోపం నిర్ధారణ శిబిరం
- మధ్యాహ్నం మూడుగంటలకు ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదురుగా రిటైర్డు ఉద్యోగుల సమావేశం
- సాయంత్రం ఐదు గంటలకు జ్ఞానాపురం లారీ స్టాండ్ వద్ద పీఎం భార్గవ సంస్మరణ సభ
- సాయంత్రం ఆరు గంటలకు ప్రేమసమాజం ఆడిటోరియంలో సినీ పాటల విభావరి
- సాయంత్రం ఆరు గంటలకు రాజీవ్ స్మృతి భవన్‌లో హిందుస్థానీ సంగీత గాత్ర కచేరి
- సాయంత్రం ఆరు గంటలకు ఇస్కాన్ టెంపుల్‌లో కృష్ణలీలలు ఆధ్యాత్మిక ప్రసంగం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్



ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..



మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



రంగులు దిద్దండి



జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 24 నుంచి డిసెంబర్ 18 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 24 నుంచి డిసెంబర్ 18 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 24 నుంచి డిసెంబర్ 18 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 29 నుంచి డిసెంబర్ 1 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 2, 5, 19, 23, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబరు 20వ తేదీ ఉన్నాయి
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	29.3	26.0
విమానాశ్రయం	30.8	26.0

ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శనివారం ఉదయం 7.30 గంటలకు 93, ఎయిర్‌పోర్టులో 88, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 90, ఎయిర్‌పోర్టులో 79 శాతంగా నమోదైంది.

గుర్తింపు తెచ్చే ఏ పాత్ర అయినా రెడీ



విశాఖ ఎంతో ఇష్టం
తొలి తెలుగు సినిమా షూటింగ్‌కు ఇక్కడికే వచ్చా
మోడలింగ్‌లో రాణించి నటిగా మారా..
'ఆంధ్రజ్యోతి'తో సినీ నటి సురభి

నగరంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం వచ్చిన సినీ హీరోయిన్ సురభి 'ఆంధ్రజ్యోతి'తో కాసేపు ముచ్చటించారు. తన భావాలను పంచుకున్నారు. తన కెరీర్ గురించి వివరించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే..

- సీతమ్మధార

నాకు విశాఖ అంటే చాలా ఇష్టం. నా తొలి తెలుగు సినిమా షూటింగ్ సమయంలో ఇక్కడికే వచ్చా. ప్రస్తుతం రెండు తెలుగు సినిమాల్లో నటిస్తున్నా. ఇందులో మంచు విష్ణుతో చేసే ఓటర్ సినిమా ఒకటి. ఈ సినిమా షూటింగ్ పూర్తి కాబోతోంది. త్వరలో విడుదల కానుంది. రెండో సినిమా 357 కూడా త్వరలో విడుదల కాబోతుంది. తమిళంలో మూడు చిత్రాల్లో నటించబోతున్నా. ప్రస్తుతం అడాంగాది చిత్రం చేస్తున్నా. ఇది ఈ ఏడాదిలో విడుదల కాబోతోంది. డ్రీమ్ రోల్ అంటూ ఏదీ లేదు. నాకు నచ్చిన, గుర్తింపు తెచ్చే ఏ పాత్రనైనా చేస్తా. డ్రీమ్ రోల్ అని కాదుగానీ బాజీరావు మస్తాని వంటి పాత్ర చేయాలని ఉంది. పాటలు, పియానో వాయించడం అంటే చాలా ఇష్టం. నేను మొదట నటిని కావాలనుకున్నా. అయితే మోడలింగ్‌లో రాణించిన తరువాత నటిగా మారా. మంచి పాత్రలు చేయాలని భావిస్తున్నా.



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న జీవీఎంసీ కమిషనర్



ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న విద్యార్థులు

ఉత్సాహంగా ఫొటో వాక్



క్లిక్‌మనిపిస్తున్న కలెక్టర్

బీచ్ రోడ్డు : జర్నలిజంలో ఫొటోగ్రఫీకి ఓ ప్రత్యేక స్థానం ఉందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకుని వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్కేబీచ్ కాళీమాత గుడి నుంచి కురుసుర సబ్‌మెరైన్ వరకు ఫొటో వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాటల్లో చెప్పలేని భావాన్ని, అర్థాన్ని ఒక ఫొటో ద్వారా ప్రపంచానికి చాటి చెప్పేవారే ఫొటోగ్రాఫర్స్ అని, ముఖ్యంగా విపత్తుల సమయంలో తీసే ఫొటోలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఫొటోగ్రాఫర్ వద్ద కెమెరా తీసుకుని తాను పాల్గొనే వివిధ కార్యక్రమాల్లో ఫొటోగ్రాఫర్లు ఎలా ఫొటోలు తీస్తారో చేసి చూపారు. ఈ కార్యక్రమం వైజాగ్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ఎస్.మూర్తి, కార్యదర్శ గండి తిరుపతిరావు, కోశాధికారి టీ.రాజా, కార్యవర్గ సభ్యులు విజయ్, వాసు, నాయుడు, దీపక్, వేణు, రామకృష్ణ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రపంచ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకుని ఆర్కేబీచ్‌లోని విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ శనివారం ఉదయం ప్రారంభించారు. వైజాగ్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏటా ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏటా ఒకే చోట కాకుండా వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సంఘం అధ్యక్షుడు పి.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో 500కు పైగా ఫొటోలను ప్రదర్శించామని, ఇది ఆదివారం కూడా ఉంటుందని తెలిపారు. పలు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్‌చార్జి పాత్రుడు, నగరంలోని ఫొటోగ్రాఫర్స్, ఫొటో జర్నలిస్ట్‌లు పాల్గొన్నారు.

శ్రీప్రకాష్‌లో ఫొటో ఎగ్జిబిషన్



ఫొటో ఎగ్జిబిషన్‌లో సురేష్‌శర్మ తదితరులు

డాబాగార్డెన్స్, ఆగస్టు 19: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో శనివారం ఛాయాచిత్ర ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో శ్రీప్రకాష్ విద్యార్థులు తీసిన ఫొటోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఆర్మీ కెప్టెన్ (రిటైర్డ్) సురేష్‌శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా కూడా విజ్ఞానం సంపాదించాలన్నారు. విద్యార్థులకు ఫొటోగ్రఫీలో మెళకువలను నేర్పారు. విద్యార్థులను జూనియర్, సీనియర్ కేటగిరీలుగా విభజించి వివిధ అంశాలపై పోటీ పెట్టినట్లు పాఠశాల డైరెక్టర్ వాసు ప్రకాష్ తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులతో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రఫీ కౌన్సిల్ సభ్యుడు బి.కె.అగర్వాల్, సి.వి.సుబ్రహ్మణ్యం, ప్రభల్ మహంతి పాల్గొన్నారు.



జూలో 12 మొసలి పిల్లలు జననం

ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో గుడ్లు పగులగొట్టుకుని బురద నీటి మొసలి పిల్లలు బయటకు వస్తున్నాయి. శనివారం 12 పిల్లలు గుడ్లు నుంచి బయటకు వచ్చాయి. ఇందులో ఒకటి మృతి చెందింది. రెండు పిల్లలు నీటి మడుగులోకి వెళ్లిపోయాయి. ఈ పిల్లలకు కీమా ఆహారం అందిస్తున్నారు. మూడు బురద నీటి మొసళ్లు మొత్తం నూట పదికి పైగా గుడ్లు పెట్టిన విషయం తెలిసిందే.

- ఆరిలోవ

భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలి

జలవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హుకుంసింగ్

విశాఖపట్నం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): నీటిని వాణిజ్యం చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జించే బహుళజాతి కంపెనీలను నియంత్రించి, భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలని జల వనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హుకుంసింగ్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం విశాఖ నగరానికి వచ్చిన జల వనరుల పార్లమెంటరీ కమిటీ సభ్యులు నోవాటెల్ హోటల్‌లో తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు పనులు, ప్రగతి, భూగర్భ, ఉపరితల జలవనరుల నిర్వహణ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ హుకుంసింగ్ మాట్లాడుతూ అత్యంత శక్తవంతమైన నాయకుడు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో పరిపాలన స్ఫూర్తిదాయకంగా సాగుతోందన్నారు. బహుళజాతి కంపెనీలకు కళ్లెం వేయడం, భూగర్భ జలాల దోపిడీలను అరికట్టడం అవసరమన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషన్‌కుమార్ మాట్లాడుతూ జల వనరుల నిర్వహణకు అమలు చేస్తున్న వివాదాలను, తీసుకుంటున్న చర్యలను కమిటీకి వివరించారు. కమిటీ సభ్యులు ఎం.మరళీమోహన్, పి.అపురూప, వి.సత్యభావ, హర్షవర్దన్, సర్దార్ బల్విందర్ తదితరులు హాజరయ్యారు. జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న హుకుంసింగ్

టీడీపీ పెద్దలకు ధన్యవాదాలు

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

విశాఖపట్నం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తున్న తొమ్మిది వార్డుల్లో రెబెల్స్‌గా నిలిచిన టీడీపీ అభ్యర్థులను విత్‌డ్రా చేయిస్తామని హోం శాఖ మంత్రి చినరాజప్ప హామీ ఇచ్చారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శనివారం తెలిపారు. మిత్రపక్షంగా వుంటూ అవగాహనతో పోటీ చేస్తున్నందున ఒక పార్టీ అభ్యర్థులకు మరో పార్టీ వారు సహకరించాలని తాము కోరిన మేరకు చినరాజప్ప ఆదివారం నాటికి ఆయా వార్డుల్లో రెబల్స్ అందరినీ విరమింపజేయిస్తామ ని చెప్పారని విష్ణు వివరించారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కారానికి చొరవ చూపినందుకు చినరాజప్పకు, తెలుగుదేశం పార్టీ అధిష్ఠానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● చెత్తకుప్పలు తొలగించారు



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జీవీఎంసీ 17వ వార్డుపరిధి చినవాల్తేరు జంక్షన్ పెట్రోలు బంక్ వెనుక పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో ఉన్న చెత్త కుప్పలను జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ సిబ్బంది శనివారం తొలగించారు. చెత్తను వెంటనే డంపింగ్ యార్డుకు తరలించారు. నెలల తరబడి ఇలా ఉండటం వల్ల స్థానికులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని క్లిక్..పోస్ట్ శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో జీవీఎంసీ అధికారులు స్పందించారు. వెంటనే చెత్తను తొలగించి ఆప్రాంతంలో బ్లీచింగ్, సున్నం చల్లారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతికి, వెంటనే స్పందించిన జీవీఎంసీ అధికారులకు ధన్యవాదాలు

- ఆర్‌వీ రమణ, సీబీఐ డౌన్

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



మొక్కలకు నీళ్లు పోస్తున్న డీఆర్ఎం మధుర్

విశాఖపట్నం: మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని డీఆర్ఎం ముకుల్ శరణ్ మధుర్ అన్నారు. తూర్పుకోస్తారైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా శనివారం పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. వాల్తేరు డివిజన్ పరిధిలోని విజయనగరం, రాయగడ రైల్వే స్టేషన్లలతోపాటు విశాఖ రైల్వే స్టేషన్‌లో పలు కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా ఈస్ట్ పాయింట్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమానికి డీఆర్ఎం ముకుల్ శరణ్ మధుర్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయన్నారు. భావి తరాలకు మొక్కలు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై వుందని పేర్కొన్నారు. పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత వుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ డేవిడ్ రఫీ, సీనియర్ డీపీవో డాక్టర్ సక్కీర్ హుస్సేన్, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ కిషోర్‌కుమార్, డీసీఎం కో ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

వినాయక ప్రతిమల పంపిణీ



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న కృష్ణారెడ్డి

పెదవాల్తేరు : కాలుష్యాన్ని తరిమికొడదాం అంటూ స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఎంవిపీ కాలనీ సెక్టార్-6 వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఉదయం 1000 గణేశుని మట్టి విగ్రహాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలకు పూజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.చంద్రశేఖర్, కర్రి.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న వర్సిటీ వీసీ

వెంకోజీపాలెం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. హిందీ విభాగం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. సాయంత్రం గ్రంథాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఉదయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహనరావు సోషల్ వర్క్ విభాగంలో మొక్కలు నాటారు. విద్యార్థుల భాగస్వామ్యంతో ఉదయం నుంచి ప్రతీ విభాగంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

విశాలాక్షినగర్: శనిత్రయోదశి సందర్భంగా జోడుగుళ్లపాలెం యోగిప్రభాకర్‌జీ ఆశ్రమంలోని శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు.శివలింగానికి తైలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఫొటో ప్రదర్శన ప్రారంభం



ప్రదర్శనను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్

వెంకోజీపాలెం: ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా విశాఖ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏయూలోని డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో శనివారం ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఉచితంగా కంటి వైద్య పరీక్షలు జరిగాయి. వింతైన చిత్రాలు, ఆకర్షణీయమైన ఫొటోలను ఈ ప్రదర్శనలో ఉంచారు. సాయంత్రం అసోసియేషన్ సభ్యులకు ఎడ్యుకేషన్ అవార్డులు, క్రీడా అవార్డులు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన జరిగింది. సుమారు 700 మంది సభ్యులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.లోకేష్ కుమార్, అధ్యక్షులు ఎన్.కేశవరావు పాల్గొన్నారు.

షెడ్డు తొలగింపు

ఆరిలోవ: మాజీ కార్పొరేటర్ ఇమ్మి సన్యాసిరావు తోటగరవులోని తన వైన్ షాపు మందు ఓ షెడ్డు వేశారు. ఈ స్థలం జీవీఎంసీకి చెందినది. దీనిపై ఫిర్యాదు రావడంతో జీవీఎంసీ అధికారులు శనివారం షెడ్డును పాక్షికంగా తొలగించారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షమే : ద్రోణంరాజు



రేకులు పంపిణీ చేస్తున్న ద్రోణంరాజు శ్రీనివాస్

ఆరిలోవ: పేదవారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ శాసన సభ్యులు ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు ఒకటో వార్డులోని కేంద్రకారాగారం సమీపంలోని రామకృష్ణా పురంలో హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇల్లు కోల్పోయిన వారికి టీ. సుబ్బిరామిరెడ్డి సేవా పీఠం సమకూర్చిన రేకులను శనివారం ఉదయం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ టీఎస్సార్ సేవా పీఠం ఆధ్వర్యంలో సుమారు 27 వేల రేకులు పంపిణీ చేశామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇల్లు కోల్పోయిన 122 మందిని మంగరాజు నాయకత్వంలో సర్వే చేయించి గుర్తించామన్నారు. ఒక్కొక్కరికీ నాలుగు చిన్న రేకులు, నాలుగు పెద్ద రేకులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ నేత మంగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుబ్బిరామిరెడ్డి సేవాపీఠం కార్యదర్శి భాషా, తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి గుత్తుల శ్రీనివాస్. మరో ఇన్‌చార్జి జగుపిల్లి అప్పలరాజు, ఆరువార్డులకు సంబంధించిన బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు ఎస్ అప్పలనాయడు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలపై వైర్లు తొలగింపు



వైర్లను తొలగిస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విశాలాక్షినగర్: జోడుగుళ్లపాలెం, విశాలాక్షినగర్ తదితర ప్రాంతాలలోని విద్యుత్ స్తంభాలపై ఉన్న ఇతర వైర్లు పిచ్చుకగూళ్లను తలపిస్తున్నాయంటూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ఏపిఈపిడిసిఎల్ సాగర్‌నగర్ శాఖ స్పందించింది. స్థానిక ఏఈ శైలజ తన సిబ్బందితో పై ప్రాంతాలలో పర్యటించి విద్యుత్ స్తంబాలకు ఉన్న కేబుల్, ఇంటర్‌నెట్ వైర్లును తొలగించారు. దీంతో విద్యుత్ స్తంబాలపై క్లియరెన్స్ ఏర్పడింది. సుమారు 50 స్తంభాలకు ఉన్న వైర్లను తొలగించారు.

9వ వార్డులో దోమలపై దండయాత్ర ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ నల్లనయ్య

వెంకోజీపాలెం: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య సూచించారు. స్థానిక 9వ వార్డులో శనివారం నిర్వహించిన దోమలపై దండయాత్ర ర్యాలీని పి.నల్లనయ్య ప్రారంభించారు. డాక్టర్స్ కాలనీ, సింహాద్రిపురం, హెచ్‌బీకాలనీ ప్రాంతాలలో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నల్లనయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజు డ్రైడేను పాటించాలని చెప్పారు. నీటి నిల్వలను ఉంచడం వల్ల లార్వా ఉత్పత్తి అయి దోమలు ప్రబలకుండా జాగ్రతలు వహించాలని సూచించారు. అవసరమైన వారు దోమ తెరలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో లక్ష్మీ తులసి, ఎస్ఎస్ చిరంజీవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్, మేస్త్రి సూర్యనారాయణ, శుభ్రం సూపర్‌వైజర్ నమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్ల ఢీ

ఆరిలోవ: పెదగదిలి సమీపంలోని బీఆర్టీఎస్ రహదారిలో శనివారం రెండు కార్లు ఢీ కొన్నాయి. సింహాచలం నుంచి విజయనగరం వెళుతున్న ఓ కారు, అదే మార్గంలో నగరం వైపు వెళుతున్న మరో కారును వెనక నుంచి ఢీకొంది. కుక్క అడ్డురావడంతో ముందు ఉన్న కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక ఉన్న కారు ముందు ఉన్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ గాయాలు కాలేదు.



● గోతులమయంగా ప్రధాన రహదారి

జీవీఎంసీ 23వ వార్డు పరిధి కాకరవీధి నుంచి ఏవీఎన్ కళాశాల డౌన్ వరకు ఉన్న ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. రోడ్డులో పెద్ద పెద్ద గోతులు పడ్డాయి, రాళ్లు తేలాయి. రోడ్డుకు ఇరువైపులా అంచులు కొట్టుకుపోయాయి. రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనచోదకులు ఎక్కువగా రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డును సకాలంలో నిర్వహించకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకొని రోడ్డును ఆధునికీకరించాలని కోరుతున్నాం.

- శ్రీను, కాకరవీధి

పెరిగిన టమాటా, తగ్గిన మునగకాడల ధర

ఈ వారం మార్కెట్ సమీక్ష

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్‌లోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో ఈ వారం విక్రయించిన కూరగాయల్లో టమాటా ధర పెరిగింది. మునగకాడల ధర తగ్గింది. బంగాళదుంపల ధర స్వల్పంగా తగ్గింది. ఉల్లి ధర స్థిరంగా ఉంది. ఇతర కూరగాయల ధరల్లో స్వల్ప తేడాలు చోటు చేసుకున్నాయి. బెంగళూరు నుంచి ప్రస్తుతం టమాటా దిగుమతి అవుతున్నది. గత కొద్ది రోజులుగా ఆయా ప్రాంతాల్లో ఈ సరుకు ధర అధికంగా ఉంది. ఈ ప్రభావం పరోక్షంగా జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌పై పడింది. శనివారం కేవలం 30 టన్నుల సరుకు మాత్రమే దిగుమతి అయింది. వాస్తవానికి వంద టన్నుల టమాటా అవసరం. అందుకు భిన్నంగా 30 టన్నులు మాత్రమే దిగుమతి కావడంతో ఉన్న సరుకు డిమాండ్ పెరిగింది. 25 కిలోల టమాటా పెట్టె ధర రూ.1100గా పలికింది. సికింద్రాబాద్‌తో పాటు విజయవాడ తదితర ప్రాంతాల్లో మునగకాడల పంటలు జోరందుకున్నాయి.





దీంతో ఆయా రైతులు కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు సరుకును పుష్కలంగా తరలించారు. దీనిలో భాగంగా శనివారం సుమారు పది టన్నుల వరకు మునగకాడలు బస్తాలతో తరలించారు. దీంతో పది కిలోల ధర రూ.250 దాటలేదు. అంతకు ముందు ఇదే సరుకు రూ.400 వరకు పలికింది. కోల్‌కతా నుంచి బంగాళదుంపలు దిగుమతి పెరిగింది. దీంతో 50 బస్తాల ధర రూ.350గా పలికింది. అంతకుముందు రూ.420గా ఉంది. ఉల్లి ధర యథావిధిగా పది కిలోల ధర రూ.280గా ఉంది.



ఇతర కూరగాయల ధరలిలా..

పది కిలోల కాలీఫ్లవర్ రూ.200, క్యాబేజీ రూ.100, చేమ రూ.220, కంద రూ.180, క్యారెట్ రూ.180, బీట్‌రూట్ రూ.200, దొండ రూ.200, బెండకాయలు రూ.180, బీన్స్ రూ.350, బరబాటీ రూ.150, వంకాయలు రూ.250, బీర రూ.150, పొటల్స్ రూ.350, కాకర రూ.150, ఆగాకర రూ.300, దోస రూ.150, క్యాప్సికం రూ.350, ఆనపకాయలు 70 రూపాయలుగా పలికాయి.



సమావేశంలో మాట్లాడుతున్న విల్లూరి చక్రవర్తి

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి'

అల్లిపురం: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ అర్బన్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ విల్లూరి చక్రవర్తి సూచించారు. శనివారం 28వ వార్డు గోవిందరోడ్డులో నిర్వహించిన డ్వాక్రా మహిళా సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులు తెల్ల రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సూచనల మేరకు ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంవీవీఎస్ మూర్తి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు విల్లూరి తిరుమలదేవి, కె.రవి, ఎం.ఎల్మాజీ, ఎస్.మాధవి, కొండమ్మ, పైడితల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర వైద్య కళాశాలలో శనివారం వనం- మనం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 40 మొక్కలు నాటినట్టు ప్రిన్సిపాల్ పీవీ సుధాకర్ తెలిపారు. - మహారాణిపేట

3న సేవా కార్యక్రమాలు

జ్ఞానాపురం: వచ్చే నెల 3న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఏవీఎన్ కళాశాల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నిర్ణయించారు. శనివారం ఏవీఎన్ కళాశాల ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 3న సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షుడు జగదీశ్వరరావు తెలిపారు. వేణుగోపాలరావు, గుండు అప్పలరాజు పాల్గొన్నారు.



కనకమహాలక్ష్మికి పూజలు

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ మండపంలో సామూహిక శ్రావణలక్ష్మి కుంకుమ పూజలు చేశారు.



మాట్లాడుతున్న హాజీమ్ ఆలీ

'ప్రభుత్వ శాఖల్లో ముస్లింలను నియమించాలి'

జగదాంబ సెంటర్: ముస్లింలకు సంబంధించిన ప్రభుత్వ శాఖల్లో ముస్లింలనే నియమించాలని వైసీపీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి హాజీమ్ ఆలీ డిమాండ్ చేశారు. జగదాంబ సెంటర్ పరిధి ఎల్లమ్మతోటలోని వైసీపీ కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ మూడేళ్ల పాలనలో ముస్లింల అభ్యున్నతికి ఏం చేసిందో చెప్పాలన్నారు. ముస్లింలకు మేలు చేసే వారికే తాము అండగా నిలుస్తామన్నారు. పార్టీ నేతలు శిరీషా, వైదా నారాయణరావు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఆక్సిజన్ థియేటర్ నుంచి పొగలు

- భయంతో పరుగులు తీసిన రోగులు
- సకాలంలో కనెక్షన్లు తీయడంతో తప్పిన ప్రమాదం

విశాఖపట్నం: పెదవాల్తేరులోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆస్పత్రిలో శనివారం ఆక్సిజన్ థియేటర్ నుంచి పొగలు రావడం తీవ్ర కలకలానికి కారణమైంది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ప్రమాదం ఊహించిన రోగులు, ఓపీకి వచ్చిన వారు పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి శివరామకృష్ణ ఆక్సిజన్ ఓపెన్ చేశారు. వెంటనే సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ నుంచి భారీగా పొగలు వచ్చాయి. వెంటనే ఆయన థియేటర్ ఇన్‌చార్జి వి.వి.రమేష్‌కు చెప్పడంతో హుటాహుటిన వచ్చి ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. థియేటర్‌లో ఉన్న ఎనిమిది ఫుల్ సిలిండర్లతో అనుసంధానమై ఉన్న కనెక్షన్లు తీసివేయడంతో పొగలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.రఘునాథ్‌బాబు మాట్లాడుతూ ఆక్సిజన్ థియేటర్‌లోకి ఎక్కువగా ఉడతలు వస్తాయని, సిస్టమ్‌లోకి వెళ్లి ఆకులు, కాటన్ పెట్టేస్తుంటాయని చెప్పారు. ఇలా జరిగినప్పుడు ఆక్సిజన్ విడుదల చేస్తే ఎక్కువ ఒత్తిడితో వచ్చిన ఆక్సిజన్‌కు ఆకులు, కాటన్ మాడిపోయి పొగలు రావడం సహజమన్నారు. డాక్టర్ వి.వి.రమేష్, శివరామకృష్ణలు సకాలంలో కనెక్షన్ తీసివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. డాక్టర్ రమేష్, శివరామకృష్ణలు మాట్లాడుతూ సిలిండర్లకు ఉన్న కనెక్షన్లు సకాలంలో తీయగలగడంతో ప్రమాదం తప్పిందన్నారు.



థియేటర్‌లోని ఆక్సిజన్ సిలిండర్లు



సంఘటన స్థలిని పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

డిటెన్షన్ విధానంతో బాలల విద్యాహక్కుకు విఘాతం

- విద్యాహక్కు చట్ట రాష్ట్ర కమిషనర్ ప్రకాశరావు

సీతంపేట : బాలల హక్కులను భంగం కలిగించే విధంగా ప్రభుత్వ డిటెన్షన్ విధానం ఉందని, దీనివల్ల డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ద్వారకానగర్‌లోని బా-బాపుభవన్‌లో విశాఖ బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి అధ్యక్షతన 'డిటెన్షన్ విధానం వలన కలిగే నష్టాలు' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వక్త, విద్యా హక్కు చట్టం రాష్ట్ర కన్వీనర్ నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ప్రభుత్వంవిద్యాహక్కు చట్టం (2009)లో పలు సవరణలు చేస్తూ డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెడుతూ పలు సంస్కరణలు చేపడుతున్న నేపథ్యంలో డిటెన్షన్ విధానం అమలు చేయడం వల్ల ముఖ్యంగా పేద, బడుగు వర్గాల బాలబాలికలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 3, 4 ప్రకారం ఉచిత విద్య అందించాల్సి బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నందున డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ఆలోచన తగదన్నారు.



విద్యాహక్కు చట్టంపై రూపొందించిన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రకాశరావు తదితరులు

ఈ కార్యక్రమంలో పాల్గొన స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా పలు తీర్మానాలను రూపొందించారు. డిటెన్షన్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేసి విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకమైన ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం విద్యా హక్కు చట్టంపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, నాగేశ్వరరావు, ఎంవీ సత్యకుమారి, ఎస్.గుప్తా, జి.శంకరరావు, కన్నం వెంకటరమణారావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటుపై నిరసన

- పోలీసుల బందోబస్తు మధ్య అమ్మకాలు


మద్యం దుకాణం వద్ద పోలీసు బందోబస్తు

తాటిచెట్లపాలెం : జాతీయరహదారి కంచరపాలెం సీసీ రోడ్డులో శనివారం మద్యం దుకాణ ఏర్పాటును స్థానికులు అడ్డుకోవడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీపీఎం నాయకులు సింహాచలంతో పాటు కొంతమంది మహిళలు మద్యం దుకాణానికి వెళ్లే మార్గం బైఠాయించడంతో పోలీసులు వారిని తొలగించే యత్నంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. విధి నిర్వహణలో వున్న కానిస్టేబుల్ ఎండీసుభాన్‌పై దౌర్జన్యం చేశారంటూ సింహాచలం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని మహిళలు గత యాభై రోజులుగా పోరాటం చేశారు. అయినప్పటికీ శనివారం దుకాణం ప్రారంభించడంతో నిరసనకారులు ఆందోళనకు గురయ్యారు. అయితే పోలీసు బందోబస్తు మధ్య మద్యం దుకాణదారులు అమ్మకాలను సాగించారు. ఆ సమయంలో నిరసనకారులు శాంతియుతంగా నిరసన చేపట్టారు.

అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఆటల పోటీలు


విజేతలకు బహుమతులను అందజేస్తున్న సంస్థ సభ్యులు

కంచరపాలెం : జీవీఎంసీ ఆర్పీపేట ఉన్నత పాఠశాలలో శనివారం అక్షయపాత్ర ఫౌండేషన్, సిరిపురం హెచ్‌ఎస్‌బీసీ కాల్ సెంటర్ ఉద్యోగులు సంయుక్తంగా విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. హెచ్‌ఎస్‌బీసీ విశాఖ కేంద్ర అధిపతి సతీష్‌చంద్ర పోటీలను ప్రారంభించారు. పరుగు, కబడ్డీ, ఖో-ఖో తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ విశాఖ అధ్యక్షులు భక్తదాస మాట్లాడుతూ హెచ్‌ఎస్‌బీసీ ఉద్యోగులు అక్షయపాత్ర ఫౌండేషన్‌తో కలిసి సేవాకార్యక్రమాల్లో పాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాపేటి శ్రీనివాసరావుతో పాటు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

దోమలపై దండయాత్ర అవగాహన ర్యాలీలు



సీతమ్మధార : ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

సీతమ్మధార : దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నిల్వలను వారానికి ఒకసారి ఖాళీ చేయాలని కోరుతూ ఎన్ఎంసీహెచ్ విద్యార్థులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నీటి నిల్వల వల్ల దోమల వ్యాప్తి చెంది వ్యాధులకు కారణమవుతాయని పేర్కొంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంప్రసాద్, ఉపాధ్యాయులు, జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సీతంపేట : రామాటాకీస్ వద్ద గల తులసిపేటలో శనివారం మలేరియా సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో మలేరియా కేసులు నమోదు కావడంతో తక్షణమే నివారణ చర్యలు తీసుకున్నారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో నీటి కుండీలను ఖాళీ చేయించి శుభ్రం చేయించారు.

కంచరపాలెం : నగర పరిధి 36వ వార్డులోని దుర్గానగర్, గోకుల్‌నగర్‌లో వార్డు శానిటరీ సిబ్బంది శనివారం దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే పారిశుధ్య సిబ్బందికి చెత్తను అందజేసి సహకరించాలని కోరారు. దోమలు పెరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కంచరపాలెంలో పరిసరాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్సిజన్ థియేటర్ నుంచి పొగలు

- ఈఎన్‌టీ ఆసుపత్రిలో కలకలం
- భయంతో పరుగులు తీసిన రోగులు
- సకాలంలో కనెక్షన్లు తీయడంతో తప్పిన ప్రమాదం


సంఘటనా స్థలిని సందర్శిస్తున్న సూపరింటెండెంట్, ఇతర వైద్యులు

విశాఖపట్నం : పెదవాల్తేరులోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆసుపత్రిలో శనివారం ఆక్సిజన్ రూం నుంచి పొగలు రావడం తీవ్ర కలకలానికి కారణమైంది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ప్రమాదం ఊహించిన రోగులు, ఓపీకి వచ్చిన వారు పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి శివరామకృష్ణ ఆక్సిజన్ ఓపెన్ చేశారు. వెంటనే సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ నుంచి భారీగా పొగలు వచ్చాయి. వెంటనే ఆయన థియేటర్ ఇన్‌చార్జి వి.వి.రమేష్‌కు చెప్పడంతో హుటాహుటిన వచ్చి ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. థియేటర్‌లో ఉన్న ఎనిమిది ఫుల్ సిలెండర్లతో అనుసంధానమై ఉన్న కనెక్షన్లు తీసివేయడంతో పొగలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.రఘునాథ్‌బాబు మాట్లాడుతూ ఆక్సిజన్ థియేటర్‌లోకి ఎక్కువగా ఉడుతలు వస్తాయని, సిస్టమ్‌లోకి వెళ్లి ఆకులు, కాటన్ పెట్టేస్తుంటాయని చెప్పారు. ఇలా జరిగినప్పుడు ఆక్సిజన్ విడుదల చేస్తే ఎక్కువ ఒత్తిడితో వచ్చిన ఆక్సిజన్‌కు ఆకులు, కాటన్ మాడిపోయి పొగలు రావడం సహజమన్నారు. డాక్టర్ వి.వి.రమేష్, శివరామకృష్ణలు సకాలంలో కనెక్షన్ తీసివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. డాక్టర్ రమేష్, శివరామకృష్ణలు మాట్లాడుతూ సిలెండర్లకు ఉన్న కనెక్షన్లు సకాలంలో తీయగలగడంతో ప్రమాదం తప్పిందన్నారు.



పిల్లలకు వ్యాక్సిన్లు వేయించేందుకు క్యూ కట్టిన తల్లిదండ్రులు

ఎమ్మార్ వ్యాక్సిన్ల కోసం బారులు

అక్కయ్యపాలెం : మీజల్స్, రుబేల్లా వ్యాక్సిన్లను పిల్లలకు వేయించేందుకు తల్లిదండ్రులు ఎన్జీజీవోస్ కాలనీలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో శనివారం బారులు తీరారు. తట్టు, మశూచి సంక్రమించకుండా ఉండేందుకు ఈ ఎమ్మార్ వ్యాక్సిన్లు పిల్లలకు వేయిస్తున్నారు. తొమ్మిది నెలల నుంచి పద్నాలుగేళ్ల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్లు వేయించాలని వైద్యులు చెప్పడంతో చిన్నపిల్లలను వివిధ ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు తీసుకొచ్చి ఆరోగ్యం కేంద్రం వద్దకు ఉదయం నుంచే వచ్చి క్యూ కట్టారు. వీరి వివరాలను కంప్యూటర్‌లో సిబ్బంది నమోదు చేసి వ్యాక్సిన్లు వేశారు. ప్రతి ఆదివారం ఆరోగ్య కేంద్రానికి సెలవు అనుకొని శనివారం అధిక సంఖ్యలో తరలి రావడంతో కేంద్రం కిక్కిరిసింది. కాగా, ఆదివారం కూడా ఆరోగ్య కేంద్రం తెరుస్తున్నట్టు ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు, ఎమ్మార్ వ్యాక్సిన్లు వేసిన సమయంలో మాత్రమే ఆరోగ్య కేంద్రానికి అధిక సంఖ్యలో రోగులు వస్తారన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



కంచరపాలెం : జీవీఎంసీ 37వ వార్డు పరిధి ఇందిరానగర్-5లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి టీడీపీ, బీజేపీ వార్డు నాయకులు గంకల అప్పారావు, కోరిబిల్లి విజయ్ శనివారం శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.11 లక్షలతో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● భవనమిస్తాం.. లైబ్రరీ ఏర్పాటు చేయండి



లంకెలపాలెం జంక్షన్‌లోని ఒక భవనాన్ని ఇస్తాం. అందులో గ్రంథాలయం నిర్వహించాలి. ఇక్కడ గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రెండేళ్ల క్రితం ఒక భవనాన్ని నిర్మించడం జరిగింది. అయితే గ్రంథాలయం ఏర్పాటుకు అవసరమైన నిధులు సమకూరలేదు. ఇప్పుడు ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయి. ఆయా పరిశ్రమలు, పరిసరాల అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో కొంత మేర ఇక్కడ గ్రంథాలయ నిర్వాహణకు కేటాయించాలి. ఈ విషయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. స్థానిక పరిశ్రమల యాజమాన్యాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- యూత్ అసోసియేషన్, లంకెలపాలెం జంక్షన్

ఆహ్లాదకరం.. ఎమ్మార్సీ కార్యాలయం

● పూలమొక్కల నడుమ మండల విద్యా వనరుల కేంద్ర కార్యాలయం ● ఉపాధ్యాయుల కృషితో పచ్చదనం పెంపు



కార్యాలయ ఆవరణలోని పూలమొక్కలు



సబ్బవరం మండల విద్యా వనరుల కేంద్రం

సబ్బవరం : పచ్చని మొక్కల నడుమ ఉన్న సబ్బవరం మండల విద్యావనరుల కేంద్రం చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు కార్యాలయ ఆవరణను ఆహ్లాదకరంగా మార్చుకున్నారు. సబ్బవరంలో 30 ఏళ్ల కింద నిర్మించిన మండల రీసోర్స్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. గత ఏడాది నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. అయితే ఇది ఇప్పట్లో తేలే విషయం కాదని భావించిన ఉపాధ్యాయులు అంతా కలిసి భవన మరమ్మతులకు ముందుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘం నాయకుడు బీవీ రమణ ఆధ్యర్యంలో అవసరమైన ప్రణాళికలు చేశారు. మండలంలో పని చేసిన 107 మంది ఉపాధ్యాయులు నుంచి రూ.2.50 లక్షలు నిధులు సేకరించారు. ఈ నిధులు భవనం మరమ్మతులు ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఆలోచన చూసి స్పందించిన ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు రూ.3 లక్షల మండల పరిషత్ నిధులు కేటాయించారు. దీంతో ఎమ్మార్సీ భవనం రూపు రేఖలు మారిపోయాయి. అనంతరం ఎమ్మెల్యే బండారు చేతులమీదుగా ప్రారంభోత్సవం కూడా చేశారు. అక్కడితో ఆగిపోకుండా కార్యాలయం ఆవరణ చుట్టూ మొక్కలు పెంచాలని నిర్ణయించారు. ఇందుకోసం బీవీ రమణ తన సొంత నిధులు రూ.50 వేలు కేటాయించారు. మొక్కల పెంపకానికి అవసరమైన పనులు చేయించారు. వివిధ రకాల పూలమొక్కలు నాటించారు. బయటి వారు మొక్కలు తుంచి వేయకుండా హెచ్చరిక బోర్డులు పెట్టించారు. కార్యాలయం ఎదుట సీసీ కెమేరా కూడా ఏర్పాటుచేశారు. వివిధ పూల మొక్కల నడుమ మండల విద్యా వనరుల కేంద్రం భవనం వద్ద ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది. ఇతర కార్యాలయాల్లో కూడా ఇదే విధంగా పచ్చదనం పెంపునకు కృషి చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అమృతపురంలో పశు గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరం

సబ్బవరం,రూరల్ : అమృతపురంలోని గోపాల మిత్ర కేంద్రంలో పశుగర్భకోశ వ్యాదులకు సంబంధించి శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. జిల్లా పశు గణాభివృద్ధి సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో సబ్బవరం వెటర్నరీ ఏడీ డాక్టర్ శ్రీనివాసరావు, క్యాటిల్ బ్రీడింగ్ అధికారి కె.కృష్ణమూర్తినాయుడు పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుల్లేపల్లి వైద్యులు డాక్టర్ సుజాత, గోపాలమిత్ర గుడివాడ కిషోర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధికి టీకాలు

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు మండల వ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని సబ్బవరం వెటర్నరీ ఏడీ డాక్డర్ శ్రీనివాసరావు తెలిపారు. అమృతపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యాక్సినేషన్ నిర్వహణకు నాలుగు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. బృందం గ్రామానికి వచ్చే ముందు సమాచారమిస్తామన్నారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలని కోరారు.

దళిత రైతులకు రాయితీపై కోళ్ల యూనిట్లు

సబ్బవరం, పెందుర్తి మండలాలకు చెందిన దళిత రైతులకు ప్రభుత్వం నాటు కోళ్ల (రంగు కోళ్ల)యూనిట్లు రాయితీపై మంజూరు చేస్తుందని ఏడీ చెప్పారు. ఒక్కో యూనిట్‌కు 45 కోళ్లు ఉంటాయన్నారు. మొదటి విడత 20, రెండో విడత 25 కోళ్లు మంజూరు చేస్తారని చెప్పారు. ఒక్కో కోడి ఖరీదు రూ.68 కాగా రైతులు రూ.18 కట్టాలన్నారు. రెండు మండలాలకు 110 యూనిట్లు మంజూరు చేసిందని, ఇప్పటికే 50 యూనిట్లుకు దరఖాస్తులు అందాయన్నారు. ముందొచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ప్రకారం యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డులో అంధకారం

వేపగుంట : నాయుడుతోట లక్ష్మీ కల్యాణ మండపం పక్క నుంచి సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్లే రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో లారీ గోడౌన్ వరకు మాత్రమే వీధి దీపాలు వెలుగుతున్నాయి. అక్కడి నుంచి తులసీ కల్యాణ మండపం, బంటాకాలనీ ప్రాంతాల్లో ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. ఈ మార్గంలో రాత్రి వేళ వెళ్లే పాదచారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగిస్తున్నారు. వాహనదారులు కూడా అవస్థలు పడుతున్నారు. చిన్న చిన్న రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి. ఈ ప్రాంతంలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలిగేలా చూడాలని అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెలగని వీధి దీపాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చురుగ్గా లడ్డూల తయారీ



లడ్డూల తయారీలో నిమగ్నమైన మహిళలు

పెందుర్తి : శ్రావణమాసోత్సవాల్లో భాగంగా చినముషిడివాడ సప్తగిరినగర్‌లో ఉన్న అలివేలు మంగాదేవి ఆలయంలో ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నారు. ఇందులో అమ్మవారి ప్రసాదంగా భక్తులకు లడ్డు వడ్డించనున్నారు. ఇందుకోసం శనివారం ఆలయంలో లడ్డూ తయారుచేశారు. పలువులు మహిళలు ఈ తయారీలో పాల్గొన్నారు. సుమారు ఐదు వేల లడ్డూలు సిద్ధం చేశారు.

నూకాలమ్మ ఆలయానికి ప్రహరీ నిర్మాణం



వేపగుంట : ప్రహ్లాదపురం దరి శ్రీ నూకాలమ్మ గుడి ఆవరణలో ఉన్న స్థలం చుట్టూ ప్రహరీ నిర్మిస్తున్నారు. రూ. 8 లక్షలతో చేపట్టిన ఈ పనులు ప్రస్తుతం చురుగ్గా జరుగుతున్నాయి. ఆలయం ప్రారంభం సమయంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించారు. ప్రహరీ నిర్మాణం పూర్తయితే మొత్తం ఆలయ ఆవరణలో మొక్కల పెంపకం చేపట్టనున్నారు.

ఈఎన్‌టీ ఆసుపత్రిలో కలకలం

● ఆక్సిజన్ థియేటర్ నుంచి పొగలు
● భయంతో పరుగులు తీసిన రోగులు

పెదవాల్తేరు: పెదవాల్తేరులోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆసుపత్రిలో శనివారం ఆక్సిజన్ రూం నుంచి పొగలు రావడం తీవ్ర కలకలానికి కారణమైంది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ప్రమాదం ఊహించిన రోగులు, ఓపీకి వచ్చిన వారు పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి శివరామకృష్ణ ఆక్సిజన్ ఓపెన్ చేశారు. వెంటనే సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ నుంచి భారీగా పొగలు వచ్చాయి. వెంటనే ఆయన థియేటర్ ఇన్‌చార్జి వి.వి.రమేష్‌కు చెప్పడంతో హుటాహుటిన వచ్చి ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. థియేటర్‌లో ఉన్న ఎనిమిది ఫుల్ సిలెండర్లతో అనుసంధానమై ఉన్న కనెక్షన్లు తీసివేయడంతో పొగలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.రఘునాథ్‌బాబు మాట్లాడుతూ ఆక్సిజన్ థియేటర్‌లోకి ఎక్కువగా ఉడుతలు వస్తాయని, సిస్టమ్‌లోకి వెళ్లి ఆకులు, కాటన్ పెట్టేస్తుంటాయని చెప్పారు. ఇలా జరిగినప్పుడు ఆక్సిజన్ విడుదల చేస్తే ఎక్కువ ఒత్తిడితో వచ్చిన ఆక్సిజన్‌కు ఆకులు, కాటన్ మాడిపోయి పొగలు రావడం సహజమన్నారు. డాక్టర్ వి.వి.రమేష్, శివరామకృష్ణలు సకాలంలో కనెక్షన్ తీసివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. డాక్టర్ రమేష్, శివరామకృష్ణలు మాట్లాడుతూ సిలెండర్లకు ఉన్న కనెక్షన్లు సకాలంలో తీయగలగడంతో ప్రమాదం తప్పిందన్నారు.



సంఘటనా స్థలిని సందర్శిస్తున్న సూపరింటెండెంట్, ఇతర వైద్యులు

● అధ్వానంగా పద్మనాభనగర్ వీధి రోడ్లు

గోపాలపట్నం దరి పద్మనాభనగర్ వీధిరోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కాలనీలోని రెండు వీధుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. కాలనీ ఏర్పాటు దశలో వేసిన అప్రోచ్‌రోడ్లు మాత్రమే ఉన్నాయి. ఇవి పూర్తిగా పాడయ్యాయి. రోడ్లలో ఎక్కడికక్కడే గోతులు పడ్డాయి. ఈ రోడ్ల నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వీధి రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చాలని గతంలో జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

-చంద్రం, పద్మనాభనగర్

షిప్‌యార్డులో బయోమెట్రిక్ ప్రారంభం



బయోమెట్రిక్‌ను ప్రారంబిస్తున్న ఎంపీ హరిబాబు

మల్కాపురం: హిందుస్థాన్ షిప్‌యార్డులో శనివారం విశాఖ ఎంపీ హరిబాబు ఉద్యోగుల బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానం వలన అందరికీ మంచి జరుగుతుందని వివరించారు.

ఏ ఉద్యోగి ఎన్ని గంటలకు విధులకు హాజరవుతున్నారో. ఎన్ని గంటలకు బయటకు వెళ్తున్నారో తెలుస్తుందని తెలిపారు. త్వరలో షిప్‌యార్డుకు మంచి రోజులు రానున్నయని వివరించారు. ఆర్డర్లతో పాటు ఆర్థిక బలం కూడా చేకూరనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షిప్‌యార్డు సీఎండీ శరత్‌బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



రైతులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

రైతుబజారులో ఉచిత వైద్య శిబిరం

గోపాలపట్నం: స్థానిక రైతుబజారులో సురక్ష హెల్త్ పార్క్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బజారులోని రైతులకు బీపీ, షుగర్ పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బజారులో సుమారు 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమ్య, వైద్య బృందం సభ్యులు అఖిలేష్, రామకృష్ణ, ఎస్టేట్ అధికారి వరహాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర మలుపు వద్ద హెచ్చరికలు ఏర్పాటుకు వినతి

గోపాలపట్నం: స్థానిక బంక్ కూడలి నుంచి సింహాచలం వరకూ చేపట్టిన రహదారి విస్తరణ పనులు బంక్ కూడలిలోని కుమారి కల్యాణ మండపం వరకూ చేపట్టారు. ఇక్కడ నుంచి బంక్ కూడలి వరకూ కొన్ని సమస్యల వలన కొద్ది నెలలపాటు రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయి. తాజాగా విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే కుమారి కల్యాణ మండపం వద్ద రహదారి నిర్మాణం పనులు అసంపూర్తిగా విడిచిపెట్టడంతోపాటు ఇక్కడ ప్రమాదకరమైన మలుపు ఉండటంతో కొండవాలు ప్రాంతాల ఉంచి ఈ మార్గానికి వచ్చే వాహన చోదకులు, ప్రధాన రహదారిలో రాకపోకలు సాగించే వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతంలో తాత్కాలికంగా హెచ్చరికలు ఏర్పాటు చేసి రహదారి నిర్మాణ సమయంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేస్తే బాగుటుందని వాహన చోదకులు కోరుతున్నారు.

పారిశుధ్య లోపంపై ఏఎంహెచ్‌వో ఆగ్రహం



తడి పొడి చెత్తలను విడదీయిస్తున్న వైద్యాధికారి

మల్కాపురం: గ్రేటర్ విశాఖ జోన్-4 సహాయ వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి మురళీమోహన్ 47, 48, 49 వార్డులలో పర్యటించి పారిశుధ్యం తీరుపై మండిపడ్డారు. ఆయా వార్డులలో ఎక్కడికక్కడ చెత్తలు ఉండడం చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నిసార్లు చెత్తల కోసం చెప్పినా ఆయా వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారి పనితీరును మార్చుకోకపోవడంతో మెమోలు జారీచేస్తానని హెచ్చరించారు. ముందుగా ఆయన వార్డు కార్యాలయాలకు వెళ్లి పారిశుధ్య సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. అనంతరం వార్డులో ఏ విధంగా తడిపొడి చెత్తలను సేకరిస్తున్నారో పరిశీలించారు. అక్కడక్కడ చెత్తలు ఎక్కువగా ఉండడం చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక జనతాకాలనీలో ఇద్దరు వ్యక్తులు చెత్తలను రోడ్డుపైనే పడవేయడం వలన వారికి ఫైన్ విధించాలని సూచించారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు పలువురు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్భరంగా ఆదర్శనగర్ రహదారి

వాహనదారులకు ఇబ్బందులు

గోపాలపట్నం: నగర పరిధి 66వ వార్డు ఆదర్శనగర్ నుంచి చంద్రనగర్ వెళ్లే మార్గంలోని రహదారి గత కొంత కాలం నుంచి శిథిలావస్థకు చేరడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహన చోదకులు ఇబ్బందిపడుతున్నారు. గతంలో కూడా ఈ రహదారి శిథిలమైనప్పుడు రహదారికి మరమ్మతులు చేపట్టే సమయంలో శిథిలమైన రహదారి గుంతలుగా మారిన చోట మాత్రమే మరమ్మతులు చేపట్టడంతో ప్రస్తుతం మిగిలిన రహదారి ధ్వంసమై వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి గతుకులమయమైనా అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి మరింత దుర్భరంగా మారుతున్నది. దీనిపై జీవీఎంసీ అధికారులు దృష్టిసారించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



గతుకులమయమైన ఆదర్శనగర్ రహదారి



ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నాయకులు

మంత్రి ఆదినారాయణ రెడ్డిని బర్తరఫ్ చేయాలి

దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్

శ్రీహరిపురం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని కోరుతూ పారిశ్రామిక ప్రాంతం దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం శ్రీహరిపురంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహిత మాటూరి చిన్నారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దళితులపై మానసికంగా, శారీరకంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో బాధ్యతగా ఉండాల్సిన మంత్రి దళితులను కించరపరిచే విధంగా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి ఆదినారాయణ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాపురం సీఐ కేశవరావుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాకర రమణ, పూండి మల్లేశ్వరరావు పి,తాతాజీ, మీసాల పెంటారావు, అనపర్తి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర దీపాలంకరణ సేవ



సింహాచలం : వరాహలక్ష్మీ నృసింహస్వామికి శనివారం సాయంత్రం ఘనంగా సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. దీనిలో భాగంగా స్వామి వారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ఆలయ ఆస్థానమండపంలో రజిత సింహాసనంపై ఉంచారు. ఆలయ అర్చకులు విష్వక్సేనారాధనతో ప్రారంభించి షోడశోపచారాలు సమర్పించారు. నృసింహ అష్టోత్తర శత నామావళితో అర్చనలు చేశారు. శనివారం జరిగిన సహస్ర దీపాలంకరణ సేవలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవానీ పాల్గొన్నారు.

ఈఎన్‌టీ ఆస్పత్రిలో పొగలు

విశాఖపట్నం : పెదవాల్తేరులోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆసుపత్రిలో శనివారం ఆక్సిజన్ రూం నుంచి పొగలు రావడం తీవ్ర కలకలానికి కారణమైంది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ప్రమాదం ఊహించిన రోగులు, ఓపీకి వచ్చిన వారు పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి శివరామకృష్ణ ఆక్సిజన్ ఓపెన్ చేశారు. వెంటనే సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ నుంచి భారీగా పొగలు వచ్చాయి. వెంటనే ఆయన థియేటర్ ఇన్‌చార్జి వి.వి.రమేష్‌కు చెప్పడంతో



సంఘటనా స్థలిని సందర్శిస్తున్న సూపరింటెండెంట్, ఇతర వైద్యులు

హుటాహుటిన వచ్చి ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. థియేటర్‌లో ఉన్న ఎనిమిది ఫుల్ సిలెండర్లతో అనుసంధానమై ఉన్న కనెక్షన్లు తీసివేయడంతో పొగలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.రఘునాథ్‌బాబు మాట్లాడుతూ ఆక్సిజన్ థియేటర్‌లోకి ఎక్కువగా ఉడుతలు వస్తాయని, సిస్టమ్‌లోకి వెళ్లి ఆకులు, కాటన్ పెట్టేస్తుంటాయని చెప్పారు. ఇలా జరిగినప్పుడు ఆక్సిజన్ విడుదల చేస్తే ఎక్కువ ఒత్తిడితో వచ్చిన ఆక్సిజన్‌కు ఆకులు, కాటన్ మాడిపోయి పొగలు రావడం సహజమన్నారు. డాక్టర్ వి.వి.రమేష్, శివరామకృష్ణలు సకాలంలో కనెక్షన్ తీసివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. డాక్టర్ రమేష్, శివరామకృష్ణలు మాట్లాడుతూ ప్రమాదం తప్పినందుకు ఆనందం వ్యక్తంచేశారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్

కణితి రోడ్డులో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతున్నది. రోడ్డు మధ్యలోనే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అమ్ముతున్నారు. ఇందులోనే తోపుడు బళ్లపై పండ్లు, కాయలు, ఫాస్ట్ ఫుడ్ వంటి విక్రయిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థలకు సరకులు తెచ్చిన లారీలు అన్‌లోడింగ్ కోసం రోడ్డు మీదే ఉంటున్నాయి. లోడింగ్ వచ్చిన వాహనాలు అక్కడే ఉంటున్నాయి. మార్కెట్టుకు వచ్చిన వారంతా తమ వాహనాలు రోడ్డుమీదనే పార్కింగ్ చేస్తున్నారు. దీనితో గంటల తరబడి రోడ్డులో ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ఈ రోడ్డు నుంచి వెళ్లేందుకు పాదచారులు, వాహనచోదకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరించినా పరిస్థితిలో మార్పులేదు. ట్రాఫిక్ పోలీసులు ఇక్కడ ప్రేక్షకులే అవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

పిట్టా రెడ్డి, స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘం నాయకుడు

వృథాగా పోతున్న తాగునీరు

అశోక్‌నగర్‌లో తాగునీరు వృథాగా పోతున్నది. కాలనీకి తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ రోడ్డు పక్కనే లీక్ అవ్వడం వల్ల పైపులైన్ నుంచి వెలికి వచ్చి అది డ్రైనేజీలో కలుస్తుంది. కొళాయిల నుంచి నీరు విడుదల చేసిన సమయంలో ఇలా నీరు పోతున్నది. దీనితో కాలనీలోని ఎగువ ప్రాంతాలకు నీరు సరఫరా జరగడం లేదు. కాలనీవాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. పైపులైన్ లీకై భారీ మొత్తంలో నీరు వృథాగా పోతున్న విషయాన్ని జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులకు తెలియజేశాం. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

వాకాడ బంగార్రాజు, అశోక్‌నగర్

ఉక్కు ఉద్యోగులకు లాంగ్ సర్వీసు అవార్డులు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో 25 సంవత్సరాలపాటు విధులు నిర్వహించిన 1991 ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్యాచ్ ఉద్యోగులకు శనివారం ఈడీ (పి అండ్ ఐఆర్) దేబాషిశ్ రే లాంగ్ సర్వీసు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌లో 25 ఏళ్ల పాటువిధులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో జీఎం సాయిరాంకుమార్, విభాగాధిపతి శ్రీనివాసమూర్తి, అవార్డు గ్రహీతలు యేల్లేటి శ్రీనివాసరావు, ఉప్పిలి రామకృష్ణ, చీకటి శ్రీనివాస్, కె.రమేష్, సతీష్‌కుమార్, రవికుమార్, రామచంద్రరావు, నాగేశ్వరరావు, పిన్నయ్యదొర తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న దేబాషిశ్ రే

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

అగనంపూడి: రహదారి భద్రతా నియామాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి రహదారి భద్రత మొబైల్ వాహనం ఎస్‌ఐ కేవీ స్వామి పేర్కొన్నారు. అగనంపూడి టోల్‌గేట్ వద్ద శనివారం రాత్రి ఆటో డ్రైవర్లు, వాహనదారులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్ల పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.



నిబంధనలపై సూచనలిస్తున్న ఎస్‌ఐ స్వామి

వార్డుల్లో జోనల్ కమిషనర్ పర్యటన

గాజువాక టౌన్: జోనల్ పరిధిలో శనివారం కమిషనర్ ఆర్.సోమన్నారాయణ విస్తృతంగా పర్యటించారు. జోనల్‌లో తడి-పొడి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. వార్డులో ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకీ నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్క్రీన్3:** లై






త్రిఫ్ట్ సేవలు ప్రశంసనీయం

డైరెక్టర్ కె.సి.దాస్

ఉక్కుటౌన్‌షిప్: ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు త్రిఫ్ట్ సొసైటీ ముందుకురావడం అభినందనీయమని స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్(పర్సనల్) కేసీ దాస్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ 2016-17 సంవత్సర విద్యార్థులు శనివారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. స్టీల్‌క్లబ్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో దాస్ మాట్లాడుతూ 31 ఏళ్లుగా అన్ని రంగాల్లో విజయం సాధించడం త్రిఫ్ట్ సొసైటీకే సాధ్యపడిందన్నారు. ఉద్యోగులకు మెరుగైన సేవలందించాలని, ఇందుకు యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. అనంతరం 59 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ, కార్యదర్శి వి.డి.వి. పూర్ణచంద్రరావు, సీఐటీయూ అధ్యక్షుడు జె.అయోధ్యరాం, సొసైటీ కోశాధికారి ఎన్.వి.బి.రామశర్మ, డైరెక్టర్‌లు ఏవీఎస్ సత్యనారాయణ, ఎన్.సత్యనారాయణ, వైకుంఠరావు, జివి.సుబ్రహ్మణ్యం, గాంధీ పాల్గొన్నారు.











ఆక్సిజన్ థియేటర్‌లోని పరికరాలు





ఘటనా స్థలి పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

ఆక్సిజన్ థియేటర్ నుంచి పొగలు

ఈఎన్‌టీ ఆసుపత్రిలో కలకలం

భయంతో పరుగులు తీసిన రోగులు

సకాలంలో కనెక్షన్లు తీయడంతో తప్పిన ప్రమాదం

పెదవాల్తేరు: పెదవాల్తేరులోని ప్రభుత్వచెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆసుపత్రిలో శనివారం ఆక్సిజన్ రూం నుంచి పొగలు రావడం తీవ్ర కలకలానికి కారణమైంది. పెద్ద ఎత్తున పొగలు రావడంతో ప్రమాదం ఊహించిన రోగులు, ఓపీకి వచ్చిన వారు పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ ఇన్‌చార్జి శివరామకృష్ణ ఆక్సిజన్ ఓపెన్ చేశారు. వెంటనే సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ నుంచి భారీగా పొగలు వచ్చాయి. వెంటనే ఆయన థియేటర్ ఇన్‌చార్జి వి.వి.రమేష్‌కు చెప్పడంతో హుటాహుటిన వచ్చి ఆక్సిజన్ సరఫరా నిలిపివేశారు. థియేటర్‌లో ఉన్న ఎనిమిది ఫుల్ సిలెండర్లతో అనుసంధానమై ఉన్న కనెక్షన్లు తీసివేయడంతో పొగలు అదుపులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.రఘునాథ్ బాబు మాట్లాడుతూ ఆక్సిజన్ థియేటర్‌లోకి ఎక్కువగా ఉడుతలు వస్తాయని, సిస్టమ్‌లోకి వెళ్లి ఆకులు, కాటన్ పెట్టేస్తుంటాయని చెప్పారు. ఇలా జరిగినపుడు ఆక్సిజన్ విడుదల చేస్తే ఎక్కువ ఒత్తిడితో వచ్చిన ఆక్సిజన్‌కు ఆకులు, కాటన్ మాడిపోయి పొగలు రావడం సహజమన్నారు. డాక్టర్ వి.వి.రమేష్, శివరామకృష్ణలు సకాలంలో కనెక్షన్ తీసివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. డాక్టర్ రమేష్, శివరామకృష్ణలు మాట్లాడుతూ సిలెండర్లకు ఉన్న కనెక్షన్లు సకాలంలో తీయగలగడంతో ప్రమాదం తప్పిందన్నారు.

హనుమంతవాక మేకల సంతలో జోరుగా విక్రయాలు

ఆరిలోవ: హనుమంతవాక జంక్షన్ మేకల సంతలో శనివారం విక్రయాలు జోరుగా సాగాయి. ఇక్కడి మేకల కబేళా కేంద్రాన్ని ఆనుకుని సంత జరిగే విషయం తెలిసిందే. అయితే ట్రాఫిక్ సమస్య కారణంగా కబేళా మూసివేసిన అధికారులు సంతను హైవేని ఆనుకుని ఉన్న వెటర్నరీ ఖాళీ స్థలంలో నిర్వహించుకునేందుకు అనుమతించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విక్రయదారులు గొర్రెలు హాట్‌కేక్‌ల్లా అమ్ముడవ్వడంతో సంతోషించారు.ఉదయం వచ్చిన జీవులు మధ్యాహ్నానికే అమ్ముడయ్యాయి.



క్రయవిక్రయాలు జరుగుతున్న దృశ్యం

వినాయక ఉత్సవాలకు పందిరి రాట





ఎంవీపీ సెక్టార్-4లో రాటవేస్తున్న ఎమ్మెల్యే సతీమణి సృజన, రెల్లివీధిలో రాట వేస్తున్న శబరి సేవాసంఘం సభ్యులు

వెంకోజిపాలెం/ఆరిలోవ: వినాయక ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని పలుచోట్ల శనివారం పందిరిరాట వేశారు. ఎంవీపీ సెక్టార్-4లోని వెలగపూడి ఇంటి వద్ద నిర్వహించనున్న ఉత్సవాలకు ఎమ్మెల్యే సతీమణి సృజన పూజలు నిర్వహించి రాట వేశారు. తొమ్మిది రోజులపాటు ఉత్సవాలను నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటరావు తెలిపారు. కాలనీ సభ్యులు హరిప్రసాద్ సతీమణి గీత, ఉత్సవ కమిటీ సభ్యులు సురేష్, రమణ, శంకర్, శ్రీను, ధనుంజయ్, అప్పారావు పాల్గొన్నారు. ఇసుకతోట రెల్లి వీధిలోని శబరి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాలకు సంఘం అధ్యక్షులు ఎం.సత్య నేతృత్వంలో స్థానిక సభ్యులంతా పూజలు నిర్వహించి రాటను వేశారు. ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. ఒకటో వార్డులోని కోకో కోలా గోదాము వద్ద ఉన్న సుందరయ్యనగర్‌లో సుందరయ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాలకు పందిరిరాట వేశారు. సంఘం అధ్యక్షుడు సత్తిమందారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సత్యనారాయణమూర్తి, భవానీ, శ్రీరామమూర్తి, సోమినాయుడు, సోమిరెడ్డి, చంద్రశేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు. తొమ్మిది రోజులు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి



నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

వెంకోజిపాలెం: ఉపాధి అవకాశాలు పెంచుకునేందుకు సరిపడే నైపుణ్యాలు ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.నాగేశ్వరరావు అన్నారు. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సమావేశం మందిరంలో ఎంప్లాయిమెంట్ బ్యూరో శనివారం ఉదయం నిర్వహించిన 'ఎంప్లాయిబులిటీ, ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చ్యునిటీస్ ఎంటర్‌ప్రెన్యుయర్‌షిప్ డెవలప్‌మెంట్' ఒక రోజు సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధిని కోరుకునే వారు ఎటువంటి లక్షణాలు కలిగి ఉండాలో స్పష్టత ఏర్పర్చుకోవాలని సూచించారు. ఆ తర్వాత 'కాంపెండియం అన్ ఎంప్లాయ్‌బులిటి స్కిల్స్, ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చ్యునిటీస్ అండ్ ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ డెవలప్‌మెంట్' పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. పుస్తక సంపాదకులు ఆచార్య వై.అబ్బులు, టి.అనీల్ కుమార్‌లను అభినందించారు. సెంచూరియన్ వర్సిటీ ఉపాధ్యక్షుడు డి.ఎన్.రావు మాట్లాడుతూ పరిశ్రమకు అవసరమైన మానవ వనరులను అందించడం అవసరమన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన వ్యక్తులకు కొరత ఏర్పడిందన్నారు. ఏయూ ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆచార్య వై.అబ్బులు కార్యక్రమం వివరాలు వెల్లడించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి జి.వి.ఆర్.శ్రీనివాసరావు, ఏయూ ఎంప్లాయిమెంట్ బ్యూరో డిప్యూటీ చీఫ్ టి.అనీల్‌కుమార్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.అవధాని పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి రక్షణ ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



అంగన్‌వాడీ కేంద్రం ఇలా ఉంది

విశాలాక్షినగర్: రెండు గదుల భవనమైనా ఎటువంటి రక్షణలేని అంగన్‌వాడీ కేంద్రం దుస్థితిపై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు స్పందించారు. అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. కేంద్రంలో శునకాలు దూరకుండా గోడ కడుతున్నారు. ఆహార సామాగ్రిని భద్రపరచుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే చొర వపై జోడుగుళ్లపాలెం వాసులు హర్షం వ్యక్తం చేశారు.



గోడ నిర్మిస్తున్న దృశ్యం

ఫొటోగ్రఫీ ఉత్తమ అభిరుచి : ఇన్‌కంట్యాక్స్ ఏసీ రవిశంకర్

ఆరిలోవ: ఫొటోగ్రఫీ అన్నది ఉత్తమ అభిరుచి అని, ఎంతో సాధనతోనే నిపుణుడైన ఫొటోగ్రాఫర్ తయారవుతాడని ఇన్‌కంట్యాక్స్ అదనపు కమిషనర్ ఎస్.రవిశంకర్ అన్నారు. ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలోని బయోస్కోప్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యాన్ని బుల్లిపెట్టెలో బంధించి మన కళ్లముందు సాక్షాత్కరింపేజేసే వ్యక్తి ఫొటోగ్రాఫర్ అన్నారు. మంచి ఫొటోలు తీయడం ఓ కళ అని, ఫొటో ప్రత్యేకతను బట్టి ఫొటోగ్రాఫర్ సామర్థ్యాన్ని అంచనా వేయవచ్చునని చెప్పారు. జూ ఫొటో గ్రాఫర్ జూ బీట్ అధికారి రమణ కావడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్‌ట్యాక్స్ జాయింట్ కమిషనర్ అరందిక్షన్, జూ క్యూరేటర్ విజయకుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



తొమ్మిదో వార్డులో శునక రాజ్యం

గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

ఆందోళన చెందుతున్న స్థానికులు

వెంకోజిపాలెం: మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలోని తొమ్మిదో వార్డు శునక రాజ్యంగా మారింది. ఎక్కడికక్కడ కుక్కల స్వైరవిహారంపెరిగిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఏ వీధిలో చూసినా కుక్కల గుంపు తారసపడుతుండడంతో పిల్లలను బయటకు పంపాలంటేనే హడలిపోతున్నారు. ఈ వార్డులో గతంలో స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ ఉండేవి. శిథిలమైన భవనాలు ఇవి నిరుపయోగంగా పడివుండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవవుతున్నాయన్న ఉద్దేశంతో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం వాటిని పడగొట్టింది. ప్రస్తుతం ఈ ప్రాంతం ఖాళీగా ఉంది. దీంతో ఈ ప్రాంతంలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పెరిగి కుక్కల ఆవాస స్థావరాలుగా మారాయి. గుంపులుగా ఇక్కడ తిష్టవేసి ఉన్న కుక్కలు అటువైపు ఒంటరిగా నడిచి వెళ్తున్న వారిపై దాడి చేస్తున్నాయి. ఇక కాస్త చీకటిపడితే వీటిదే రాజ్యం. కుక్కల దాడితో ఇప్పటికైనా ఇద్దరు, ముగ్గురు గాయాల పాలయ్యారు. హెచ్‌బీ కాలనీ సీఎంఆర్, జీవీఎంసీ స్కూల్ ప్రాంతంలో వీటి విహారం మరింత ఎక్కువగా ఉండటం వలన స్కూల్‌కు వెళ్లే చిన్నారులకు ఎప్పుడు ఏమవుతుందో అని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఇక ఎవరైనా ఇంటికి తాళం వేసి బయటకు వెళితే గేటుకు తాళం వేసినా పైనుంచి లోపలికి దూకి పరిసరాలను నాశనం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. జీవీఎంసీ సిబ్బంది చర్యలు తీసుకుని ఈ కుక్కలను పట్టుకుని వేరే ప్రాంతాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.



కుక్కల గుంపు

డిజిటెల్లింగ్ భేష్

విశాలమైన క్రీడా మైదానం.. అద్దంలాంటి తరగతి గదులు.. ఎక్కడికక్కడ ఫ్యాన్లు.. ఉచిత పుస్తకాలు.. మధ్యాహ్న భోజనం.. విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేలా డిజిటల్ తరగతులు. పిల్లలు బాగా చదువుకోవడానికి ఇంతకన్నా ఇంకేమి కావాలి. కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా కార్పొరేషన్ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయి. డిజిటల్ తరగతులను ప్రవేశపెట్టడంతో మంచి ఫలితాలను సాధిస్తున్నాయి.



జ్ఞానాపురం: అపార్ట్‌మెంట్లలో పాఠశాలలు.. ఆట స్థలం లేక క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు. ఒకే తరగతి గదిలో లెక్కకు మించి పిల్లలు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పుస్తకాలతో కుస్తీ. ఇదీ కార్పొరేట్ స్కూళ్ల పరిస్థితి. అయితే దీనికి భిన్నంగా జీవీఎంసీ పాఠశాలలు ఉంటున్నాయి. అన్ని వసతులతో విద్యార్థులకు డిజిటల్ తరగతులను కూడా నిర్వహిస్తున్నాయి. ఇక్కడ చదువుకోవడం అదృష్టంగా భావిస్తున్నారు విద్యార్థులు. మనోరమ థియేటర్ వద్ద ఉన్న అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. విశాలమైన ఆట మైదానం, విశాలమైన గదులు, కూర్చునేందుకు అనువుగా బల్లలు, ఉచిత పుస్తకాలు, పెన్నులు, ఫ్యాన్లు, మధ్యాహ్నం భోజన సదుపాయాలున్నాయి. విద్యార్థులకు యూనిఫారం కూడా అందజేస్తున్నారు.

పరిశుభ్రతపై అవగాహన

ఈ స్కూల్లో చదువుకునే వారిలో అధిక శాతం మురికివాడ పిల్లలే. తల్లిదండ్రులు రోజువారీ కూలీలు కావడంతో ఇంటి వద్ద వీరి పట్ల శ్రద్ధ తీసుకునేవారు ఉండరు. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని స్కూల్లో కేవలం పాఠాలకే పరిమితం కాకుండా వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారానికో రోజు స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్కూల్ పరిసరాలు శుభ్రం చేయించి వారిలో శుభ్రత పట్ల అవగాహన పెంచుతున్నారు. మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నారు.



డిజిటల్ తరగతిలో విద్యార్థులు

- మంచి ఫలితాలిస్తున్న డిజిటల్ తరగతులు
- జీవీఎంసీ పాఠశాలల్లో చక్కగా నిర్వహణ
- ఆసక్తి చూపుతున్న విద్యార్థులు
- పాఠ్యాంశాల బోధనపై సంతృప్తి
- అచ్చియ్యమ్మపేట స్కూల్లో మెరుగైన సదుపాయాలు



డిజిటల్ ద్వారా బోధన

ప్రభుత్వం ఈ పాఠశాలకు డిజిటల్ ద్వారా పాఠ్యాంశాలు బోధించే అవకాశం కల్పించింది. దీనికి ఈ స్కూల్లో ప్రత్యేక గదిని కేటాయించారు. విద్యార్థులకు ఉదయం,సాయంత్రం రోజుకు రెండు గంటలసేపు ఈ తరగతులు బోధిస్తున్నారు. వీటి ద్వారా లెక్కలు, సామాన్య శాస్త్రం, ఇంగ్లీషు, తెలుగు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. 1, 2 తరగతుల వారికి రైమ్స్‌ను బోధిస్తున్నారు. డిజిటల్ తరగతుల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం ఈ స్కూల్లో 120 మంది విద్యార్థులున్నారు. డిజిటల్ తరగతులను ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజబాబు, ఉపాధ్యాయులు త్రినాథ్, ప్రశాంతి, విఘ్నేశ్వరరావు, సురేష్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.



జీవీఎంసీ అధికారులకు ధన్యవాదాలు

ఈ స్కూల్ భవనాన్ని ఇటీవల ఆధునీకరించడం వలన ఎంతో మేలు జరిగింది. విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకోవడానికి అవకాశం దక్కింది. డిజిటల్ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ఈ విషయంలో సహకరించిన జీవీఎంసీ కమిషనర్‌కు, డిప్యూటీ డీఈవో ఉషారాణికి ధన్యవాదాలు.

- ఎం.రాజబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



డిజిటల్‌తో ఎంతో మేలు

ఈ స్కూల్‌లో చదువుకునేవారిలో మురికివాడల పిల్లలే అధికం. సాధారణ తరగతుల పట్ల వారు ఆసక్తి చూపేవారు కాదు. డిజిటల్ తరగతులు ప్రవేశపెట్టిన తరువాత ఎంతో ఉత్సాహంగా పాఠ్యాంశాలు వింటున్నారు.

- కనకదుర్గ, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్



సులువుగా అర్థమవుతోంది

డిజిటల్ తరగతుల వలన పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతున్నాయి. సాధారణ పుస్తకాలు అర్థం కావడానికి సమయం పట్టేది. డిజిటల్ తరగతుల్లో వెంటనే అర్థమవుతోంది.

- హైమావతి, 5వ తరగతి

లెక్కలు ఈజీగా ఉన్నాయి



డిజిటల్‌లో లెక్కలు బాగున్నాయి. ఈజీగా చేసే వీలుంటుంది. ఎక్కువ సమయం పట్టదు. విసుగు లేకుండా ఉంది.

- హర్షవర్ధన్, 4వ తరగతి



ఎంతో ఆసక్తిగా ఉంది

ఇతర బోధన తరగతుల కన్నా డిజిటల్ ద్వారా మరింత ఆసక్తి పెరిగింది. దీని వల్ల పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతున్నాయి. ఈజీగా ఉత్తీర్ణత సాధించే వీలుంది.

- సంపత్ విఘ్నేశ్వర్, 3వ తరగతి

బొమ్మలంటే ఇష్టం



నాకు బొమ్మలంటే ఎంతో ఇష్టం. స్కూల్లో కూడా బొమ్మలు చూపించడంతో ఎంతో బాగుంది. రోజూ స్కూల్‌కు వస్తుంటాను. డిజిటల్‌లో కదిలే బొమ్మలు చూస్తుంటాను. చదువు కూడా నేర్పుతున్నారు.

- సాయిబాబు, 2వ తరగతి

నేడు సంగీత విభావరి

విశాఖపట్నం : భూషణ్ బ్రదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రేమసమాజం ఆడిటోరియంలో తెలుగు, హిందీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంస్థ ప్రతినిధి డి.భూపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు.

నేడు మట్టి వినాయక ప్రతిమ పంపిణీ

అల్లిపురం: మనం సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు అధ్యక్షుడు చామన విశ్వేశ్వరరావు తెలిపారు.



22వ వార్డులో చెత్త తొలగిస్తున్న దృశ్యం



20వ వార్డులో శుభ్రం చేస్తున్న సిబ్బంది

చెత్త కష్టాలు తీరినట్టే..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విశాఖపట్నం, ఆగస్టు 19: జీవీఎంసీ 22వ వార్డు పెయిందొరపేటను ఆనుకుని ఉన్న ముస్లింల బరియల్ గ్రౌండ్‌లో పేరుకుపోయిన చెత్తను జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది శనివారం తొలగించారు. 'నిర్వహణ చెత్త' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం వెలువడిన కథనానికి స్పందించిన జీవీ ఎంసీ అధికారులు వెంటనే ఆ ప్రాంతంలో చెత్త తొలగింపు పనులు చేపట్టారు. ఇప్పటికి కొంత చెత్తను తొలగించామని, మిగతా చెత్తను రెండు రోజుల్లో తొలగిస్తా మని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

20వ వార్డులో..

మహారాణి పేట: జీవీఎంసీ 20వ వార్డు ఆంధోనినగర్‌లోని ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్తను జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది శనివారం తొలగించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశించడంతో టీడీపీ వార్డు అధ్యక్షుడు బొట్టా పరదేశీ యాదవ్ పర్యవేక్షణలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పలరాజు ఆధ్వర్యంలో చెత్తను తొలగించారు.



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న కృష్ణారెడ్డి

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాఖపట్నం : మట్టి వినాయక ప్రతిమలను పూజించి అందరూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి కోరారు. స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో గొల్లలపాలెం, డాబాగార్డెన్స్ రైల్వే క్వార్టర్స్‌లో మట్టి వినాయక ప్రతిమలను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎం.బి.ఎన్.సత్యనారాయణ, కె.చంద్రకళ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య చెత్తకుప్పలు

- స్థానికులకు తప్పని అవస్థలు
- పట్టించుకోని అధికారులు



ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారాలు



పిచ్చిమొక్కలు, చెత్తతో నిండిన పరిసరాలు

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 33వ వార్డులో ఇళ్ల మధ్య ఎక్కడికక్కడే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వారు వీధుల్లో నిర్మాణ వ్యర్థాలను వేస్తున్నారని, వీటి తొలగింపునకు చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నా యని స్థానికులు వాపోతున్నారు.

జనవాసాల మధ్య ఇళ్ల యాజమానులు తమకు చెందిన ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తుండడంతో ఇతరులు కూడా అదే బాట పడుతున్నారు. దీంతో నివాసాల మధ్య చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. తాటిచెట్లపాలెంలోని సంతోషిమాత ఆలయం సమీపం, రెడ్డి తాటిచెట్లపాలెం, వేంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో డంపర్‌బిన్లు లేకపోవడంతో ఈ పరిస్థితి అధికంగా ఉంది. క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ ప్రాంతాలకు రోజూ ఎవరో ఒక జీవీఎంసీ అధికారి వస్తున్నప్పటికీ ఇక్కడ పారిశుధ్య పరిస్థితిపై మాత్రం స్పందించడం లేదు. రోజుల తరబడి చెత్తను తరలించకపోవడంతో దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

36వ వార్డులో..

కంచరపాలెం : జీవీఎంసీ 36వ వార్డులో పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా ఉంది. రెడ్డి కంచరపాలెం, వివేకానంద వీధి, జాషువానగర్, గొల్ల కంచరపాలెం తదితర ప్రాంతాల్లో వీధి కాలువల్లో పూడికలు తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నది. ఒకవేళ ఎప్పుడైనా పూడికలు తీస్తున్నా ఆ చెత్తాచెదారాలను కాలువ పక్కనే వేస్తున్నారు. దీంతో ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఫలితంగా... దోమలు, ఈగలు వ్యాప్తి చెందిన రోగాల బారిన పడుతున్నాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని కోరుతున్నారు.



ప్రధాన రహదారిపై పడేసిన చెట్టు

చెట్టు నరికారు.. రహదారిపై వదిలేశారు

- విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం
- స్పందించని జీవీఎంసీ అధికార యంత్రాంగం

అక్కయ్యపాలెం : ప్రధాన రహదారిపై విద్యుత్ శాఖ సిబ్బంది చెట్టును నరికి పడేయడంతో ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు వైర్లకు అడ్డంగా ఉన్న చెట్లను సిబ్బంది కొద్ది రోజుల నుంచి తొలగిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానికంగా విజయబ్యాంకు ఎదురుగా ఉన్న చెట్టును రెండు రోజుల క్రితం నరికి రోడ్డుపైనే పడేశారు. ఆ చెట్లును తొలగించకపోవడంతో ఇప్పటికి అలాగే ఉంది. దీంతో రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు కూడా పట్టించుకోకపోవడం శోచనీయమని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీధులు, సందుల్లో పడేసిన చెట్లను ఎలాగూ తొలగించడం లేదు. కనీసం ప్రధాన రహదారిపై పడేసిన చెట్టును తొలగించకపోవడాన్ని బట్టి చూస్తే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతున్న దని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా పడేసిన చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



లక్ష్మణరావు (ఫైల్)

తాటిచెట్లపాలెం : అచూకీ తెలియని భర్త కోసం మహిళ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెంలోని బర్మా క్యాంపు జైభారత్ నగర్‌కు చెందిన ఎస్.లక్మణరావు (48) పాలిషింగ్ వర్క్ చేస్తుంటారు. అయితే తన భర్త ఆచూకీ రెండు రోజుల నుంచి తెలియడం లేదంటూ అతడి భార్య లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

బాలిక అదృశ్యం

సీతంపేట : సీతమ్మధార ప్రాంతంలో నివాసం ఉంటున్న ఒక బాలిక అదృశ్యమైనట్టు ద్వారక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. సీతమ్మధారలోని వుడా కాలనీలో నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి చెందిన పదేహారేళ్ల బాలిక గురువారం సాయంత్రం బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో శ్రీనివాసరెడ్డి ద్వారకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అడపా సత్యరావు కేసు దర్యాప్తు చేపట్టారు.

చంద్రన్న బీమా పరిహారం అందజేత

అక్కయ్యపాలెం : ఇటీవల మృతి చెందిన అబ్బుల్ మహ్మద్ జిలానీ కుటుంబానికి శనివారం బీజేపీ 12వ వార్డు అధ్యక్షుడు సింగంపల్లి దేముడు చంద్రన్న బీమా పరిహారం కింద రూ.ఐదు వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ మహిళా నాయకులు ముక్కా ఈశ్వరి, కనకదుర్గ, భీమా మిత్ర ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో..

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34వ వార్డు సత్యానగర్ ప్రాంతానికి చెందిన ఇటీవల ఓ వ్యక్తి కుటుంబానికి చంద్రన్న బీమా పరిహారం కింద తక్షణ సహాయంగా రూ.ఐదు వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రాజు, మహిళా అధ్యక్షురాలు గొలగాని సౌజన్య, సుగలా లక్ష్మణ రావు, బీమా ప్రతినిది మంగ తదితరులు పాల్గొన్నారు.



స్తంభాలపై దీపాలను మార్చుతున్న సిబ్బంది

సీతమ్మధార : స్థానిక ప్రధాన రహదారిలో డివైడర్లపై విద్యుత్తు దీపాల నిర్వహణ పనులు చేపడుతున్నారు. యంత్రాల సహాయంతో విద్యుత్తు స్తంభాలపై ఉన్న దీపాలను పరిశీలించి అవసరమైన చోట కొత్త బల్బులను అమరుస్తున్నారు. విద్యుత్తు తీగలను సవరిస్తున్నారు. సత్యం కూడలి నుంచి సీతమ్మధారలోని అల్లూరి సీతరామారాజు విగ్రహం వరకు రోడ్డు మధ్యలో ఈ పనులను నిర్వహిస్తున్నారు.

బాలుడికి గాయాలు

తాటిచెట్లపాలెం : జాతీయరహదారి పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద శనివారం ఉదయం రోడ్డు దాటుతున్న బాలుడికి మోటారు సైకిల్ ఢీకొనడంతో గాయపడ్డాడు. మర్రిపాలెంలోని గ్రీన్‌గార్డెన్స్‌కు చెందిన ఆర్.సత్యరాజ్(12) స్నేహితుల ఇంటికి వెళ్లి తిరుగువస్తుండగా ఎన్ఏడీ నుంచి వస్తున్న బైక్ ఢీకొంది. బాలుడిని సమీపంలో వున్న ఆస్పత్రికి తరలించారు. బాలుడి కుటుంబ సభ్యులు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

27న పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశం

కంచరపాలెం : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశాన్ని ఈ నెల 27న నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో గల ఆడిటోరియంలో ప్రారంభమవుతుందన్నారు. కళాశాలలో చేపట్టనున్న స్వర్ణోత్సవాలు, కళాశాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నట్టు చెప్పారు. పూర్వ విద్యార్థులంతా సలహాలు, సహకారం అందించాలని ఫణీంద్రప్రసాద్ కోరారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

- ఏఎంహెచ్‌వో లక్ష్మీతులసి





పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏఎంహెచ్‌వో లక్ష్మీతులసి

అక్కయ్యపాలెం : తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని జీవీఎంసీ జోన్-2 ఏఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీతులసీ పారిశుధ్య కార్మికులను సూచించారు. తడి, పొడి చెత్త సేకరించే విధానంపై శనివారం ఎన్జీజీవోస్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12, 13, 15 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద తప్పకుండా చెత్త సేకరించే బాధ్యత కార్మికులపై ఉందన్నారు. చెత్త తొలగించలేదని ఫిర్యాదులు అందితే సహించేది లేదన్నారు. జోన్-2 పరిధిలోని అన్ని వార్డులు పరిశుభ్రంగా ఉండేలా కార్మికులు కృషి చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త తొలగించడం లేదని, సకాలంలో విధులకు హాజరు కావడం లేదని తన దృష్టికి వచ్చిందని, అటువంటి ఫిర్యాదులు రావద్దన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అప్పారావు, డేవిడ్, కృష్ణమూర్తి, మేస్త్రీ ఎన్.బంగార్రాజు, శానిటరీ సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

పీసీబీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలపై ప్రచారం



వీధి నాటక ప్రచారంలో కళాకారులు

సీతమ్మధార : పర్యావరణ పరిరక్షణలో అందరూ పాలుపంచుకోవాలని, మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శనివారం గురుద్వార్ కూడలిలో గల వసంతబాల పాఠశాలలో విభూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ కళాకారులు కళాజాత వీధి నాటికను ప్రదర్శించారు. బృంద నాయకుడు వి.శివశంకర్ మట్టి వినాయకుడిని పూజించడం వల్ల ప్రయోజనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులు వాడిన విగ్రహాల వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రంమలో కళాజాల బృంద నాయకుడు వి.శివశంర్, వసంతబాల పాఠశాల హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, ఉషారాణి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
పెందుర్తి
విశాఖ సిటీ। ఆదివారం 20 ఆగస్టు 2017
పెందుర్తి । సబ్బవరం । పరవాడ । వేపగుంట । లంకెలపాలెం । నరవ

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

గణనాథుల ముస్తాబు

- విగ్రహాలకు అడ్వాన్స్ బుకింగ్‌లు
- రూ.500 నుంచి రూ.10 వేలు వరకు ధర

పరవాడ: వినాయక చవితి వచ్చిందంటే చాలు ప్రతీ వీధిలో ఓ వినాయక మండపం తప్పనిసరి. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వినాయక నవ రాత్రులను ఉత్సాహంగా జరుపుకుంటారు. మండపంలో పెట్టే విగ్రహానికి సంబంధించి నిర్వాహకులు ప్రత్యేక ప్రణాళికలు చేస్తుంటారు. మండలంలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రమైన గొర్లెవానిపాలెంలో పెద్ద సంఖ్యలో గణనాథుని విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. చవితికి ఇంకా ఆరు రోజులే వ్యవధి ఉండడంతో విగ్రహాలకు తుదిమెరుగులు దిద్దే పనిలో కళాకారులు నిమగ్నమయ్యారు. ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటున్న యువజన సంఘాల సభ్యులు తమకు కావాల్సిన విగ్రహాలను ఎంచుకొని అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. పెదగంట్యాడ, గాజువాక, అగనంపూడి, కూర్మన్నపాలెం, రాజీవ్‌నగర్, అచ్యుతాపురం, ఎన్టీపీసీ, వాడచీపురపల్లి, రాజన్నపాలెం, తంతడి తదితర ప్రాంతాలకు కూడా ఇక్కడి నుంచి విగ్రహాలను సరఫరా చేస్తుంటారు. రూ.500 నుంచి రూ.10వేలు వరకు ధరలు వున్నాయి. రెండు అడుగుల ఎత్తు నుంచి 15 అడుగుల ఎత్తు విగ్రహాలను తయారీదారులు సిద్ధం చేశారు. ఏటా రూ.5 లక్షల నుంచి రూ.7లక్షల వరకు వ్యాపారం జరుగుతుందని దుకాణ యజమాని పేర్కొన్నారు. విగ్రహాలకు వేసే రంగుల ధరలు విపరీతంగా పెరిగాయని ఈ ప్రభావం విగ్రహం ధరపై ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇదిలా వుంటే ఈ ఏడాది మండలంలో వినాయక ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. చాలా వీధుల్లో ఇప్పటికే పందిళ్లు వేశారు.



తుది మెరుగులు దిద్దుతున్న కళాకారుడు



సిద్ధమైన గణేశుని ప్రతిమలు

20 ఏళ్లుగా ఇదే వ్యాపారం



20 ఏళ్లుగా వినాయక విగ్రహాల వ్యాపారం చేస్తున్నాం. ముడిసరుకులు హైదరాబాద్, తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి దిగుమతి చేసుకుంటాం. పది మంది కూలీలు పని చేస్తున్నారు. ఈ ఏడాది ఎక్కువ వ్యాపారం జరుగుతుందని ఆశిస్తున్నాం.

– అనకాపల్లి సన్యాసమ్మ, యజమానురాలు

గ్రావెల్ రోడ్డుకు రూ.2 లక్షలు మంజూరు



రహదారిని పరిశీలిస్తున్న సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు

సబ్బవరం రూరల్ : స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకు సమీపంలోని చర్చికు వెళ్లే మార్గంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షల పంచాయతీ నిధులు మంజూరు చేశామని సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు చెప్పారు. ఈ మేరకు శనివారం రోడ్డును ఆయన పరిశీలించారు. రోడ్డు అధ్వానంగా మారడానికి కారణమైన వారికి నోటీసులు జారీ చేస్తామని కార్యదర్శి రఘునాథ్ తెలిపారు. త్వరలోనే గ్రావెల్ రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తామని సర్పంచ్ శ్రీనివాసరావు తెలిపారు.

లయోలా వృద్ధాశ్రమంలో అన్నదానం



కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

పెందుర్తి : అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పెందుర్తి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక లయోలా వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆశ్రమంలోని వృద్ధునితో కేకు కత్తిరించి ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. అనంతరం హోమ్‌లో ఉంటున్న 40మంది వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌సీ మోహన్, తోటకూర లక్ష్మణరావు, కర్రి. రమణ, నీలకంఠం,ఈశ్వరరావు, ఆశ్రమ నిర్వాహకులు దొడ్డి ప్రకాశరావు పాల్గొన్నారు.

నేడు ఎన్ఐవోఎస్ పరీక్ష

పరవాడ: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐవోఎస్) పరీక్షను మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహిస్తామని సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ చీపురపల్లి శ్రీనివాసరావు తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వయోజనులకు నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరుగుతుందన్నారు. నూతన అక్షరాస్యులుగా, చిన్నతనంలోనే బడి మానేసినవారు, గత ఎన్ఐవోఎస్ పరీక్షల్లో 'సీ' గ్రేడ్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. పంచాయతీ కార్యాలయాలు, లేదా మండల పరిషత్ పాఠశాలల్లో పరీక్షను నిర్వహిస్తామన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు ఉంటుందన్నారు.

మురుగునీటి నిల్వతో అవస్థ



సాయిమాధవనగర్ చివర కాలనీ వద్ద నిలిచిపోయిన మురుగునీరు

వేపగుంట : నాయుడుతోట దరి సాయి మాధవనగర్‌లోని చివర వీధి వద్ద మురుగు నీరు నిలిచిపోవడంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో పరిసరాల్లో నివాసముంటున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ పూర్తిస్థాయిలో కాలువల నిర్మాణం చేపట్టకపోవటంతో మురుగునీరు ప్రవాహానికి దారి లేకుండా పోయింది. వాడుకనీరంతా ఇళ్ల మధ్య ఉండిపోతుంది. చిన్న వర్షానికి కూడా రహదారిపై నీరు నిలిచిపోతుంది. దీంతో ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. వర్షం వెలిసిన తర్వాత రహదారి బురదమయంగా మారుతుంది. అంతేకాక మురుగునీటి నిల్వ వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయని, వ్యాధులు ప్రబలే అవకాశముందని స్థానికులు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో కాలువలు, రహదారి పూర్తిస్థాయిలో నిర్మించాలని అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులకు మెరుగైన పరిహారం చెల్లిస్తాం

- సమస్యలు పరిష్కరించాకే రోడ్డు నిర్మాణం
- ఇరువాడ రైతులతో ఎన్‌హెచ్- 16 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు

సబ్బవరం రూరల్ : అనకాపల్లి - ఆనందపురం ఆరు లేన్ల రహదారి నిర్మాణంలో భూమి కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం చెల్లిస్తామని ఎన్‌హెచ్-16 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎ సుబ్బరాజు హామీ ఇచ్చారు. మండలంలోని ఇరువాడలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు అనుమానాలను ఆయన నివృత్తి చేశారు. మేజరు పంచాయితీ సబ్బవరంలో ఉన్న మార్కెట్ ధర వర్తింప చేసి రైతులకు పరిహారం చెల్లిస్తామన్నారు. అందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా రైతులు పొలాల్లోకి వెళ్లడానికి అండర్‌పాత్ వేలు, సర్వీసు రోడ్డు నిర్మిస్తామని, సాగునీటి చెరువుల వద్ద వంతెన నిర్మిస్తామన్నారు. సరుగుడు రైతులు అధికంగా ఉన్నందున పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేయగా సరుగుడు, మునగ, బొప్పాయికి ప్రభుత్వం పరిహారం ఇవ్వడంలేదని అయితే రైతులకు నష్టం జరుగుతుందని తాను కలెక్టర్‌కు ప్రత్యేకంగా లేఖ రాస్తానని ఎస్‌డీసీ హామీ ఇచ్చారు. రోడ్డు ఏర్పాటులో సెంటు భూమి మిగలని రైతుల జాబితాను ప్రత్యేకంగా తయారు చేయాలని సర్వే అధికారులకు ఆయన ఆదేశించారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రామారావు, సర్వే డీటీ డి.శ్రీనివాసరావు, ఆర్ఐ.భాస్కరరరావు, రైతులు బలిరెడ్డి అప్పారావు, సత్యం, పెంటయ్య, దాడి నర్సింగరావు, గోపాల్, గెడ్డం సూర్యనారాయణ, బంగారయ్య, సైదునాయుడు, సియ్యాద్రి అప్పారావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎస్‌డీసీ సుబ్బరాజు

పెందుర్తిలో ఆంధ్రాబ్యాంకు శాఖ ప్రారంభం

పెందుర్తి : మండల కేంద్రం పెందుర్తిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రా బ్యాంకు శాఖను శనివారం ప్రారంభించారు. స్థానిక జిల్లా మహిళా సమాఖ్య వాణిజ్య సముదాయంలో బ్యాంకు శాఖను ఏర్పాటుచేశారు. ఆంధ్రా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌కె, కల్రరా ముఖ్య అతిథిగా హాజరై బ్యాంకును ప్రారంభించారు. ఈసందర్భంగా ఈడీ కల్రరా మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా నెట్‌బ్యాకింగ్, ఏటీఎం, కార్డు, ఆన్‌లైన్ సేవలు విస్త్రతం చేసామని తెలిపారు. బ్యాంకు సేవలను మరింత విస్త్రతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం డ్వాక్రా, ముద్ర చిన్నతరహా వ్యాపారులకు రూ1.70 లక్షలు రుణాలను లబ్ధిదారులకు చెక్‌లను ఈడీ పంపిణీ చేశారు. స్థానిక బ్యాంకు మేనేజరు జి.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి.శ్రీనివాస్, విశాఖ సర్కిల్ జనరల్ మేనే.జర్ శ్యామల్ గోష్‌రాయ్, డిప్యూటీ జీఎం ఈ.కోటి రెడ్డి బ్యాంకు సిబ్బంది లావణ్య, రెడ్డి శ్రీనివాసరావు, నర్సింగరావు పాల్గొన్నారు.



శాఖను ప్రారంభిస్తున్న ఏడీ కల్రరా

డిటెన్షన్ విధానంతో నష్టం

విశాఖపట్నం : బాలల హక్కులను భంగం కలిగించే విధంగా ప్రభుత్వ డిటెన్షన్ విధానం ఉందని, దీనివల్ల డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ద్వారకానగర్‌లోని బా-బాపుభవన్‌లో విశాఖ బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి అధ్యక్షతన 'డిటెన్షన్ విధానం వలన కలిగే నష్టాలు' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా హక్కు చట్టం రాష్ట్ర కన్వీనర్ నరవ ప్రకాశరావు మాట్లాడుతూ డిటెన్షన్ విధానం వల్ల ముఖ్యంగా పేద, బడుగు వర్గాల బాలబాలికలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 3, 4 ప్రకారం ఉచిత విద్య అందించాల్సి బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నందున డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ఆలోచన తగదన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933



మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులు

మూడు నెలలుగా సరఫరా కాని వైనం

'భోజనం'లో గుడ్డు మాయం

మల్కాపురం: మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు పెట్టే భోజనంలో గుడ్డు మాయమైంది. తొలి నుంచి కూడా వారంలో సోమ, గురు వారాలతోపాటు మరో రోజు కూడా గుడును భోజనంతోపాటు పెట్టేవారు. అంటే వారంలో మూడు రోజుల పాటు భోజనంతో విద్యార్దులకు గుడ్డును అందజేసేవారు. గత మూడు నెలలుగా విద్యార్థులకు భోజనంతో పాటు గుడ్డు అందజేయడం లేదు. దీంతో పలువురు విద్యార్థుల నుంచి నిరసన వ్యక్తం అ వుతున్నది. అయితే ఎటువంటి కారణాలు చెప్పకుండానే గుడ్డు సరఫరాను ఎందుకు నిలిపివేశారోనని పలువురు విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని భోజనం సరఫరా చేసే అక్షయపాత్ర నిర్వాహకులను ప్రశ్నించగా వారు గుడ్డుకు, తమకు ఎటువంటి సంబంధం లేదని, గుడ్డును అందించే బాధ్యతను మరో సంస్థకు ప్రభుత్వం అప్పగించారని అక్షయపాత్ర సిబ్బంది పేర్కొంటునట్టు ఉపాధ్యాయ వర్గాలు వాపోతున్నాయి. నగరంలో దాదాపుగా 24 వేల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న బోజనం అందుతుంది. దీనిని పక్కనపెడితే హెచ్‌పీసీఎల్ సహకారంతో పారిశ్రామిక ప్రాంతంలో 12 వేల మందికి అక్షయపాత్ర భోజనం అందిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే డ్వాక్రా సంఘాల వారు గుడ్డును అందజేసేవారని తెలిపారు. వివిధ కారణాల వలన గుడ్డును అందజేసే బాధ్యతను ప్రభుత్వం వారి నుంచి తప్పించందని, ఇప్పుడు యునైటెడ్ ట్రేడర్స్‌కు ఈ బాధ్యతను ప్రభుత్వం అప్పగించినట్టు వారు పేర్కొన్నారు. ఇదిలావుండగా యునైటెడ్ ట్రేడర్స్ సంస్థ వి శాఖపట్నం, తూర్పు గోదావరి, కడప ప్రాంతాలలొ ఉండే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంతో పాటు ముందుగానే నిర్ణయించిన వారాలలో గుడ్డను అందజేసే బాధ్యతను అప్పగించారు. అయితే ప్రస్తుతం మాత్రం విద్యార్థులకు గుడ్డు అందడం లేదు. యునైటెడ్ ట్రేడర్స్‌కు ఈ బాధ్యతను అప్పగించినీ మరి గుడ్డును ఎందుకు అందజేయడం లేదో అర్థం కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు



గతంలో వారంలో మూడుసార్లు గుడ్డను అందజేసే వారు. ఇప్పుడు మూడు నెలలుగా గుడ్డను అందజేయడం లేదు. దీనివలన ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడిచినట్టు అనిపిస్తున్నది. అధికారులు ఈ విషయంలో చొరవ చూపి గుడ్లు అందేలా చర్యలు చేపట్టాలి,

చిన్నారి, విద్యార్థి తల్లి

అధికారులు స్పందించాలి



ప్రతి రోజు పాఠశాలకు వచ్చి తమ బిడ్డకు అన్నం తినిపిస్తుంటాం. కానీ గుడ్డు మాత్రం ఉండడం లేదు. గుడ్డు ఎందుకు ఇవ్వడం లేదని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తుంటే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదు. అధికారులు స్పందించాలి

రామలక్ష్మి, విద్యార్థి తల్లి

మూడు నెలలుగా ఇవ్వడం లేదు



గత మూడునెలలుగా గుడ్డను భోజనంతో పాటు అందజేయడం లేదు. వెంటనే అధికారులు స్పందించి గతంలో మాదిరిగా తిరిగి గుడ్డను అందజేయాలి.

లక్షి, విద్యార్థి తల్లి



విద్యార్థులకు భోజనం తీసుకొచ్చే అక్షయపాత్ర వాహనం



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెటింగ్ శాఖ అధికారులు

రైతుబజారులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

గోపాలపట్నం: స్థానిక రైతుబజారులో రైతులు శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. నెలలో ఒక రోజు బజారులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా బజారులో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి తుప్పలు, డొంకలు తొలగించి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఎస్టేట్ అధికారి వరహాలు, ఎటెండర్ కనకరాజు, రైతులు, వర్తకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు

మల్కాపురంలో విద్యార్థులకు టీకాలు

మల్కాపురం: మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శనివారం పలువురు విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధి రాకకుండా ఉండేందుకు టీకాలు వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షణలో ఈ టీకాలు వేసే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మంచి చదువులు అందించాలనే ఉద్దేశంతోనే తనే స్వయంగా ఈ కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయించానని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ఈ కార్యక్రమం వలన మంచిఫలితాలు వస్తాయని తెలిపారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలు కలిగిన వారు తప్పనిసరిగా ఈ టీకాలను వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నసంతర్పణలో పాల్గొన్న భక్తులు

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. వేడుకల్లో భాగంగా శనివారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి బొమ్మిడి రమణ, యలమంచిలి ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై దుకాణాల తొలగింపు



రహదారిపై దుకాణాలను వాహనంలో తరలిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

గోపాలపట్నం: గోపాలపట్నం బంక్ నుంచి ఎన్ఏడీ జంక్షన్ వరకూ బీఆర్‌టీఎస్ ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా ఏర్పాటు చేసిన పలు దుకాణాలను, తోపుడు బళ్లను ఆరో జోన్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది శనివారం తొలగింపులు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా ఏర్పాటు చేస్తున్న దుకాణాల వలన తరచూ ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ క్రమంలో ఇటీవల పలుమార్లు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఆక్రమణలు తొలగించినా మరలా రహదారిపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది శనివారం పలు దుకాణాలను వాహనంలో వేసి జోనల్ కార్యాలయానికి తరలించారు.

అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఆటల పోటీలు

కంచరపాలెం : జీవీఎంసీ ఆర్పీపేట ఉన్నత పాఠశాలలో శనివారం అక్షయపాత్ర ఫౌండేషన్, సిరిపురం హెచ్‌ఎస్‌బీసీ కాల్ సెంటర్ ఉద్యోగులు సంయుక్తంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.

హెచ్‌ఎస్‌బీసీ విశాఖ కేంద్ర అధిపతి సతీష్‌చంద్ర పోటీలను ప్రారంభించారు. పరుగు, కబడ్డీ, ఖో-ఖో తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ విశాఖ అధ్యక్షులు భక్తదాస మాట్లాడుతూ హెచ్‌ఎస్‌బీసీ ఉద్యోగులు అక్షయపాత్ర ఫౌండేషన్‌తో కలిసి సేవాకార్యక్రమాల్లో పాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాపేటి శ్రీనివాసరావుతో పాటు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

బుచ్చిరాజుపాలెంలో..

ఎన్ఏడీ జంక్షన్: ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామని ఆరోగ్య కేంద్రాల కో-ఆర్డినేటర్ రాజేష్ అన్నారు. బుచ్చిరాజుపాలెంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. రోగులను ఇక్కడ లభిస్తున్న సేవ గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరుని గమనించి, మందుల వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వేస్తున్న రూబెల్లా వ్యాక్సీన్‌ను ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో ఇకపై ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం - సమాజాన్ని కాపాడుకుందాం

డ్రగ్స్, పొగాకు, సిగరెట్, మద్యం మానివేయండి... మీ ప్రాణాలను కాపాడుకోండి



మత్తుతో జీవితం చిత్తు

పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపమే ప్రధాన సమస్య ● అనుమానం వస్తే తక్షణ చర్యలు అనివార్యం

(గాజువాక/ ఉక్కుటౌన్‌షిప్)

డ్రగ్స్ భూతం కలకలం రేపుతోంది. సరదా ముసుగులో పలువురు 'మత్తు' బారిన పడుతున్నారు. చిన్నగా ప్రారంభమై కాలక్రమంలో బానిసలుగా మారుతున్నారు. కొందరు స్వార్థపరుల దురాశ, సంపాదన మార్గాలు యువతను మత్తుబానిసలుగా మార్చి చిత్తుచేస్తున్నాయని మానసిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులే అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, పిల్లలపై పర్యవేక్షణ ఒక్కటే పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రభావితం చేసే అంశాలు..

● డ్రగ్స్‌కు బానిసలవుతున్న వారిలో ఎక్కువ శాతం 12 నుంచి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారే. సంపన్నవర్గాల పిల్లలతో కలిసిపోవాలనే ఉద్దేశంతో సాధారణ జీవనం గడుపుతున్న వారి పిల్లలు చెడు అలవాట్లకు బానిసవుతున్నారు. కొంతమంది యువత తొలుత సరదాగా రుచి చూద్దామని భావించి.. క్రమేపీ మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు.

సమస్యలు..

మత్తు పదార్థాల సేవనం వల్ల భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య సమస్యలు వేధించే అవకాశం ఉంది. గంజాయి వల్ల స్కిజోఫ్రీనియా, మేనియా, ఏ మోటివేషన్ సింగ్రోమ్, సైకోసిస్ సమస్యలు బాధించవచ్చు. ఇతర పదార్థాల వల్ల అవిశ్రాంతి, చికాకు, కోపం, ఊపిరితిత్తుల సమస్యలు, డిప్రెషన్, హైపర్ టెన్షన్, లాంగ్‌టెర్మ్‌లో హార్ట్ ఎటాక్స్, పెరాలసిస్, లివర్‌డిసీజ్, హెపటైటిస్ సి, బ్రెయిన్ స్ట్రోక్స్, కిడ్నీ ఫెయిల్యూర్, గుండెదడ, ఆయాసం వంటి సమస్యలు వేధిస్తాయి. సూదులవల్ల హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

తల్లిదండ్రుల పర్యవేక్షణ కీలకం



పిల్లల విషయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ కీలకం. మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. బానిసలైన పిల్లలు ఇంట్లో ఉండరు. ఒత్తిడితో నిరంతరం టెన్షన్‌గా ఉంటారు. ఎవరితో కలవడానికి ఇష్టపడరు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని వద్దకు తీసుకువెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించాలి. కొన్ని రకాల మాత్రల వినియోగం వల్ల పలు రకాల సమస్యలు వస్తాయి. వాటిని మాన్పించి అనంతరం కౌన్సెలింగ్ చేయించాలి.

- డాక్టర్ ఎస్.రాధారాణి,
సూపరింటెండెంట్, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి

నసేమిరా!

జింక్ గేట్ ప్రాంతానికి వెళ్లేందుకు చిరు వ్యాపారులు నిరాకరణ
రహదారి విస్తరణ పనులకు బ్రేక్
వెళ్లక తప్పదంటున్న జోనల్ కమిషనర్



గాజువాక టౌన్: గాజువాక మార్కెట్ రోడ్డు నుంచి తరలివెళ్లేందుకు చిరువ్యాపారులు మొండికేస్తుండడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. మరోవైపు.. కణితి రోడ విస్తరణలో భాగంగా చిరువ్యాపారుల కోసం కేటాయించిన ప్రదేశానికి వెళ్లక తప్పదని జోనల్ కమిషనర్ సోమన్నారాయణ చిరువ్యాపారులకు స్పష్టం చేస్తున్నారు. వ్యాపారులు నిరాకరిస్తుండడంతో ఓ నాలుగురోజులపాటు అవకాశం ఇచ్చి అప్పటికీ వ్యాపారులు ఇదే ధోరణి అవలంబిస్తే తదుపరి చర్యలు చేపట్టేందుకు జీవీఎంసీ సిద్ధపడుతోంది.

ఆరేళ్లుగా కణితి రోడ్డు విస్తరణకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల కణితి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, గ్రేటర్ కమిషనర్ హరినారాయణన్.. విస్తరణపై దృష్టిసారించారు. దీంతో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ ఈ విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ రోడ్డులో చిరువ్యాపారుల కోసం జింక్ గేటు ప్రాంతంలో ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించారు. కణితి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. దీంతో వ్యాపారులను అక్కడినుంచి జింక్‌గేటు ప్రాంతానికి తరలి వెళ్లాల్సిందిగా జడ్సీ ఎప్పటికప్పుడు చెబుతూ ప్రతిరోజు ఉదయంపూట మార్కెట్‌రోడ్డును పరిశీలిస్తూ వ్యాపారులను హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ వ్యాపారుల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. దీంతో విస్తరణ పనులకు బ్రేక్ పడింది.



విస్తరణకు సహకరించాలి

సోమన్నారాయణ, జోనల్ కమిషనర్

కొత్త గాజువాక మార్కెట్ రోడ్డును విస్తరిస్తే మరింత సువిశాలంగా ఉంటుంది. దీని వల్ల వ్యాపారులు, కొనుగోలుదారులకు ఇబ్బందులు తొలగుతాయి. ఈ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు. రహదారి సుందరంగా మారుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని విస్తరణకు వ్యాపారులు సహకరించాలి.

'గోన్నా'లో ప్రాంగణ ఎంపికలు

అగనంపూడి: గొన్నవానిపాలెంలోని గొన్నా ఇంనీరింగ్ కళాశాలలో శనివారం టెక్ మహేంద్ర సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. పలువురు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 20 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జీబీ నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యోగాలకు ఎంపికవడం శుభపరిణాయమనని అన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. సంస్థ ప్రతినిధులు ఎన్ఎల్‌వీ సురేశ్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సౌజన్య, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



కూర్మన్నపాలెం: ఎన్ఏడీలో ఫ్యాషన్ డిజైనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ యువతి అదృశ్యమయినట్లు దువ్వాడ పోలీసులు తెలిపారు. దువ్వాడ సెక్టర్ 1లో వాచ్ మెకానిక్‌గా పనిచేస్తున్న సోమేశ్వరరావు తన కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 16న ఉదయం డ్యూటీకి అని వెళ్లిన సోమేశ్వరరావు కుమార్తె వీఎస్‌వీఎమ్‌వీ అన్నపూర్ణ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల ఇంట వెతికారు. ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి సోమేశ్వరరావు శనివారం దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దువ్వాడ పోలీసులు అదృశ్యం కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శివాలయాల్లో విశేష పూజలు



పంచముఖ ఆంజనేయ స్వామి



సారె ఊరేగిస్తున్న దృశ్యం



స్పటిక శివ లింగం

ఆటోనగర్: పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఆరవెళ్లి కృష్ణశర్మ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో స్వామివారికి అభిషేకాలు చేశారు. సుందరంగా అలంకరించారు. చట్టివానిపాలెంలోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకులు నాగార్జునాచార్యులు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పంచామృత అభిషేకాలు చేశారు. శని త్రయోదశిని పురస్కరించుకుని శివాలయాలలో విశేష పూజలు జరిగాయి.

పెదగంట్యాడ: భానోజీ కాలనీలో సత్తమ్మతల్లి పండుగ సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోనల్ కమిషనర్ సోమన్నారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం సారె ఊరేగింపు జరిగింది.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: అమర్

కూర్మన్నపాలెం: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీ అధికారంలోకి రావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. కణితి కాలనీలో శనివారం నిర్వహించిన 'నియోజకవర్గ నవరత్నాల సభ'లో ఆయన మాట్లాడుతూ జగన్ రూపొందించిన నవరత్న పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అక్టోబర్ 27 నుంచి 3000 కిలో మీటర్ల పాదయాత్రకు శ్రీకారం చుట్టారని అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూఅధికారంలోకి వచ్చిన మరుక్షణం హామీ నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోతిప్పల గురుమూర్తి రెడ్డి, దామా సుబ్బారావు, మార్టుపూడి పరదేశి, ఉరుకూటి అప్పారావు, ప్రగడ వేణుబాబు, చిత్రాడ వేంకటరమణ, ఎన్నేటి రమణ, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్, ఆడారి శ్రీనివాసరావు, పూడి ఆనంద్, ప్రగడ శ్రీనివాసరావు, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అమర్‌నాథ్

మార్పులకు అనుగుణంగా బోధన

అగనంపూడి: దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం 'ఇంటిగ్రేషన్ ఆఫ్ రెన్యువబుల్ ఎనర్జీ సోర్స్‌స్ టు మైక్రోగ్రిడ్స్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఢిల్లీ ప్రొఫెసర్ డాక్టర్ సుకుమార్ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మార్పులకు అనుగుణంగా రాణించాలన్నారు. మార్పులకు తగినట్టుగా అధ్యాపకులు బోధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరాచారి, డాక్టర్ వినోద్‌కుమార్, సీఈవో పవన్‌కృష్ణ, ప్రిన్సిపాల్ నరసింహం, నగేశ్‌కుమార్, అరుంధతి, ఆనంద్‌బాబు, ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఇంటక్ తప్పుడు ప్రకటనలు'

ఉక్కుటౌన్‌షిప్: ఇంటక్ తప్పుడు ప్రకటనలు మానుకోవాలని, లేకుంటే కార్మికవర్గం తగిన విధంగా బుద్ధి చెబుతుందని సీఐటీయూ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.రామారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. యాజమాన్యానికి లొంగిపోయారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు జె.అయోధ్యరాం, వైటీ.దాస్, జె.సింహాచలం, యు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

21న కార్మిక ధర్నా

ఉక్కుటౌన్‌షిప్: కార్మిక వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తున్న నీతి ఆయోగ్ తీరుకు నిరసనగా ఈ నెల 21న విజయవాడలో నిర్వహించనున్న కార్మిక మహాధర్నానుజయప్రదం చేయాలని ఉక్కు బీఎంఎస్ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఎస్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తోందన్నారు. కార్యక్రమంలో జి.హరీష్‌వర్మ, వెన్నా శ్రీరామ్మూర్తి, రాందాస్ నరేంద్ర, డి.నూకరాజు, టి.రవి, రత్నాజీ, తాతారావు, త్రినాథరావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి

కూర్మన్నపాలెం: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని కణితి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం బుద్ధా కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. కణితి పాఠశాలల్లో టెన్త్‌లో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు శనివారం నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డీస్ ల్యాబ్స్, బొండా జగన్, మొద్దుల రామారావు, ఆచార్య వేణు, బొడ్డేటి.మోదునాయుడు ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవీ రమణమూర్తి, మన్నాజీ, భావనారుషి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడికి ఆర్థిక సహాయం

అగనంపూడి: ఆనారోగ్యంతో మంచానికే పరిమితైన కాంట్రాక్ట్ కార్మికుడు పూడి నరేశ్‌కుమార్‌ను ఆర్థికంగా ఆతుకునేందుకు స్థానిక సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ముందుకొచ్చింది. పినమడక జంగాల కాలనీలో నివాసముంటున్న నరేశ్‌ను శనివారం ట్రస్ట్ ప్రతినిధులు కలిసి రూ.15 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు గుడే సుశీలగజేంద్రరావు, పట్టా రామఅప్పారావు, హనుమంతురావు, శీరంశెట్టి గోవిందరావు, పొనగంటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

'సమష్టిగా పోరాడదాం'

అగనంపూడి: ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు సమష్టిగా ముందుకురావాలని నిర్వాసిత నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఫార్మాసిటీ పునరావాస కాలనీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిర్వాసిత నాయకులంతా కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి దశేంద్ర, గొల్లవిల్లి సన్యాసిరావు, రాజు, జంపా చినఅప్పారావు, కర్రి అప్పలరాజు, ఆనందరావు, సీకు రాజు, శివరామకృష్ణ గోవిందరావు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలి

పెదగంట్యాడ: స్థానిక స్టీల్‌ప్లాంట్ హెల్త్‌సెంటర్‌ను అభివృద్ధి చేసి ఉక్కు ఉద్యోగుల కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని సిటూ నాయకులు ఎన్.రామారావు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం యూనియన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల్లో ఎక్కువగా ఉక్కు ఉద్యోగులే ఉన్నారని, అత్యవసర పరిస్థితుల్లో ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉక్కు జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోందన్నారు. సమావేశంలో కణితి అప్పలరాజు, పాల అప్పలరెడ్డి, శంకర్, పుల సోము బాబు, అప్పలరెడ్డి, అప్పలనాయుడు, శ్రీను పాల్గొన్నారు.